Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 100 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 15-4-2025 పేజీలు :12 వెల : 2/-

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

# భానుడి భగ భగలు



- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ముదురుతున్న ఎండలు
- జాగ్రత్తలతోనే ఉపశమనం
- హై లెవల్‌కి చేరిన టెంపరేచర్లు
- పదేళ్ల నాటి చరిత్ర పునరావృతం
- తెలంగాణలోని జిల్లాల్లో మంటలు
- ఏపీలోని పల్నాడులోనూ అత్యధికం
- బయటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక

**హైదరాబాధ్: ప్రస్తుతం పదేళ్ల కిందటి హైయ్యెస్టు ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. పలు జిల్లాలు నిప్పులకొలిమిని తలపిస్తున్నాయి. రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే 46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు మరో 4 రోజుల్లో 49కి చేరొచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు వడగాల్పుల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిస్తున్నారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మధ్యాహ్నం బయటకు రావాలంటే జంకుతున్నారు.జనం ఇళ్ల నుంచి కనీసం బయటకు రావటం లేదు.**

తెలంగాణలోని నల్గొండ జిల్లాలో గురువారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మధ్యాహ్నం 12 గంటల వరకు గుడపూర్‌లో 46.6 , చందూర్‌లో 46.5, తిమ్మాపూర్‌లో 46.4 (నల్గొండ), వెల్గటూర్ 46.4 (జగిత్యాల), ముత్తారం 46.4 (పెద్దపల్లి), మంగంపేట్ 46.5 (ములుగు), భద్రాచలం 46.5 (భద్రద్రి కొత్తగూడెం), మహబూబ్ బాద్, వనపర్తి, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల్, నారాయణ పేట్, నాగర్ కర్నూల్, మునగాల 46.5 (సూర్యాపేట్), ఖానాపూర్ 46.4 , వైరా 46.4 (ఖమ్మం) ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నిజమాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీస్తున్నాయి .పల్నాడు జిల్లా కొప్పునూరులో అత్యధికంగా 46.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. తిరుపతి జిల్లాలోని మంగనెల్లూరులో 46, ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లులో 45.8 డిగ్రీలు, నంద్యాల జిల్లా బనగానపల్లె, నెల్లూరు జిల్లా మర్రిపాడులో 45.7 డిగ్రీల ఉష్ణోగ్రతతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. పదేళ్ల తర్వాత చిత్తూరు జిల్లా కొత్తపల్లిలో 45.6, ప్రకాశం జిల్లా ఎంద్రవల్లిలో 45.5, కడప జిల్లా సింహాద్రిపురంలో 44.9, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 44.6 , అనకాపల్లి జిల్లా దేవరపల్లిలో 44.5, కర్నూలు జిల్లా పంచలింగాలలో 44 డిగ్రీల టెంపరేచర్ నమోదు అయ్యింది . రాష్ట్రంలోని 21 జిల్లాలో 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం విశేషం. రేపు (శుక్రవారం) కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలోని 265మండలాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏప్రిల్ 30వ తేదీ ఉష్ణోగ్రతల్లో పదేళ్ల కాలంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే 4 రోజుల్లో ఎండ తీవ్రత కొనసాగుతుందని, వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది.మే నెలలో మరింత అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మధ్యాహ్నం సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లొద్దని సూచించింది. ఈ నెల 6వ తేదీ వరకు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ సూచించింది. మే 4వ తేదీ వరకు జారండ్‌లో.. మే 3వ తేదీ వరకు కేరళ, తమిళనాడులో ఎండల తీవ్రత ఉంటుంది. మే 5వ తేదీ వరకు పశ్చిమ బెంగాల్, ఒడిశా, గుజరాత్, మహారాష్ట్రలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది.ఈశాన్య బంగ్లాదేశ్‌పై తుపాన్ ప్రభావం ఉంది. బీహార్ నుంచి నాగాలాండ్ వరకు ద్రోణి విస్తరించి ఉంది. ఈశాన్య అసోం మీద తుఫాన్ ప్రభావం ఉంది. బంగాళాఖాతం నుంచి ఈశాన్య భారతదేశం వరకు బలంగా వీస్తున్నాయి. దీంతో అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాల, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులు వీస్తాయని అధికారులు వివరించారు.. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 37 డిగ్రీలు, 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అత్యధిక ఉష్ణోగ్రత వల్ల ఎండ సెగ తీవ్ర స్థాయిలో కనిపించింది. ఎండ ధాటికి తట్టుకోలేక నగరంలో మధ్యాహ్నం పూట రోడ్ల మీద జన సంచారం పలుచబడింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్ల మీద జనం చాలా తక్కువగా కనిపించారు. అత్యవసర పనుల విషయంలో మినహాయించి మిగతా సందర్భాల్లో రోడ్ల మీదకు వచ్చేందుకు జనం వెనుకాడుతున్న పరిస్థితి ఏర్పడింది. నగరంలోని కోట కూడలి, కలెక్టరేట్, గంటస్తంభం, ఆర్టీసి కాంప్లెక్స్, మూడు లాంతర్లు ప్రాంతాలు మధ్యాహ్నం నిర్మానుష్యంగా కనిపించాయి.

అవసరమై రోడ్ల మీద తిరిగేవారు ఎక్కువగా చెట్ల, షాపులు కింద నీడను ఆశ్రయిస్తూ కనిపించారు. ఎక్కువ ప్రమాదం ఎవరికంటే..ఎండ సమయంలో బయట ఎక్కువగా తిరగడం వల్ల పిల్లల్లో ఎక్కువగా వడదెబ్బ తగిలే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, క్రీడాకారులు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. దీర్ఘకాలక వ్యాధులు, స్థూలకాయం ఉన్నవారు, మద్యం ఎక్కువగా తీసుకునే వారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. జాగ్రత్తలు తప్పవంటున్న నిపుణులుప్రజలు బయట తిరిగే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.వడదెబ్బ వంటివి తగలకుండా నీటిని ఎక్కువగా తీసుకుంటూ సాధ్యమైనంత వరకూ నీడలో ఉండాలని సూచిస్తున్నారు.



## దామాషా ప్రకారం రిజర్వేషన్లు

హైదరాబాద్: ఎస్సి ఉపకులా ల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. ఎస్సి వర్గీకరణకు సంబంధించి న్యాయశాఖ సోమవా రం జిఓ33 జారీ చేసింది. దీంతో రాష్ట్ర వ్యా ప్తం గా ఉన్న ఎస్సి ఉప కులాలకు వారి జనాభా క నుగుణంగా రిజర్వేషన్లు అధికారికంగా అమల్లో కి రానున్నాయి. అధికారులు ఆంగ్లము, తెలుగు, ఉర్దూ భాషల్లో గెజిట్ కూడా విడుదల చేశారు. ఎస్సిలలో ఉన్న మొత్తం 59 ఉప కులాలను మూ డు గ్రూపులుగా విభజించి కేటాయింపులు చేశా రు. సామాజికంగా, విద్యా పరంగా, ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన వారిలో 15 ఉప కులాలు ఉన్నాయని గుర్తించి గ్రూప్- ఏ కింద ఉన్న వారికి ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. అదేవిధంగా మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 ఉప కులాలకు గ్రూప్-బి కింద ఉన్న వారికి 9శాతం, మెరుగ్గా లబ్ధిపొందిన 26 ఉప కులాలను గ్రూప్- సి కింద ఉన్న వారికి 5 శాతం రిజర్వేషన్లు వర్తించనున్నాయి. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఎస్సి వర్గీకరణ జిఓను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జిఓ తొలి కాపీని అందజేసింది.ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రులతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ఎస్సి వర్గీకరణ అమలు చేస్తామన్నారు. ఎస్సి వర్గీకరణ అమలు చరిత్రాత్మకమైందన్నారు. రాజకీయ జీవితంలో ఎన్నో కీలక ఘట్టాలు చూశానని, ఎస్సి వర్గీకరణ కోసం అన్ని పార్టీల వారు మాట్లాడారు కాని ఏ పార్టీ కూడా ఆ దిశగా ప్రయత్నం చేయలేదని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎస్సి వర్గీకరణ దిశగా ప్రయత్నించామని, అంబేడ్కర్ జయంతిన సామాజిక స్ఫూర్తితో ఎస్సి వర్గీకరణను అమలు చేస్తున్నామన్నారు. 2026లో జరిగే జనాభా లెక్కల ప్రకారం ఎస్సిలు ఎంత పెరిగితే రిజర్వేషన్లు కూ డా అంత పెంచుతామని చెప్పారు. ఎస్సి వర్గీకరణ అమలు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందనడానికి మరో నిదర్శనమని అన్నా రు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సి వర్గీకరణ అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. దళితుల్లో సామాజిక ఆర్థిక, వ్యత్యాసాలు ఉండకూడదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ దశాబ్దాల ఎస్సి వర్గీకరణ ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా దళితులందరికీ శుభాకాంక్షలు తెలిపారు., వర్గీకరణ ఏ కులానికి వ్యతిరేకం కాదని, దళితుల్లో ఉన్న అంతర్గత వెనుకబాటుతనం, అసమానతలను తొలగించేందుకే ఉద్దేవించబడిందన్నారు. సమానత్వం, సామాజిక న్యా యం కోసమే జీవితాంతం పరితపించిన రాజ్యాం గ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి

మిగతా 2లో

## భూమికి భూధార్



2

## హామీలను పక్కనపెట్టి అడవుల్లోకి బుల్డోజర్లు



- ప్రకృతిని నాశనం చేసే పనిలో తెలంగాణ ప్రభుత్వం
- రాష్ట్ర సర్కార్‌పై ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు వక్ఫ్ చట్టాన్ని తన
- స్వార్థం కోసం కాంగ్రెస్ మార్చిందని ఆగ్రహం
- వందలాది మంది ముస్లిం వితంతువుల లేఖలే వక్ఫ్ సంస్కరణలకు నాంది అని ప్రకటన

హిస్సార్ (హర్యానా): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోడీ విమర్శలు గుప్పించారు. ఇటీవల హైదరాబాద్‌లో చర్చనీయాంశమైన కంచ గచ్చిబౌలి భూముల అంశాన్ని ప రోక్షంగా ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అడవుల్లోకి బుల్డోజర్ల ను పంపిస్తోందన్నారు. ప్రకృతి వినాశనానికి పాల్పడుతూ వన్యప్రాణులను వేటాడే పనిలో ఉందని దుయ్యబట్టారు. సోమవారంనాడు హర్యానాలోని హిస్సార్‌లో మహారాజా అగ్రసేన్ విమానాశ్ర యం నుంచి అయోధ్యకు తొలి విమాన సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సభికులను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. అటవీ సంపదను హరించే పనిలో కాంగ్రెస్ బిజీగా ఉం దని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా విస్మరించదని రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. హస్తినలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వక్ఫ్ నిబంధనలను తమ స్వార్థానికి మార్చివేసిందని ఆయన ఆరోపించారు. ఆ పార్టీ షెడ్యూల్డ్ కులాలు (ఎస్సిలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టిలు), ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసిలు) వారిని 'ద్వితీయ శ్రేణి పౌరులు'గా మార్చిందని మోడీ ఆరోపించారు. అంబేద్కర్ రూపొందించిన

మిగతా 2లో



2లో

## అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు?

- ఇస్తామన్న రూ. 12 లక్షలపై ఖర్గే, రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి
- రూ.12 లక్షల కాదు12 రూపాయలు కూడా ఇవ్వరు
- రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తుఫాన్ వేగంతో మా పార్టీ అధికారంలోకి వస్తుంది

## ప్రతిష్ఠాత్మకంగా భారత్ సమ్మిట్



హైదరాబాద్: అత్యంత ప్రతిష్టాత్మకంగా భారత్ సమ్మిట్ నిర్వహ ణ బాధ్యతలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తోందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర పరిశ్రమ లు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులతో

మిగతా 2లో

## సముద్రంలో స్మగ్లర్లు పడేసిన రూ. 1800 కోట్ల డ్రగ్స్ స్వాధీనం



2లో

# భూమికి భూధార్

**నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు మద్దూర్ (నారాయణపేటజిల్లా), నేలకొండపల్లి ( ఖమ్మం), లింగంపేట (కామారెడ్డి), వెంకటాపూర్(ములుగు జిల్లా)లో అమలు జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తాం ప్రజల సూచనల మేరకు ఎప్పటికప్పుడు చట్టాన్ని సవరిస్తాం ధరణిని బంగాళాఖాతంలోనే వేస్తామని చెప్పాం..వేశాం తహాశీల్దార్‌పైనే పెట్రోల్ పోసి తగలబెట్టే పరిస్థితిని గత పాలకులు తెచ్చారు రెవెన్యూ అధికారులను దోపిడీదారులుగా చిత్రించిన నాటి పాలకులు దురుద్దేశంతో కల్పించిన ఇలాంటి అపోహలను తొలగిద్దాం రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వం కలిస్తేనే ఏదైనా సాధ్యమవుతుంది భూభారతిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులదే భూభారతి ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి**

**ఇది చరిత్రాత్మక దినం : డిప్యూటీ సిఎం భట్టి నాలుగు మండలాల్లోని భూ సమస్యలకు 15రోజుల్లో పరిష్కారం : మంత్రి పొంగులేటి**

మన తెలంగాణ/హైదరాబాద్ : తెలంగాణ ప్రాంతంలో పోరాటాలన్నీ భూమితో నే ముడిపడి ఉన్నాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. 'జల్.. జంగిల్.. జమీన్' నినాదంతో కుమురంభీమ్ పోరాడితే.. భూమి కోసం, విముక్తి కోసం దొ డ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్ర భు త్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'భూభారతి' పోర్టల్‌ను సోమవారం శిల్పకళావేదికలో మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో భూభారతి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించిందని తెలిపా రు. సేకరించిన మిగులు భూములను ఇందిరాగాంధీ ప్రభుత్వం పేదలకు పం చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అధ్యయనం చేసి భూ చట్టాలను చేసిందని, కానీ గత పాలకులు ఉన్నపళంగా మంచి చట్టాన్ని రద్దు చేసి 'ధరణి' తీసుకొచ్చారని అన్నారు. అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని

69 లక్షల కుటుంబాల రైతులకు అంకితం చేస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది%ొ%'ధరణి'ని బంగాళాఖాతంలో వేస్తుందని ఆనాడే చెప్పామని, చెప్పినట్లుగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.ప్రతి మనిషికి ఆధార్ వలే.. ప్రతి భూమికి భూధార్ తెస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేద్దాం అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ భూములను సర్వే చేసి కొలతలు వేసి హ ద్దులు గుర్తిస్తామని తెలిపారు. అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని ఆరోపించారు. గత పాలకులు రెవెన్యూ చట్టాలను మార్చి తెచ్చిన ధరణి ప్రజల పాలిట భూతంగా మారిందని, తహసీల్దార్‌పైనే పెట్రోల్ పోసి తగలబెట్టే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. రెవెన్యూ అధికారులను దోపిడీదారులుగా చిత్రీకరించి లబ్ది పొందాలని ఆనాటి పాలకులు ఆలోచన చేశారని ఆరోపించారు.చట్టాలను చుట్టాలుగా మార్చుకుని వేలాది ఎకరాలు కొల్లగొట్టిన మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. అందుకే పేదలకు మేలు చేసేందుకు నూతన ఆర్ఒఆర్ చట్టాన్ని తీసుకొచ్చామని వెల్లడించారు. రెవెన్యూ సిబ్బందిని గత సిఎం ఎన్నో రకాలుగా అవమానించారని, రెవెన్యూ సిబ్బంది అంటే.. ప్రజలను దోచుకునే వారిగా చిత్రీకరించారని అన్నారు. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారని విమర్శించారు. గ్రామాల్లో రైతుల సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను తొలగించారని పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బందిని దోషులుగా చూపే విధానానికి తాను పూర్తి వ్యతిరేకం అని, వారిని ఈ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని వ్యాఖ్యానించారు. రైతుల హక్కులు కాపాడేందుకు అహర్నిశలు కృషి చేసిన వారిలో రెవెన్యూ ఉద్యోగులు కూడా ఉన్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులపై దురుద్దేశంతో కొందరు కల్పించిన అపోహలను తొలగిద్దామని అన్నారు. ప్రభుత్వం, అధికారులు వేర్వేరు కాదు అని, రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వం కలిసి నడిస్తేనే ఏదైనా విజయవంతమవుతుందని వ్యాఖ్యానించారు. కలెక్టర్లు ప్రతీ మండలంలో పర్యటించాలని ఈ వేదికగా స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అందరి సహకారంతో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే భూ భారతి**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే భూ భారతిని ప్రారంభించుకున్నామని సిఎం చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో చేపడుతున్నామని, వివాద రహిత భూ విధానాలను తీసుకురావాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందని, రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువ చేయాలనేదే తమ ఉద్దేశం అని స్పష్టం చేశారు. తాము అవినీతికి పాల్పడే వ్యక్తులపైన కఠినంగా ఉంటాం అని, కానీ వ్యవస్థపై కాదు అని స్పష్టం చేశారు.

**భూభారతి ప్రారంభించిన రోజు చారిత్రాత్మకం : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో భూ భారతి 2025 చట్టాన్ని ప్రారంభించిన రోజు చాలా చారిత్రాత్మకం అని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సామాన్యుడికి సైతం అర్థమయ్యే విధంగా ఎలాంటి మతలబు, ఇబ్బంది లేకుండా భూ భారత్ 2025 చట్టం రూపొందించామని తెలిపారు. భూమికి మనిషికి విడదీయరాని సంబంధం ఉందని, అనేక పోరాటాల ద్వారా భూమిపై సాధించుకున్న హక్కులను, ఆ హక్కులు కాలరాయకుండా ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకులపైన ఉందని చెప్పారు. ఆత్మగౌరవం కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేస్తూ గత పాలకులు 'ధరణి చట్టం తెచ్చారని మండిపడ్డారు. ధరణి అనేది రైతుల పాలిట శాపంగా మారిందని, కొంత మంది పెత్తందారుల కాళ్ల వద్ద రైతుల హక్కులను తాకట్టు పెట్టే విధంగా ఉందని ఎంత మొత్తుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన 24 లక్షల ఎకరాలకు సంబంధించిన హక్కులను గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి కాలరాసిందని మండిపడ్డారు. తాను చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అనేక మంది రైతులు తన వద్దకు వచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి తమ భూములపై తమకు హక్కులను లేకుండా చేసిందని చెప్పుకున్నారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం తమ కోసమే అన్న నమ్మకాన్ని ప్రజల్లో అధికారులు కల్పించాలని కోరారు.

**భూభారతి చట్టంతో నా జన్మధన్యం : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం- ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని పేర్కొన్నారు. 2020 రెవెన్యూ చట్టం మూడేళ్లలో ముగిసిపోగా, 2025 భూభారతి చట్టం వందేళ్లు వర్థిల్లుతుందని వ్యాఖ్యానించారు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు గాను 4 జిల్లాల్లోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశామని వెల్లడించారు.ఖమ్మం, మెహబూబ్‌నగర్, ములుగు, కామారెడ్డి జిల్లాలను ఎంపికచేశామని, అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారని తెలిపారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలో అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారని చెప్పారు. ఈ చట్టాన్ని ప్రజల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం రూపొందించినా దీనిని సమగ్రంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే అని పేర్కొన్నారు. పేద, దళిత, గిరిజనుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అడ్డంకులు లేకుండా భూభారతిని అమలు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను కోరారు.

# హామీలను పక్కనపెట్టి అడవుల్లోకి బుల్డోజర్లు

రాజ్యాంగానికి విధ్వంసకురాలుగా కాంగ్రెస్ మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల కారణంగా ముస్లిం సమాజం ఇక్కట్లు ఎదుర్కొన్నదని కూడా ఆయన ఆరోపించారు, 'ఎన్నికల్లో వోట్లు రాబట్టడానికి వీలుగా కాంగ్రెస్ 2016 చివర్లో హడావిడిగా వక్ఫ్ చట్టానికి సవరణలు చేసింది. వారి ఈ చట్టాన్ని రాజ్యాంగానికి అతీతంగా చేశారు. అది బాబాసాహెబ్‌కు ఘోర అవమానం' అని మోడీ ఆక్షేపించారు. 'వోటు బ్యాంకు కోసం ఎవరు దురాశతోఉన్నారని వారిని అడగాలని అనుకుంటున్నాను. మీకు ముస్లింల పట్ల నిజంగా కొంత సానుభూతి ఉన్నట్లయితే కాంగ్రెస్ తమ అధ్యక్షునిగా ఒక ముస్లింను ఎందుకు నియమించలేదు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదు' అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా పార్టీ పెద్దలు రాజ్యాంగాన్ని 'తొక్కివేసింది' అని కూడా మోడీ ఆరోపించారు. '1975 1977 ఎమర్జన్సీని ఆయన తన వాదనకు సమర్థనగా ఉటంకించారు. 'రాజ్యాంగం స్ఫూర్తి ఉమ్మడి శిక్షా స్మృతి (యుసిసి) కలిగి ఉండడం. దానిని నేను సెక్యులర్ శిక్షా స్మృతి (ఎస్‌సిసి) అని పేర్కొంటాను. కానీ కాంగ్రెస్ దానిని ఎన్నడూ అమలు చేయలేదు' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్‌లో బిజెపి ప్రభుత్వం యుసిసిపి అమలు చేయడాన్ని మోడీ ప్రస్తావిస్తూ, 'ఈ దేశ దౌర్భాగ్యం చూడండి. రాజ్యాంగం ప్రతిని పట్టుకునే వారు ఈ కాంగ్రెస్ వారు దానిని వ్యతిరేకిస్తున్నారు' అని అన్నారు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలకు రిజర్వేషన్ కల్పించాలన్న నిబంధన రాజ్యాంగంలో ఉందని, కానీ కాంగ్రెస్ వారి గురించి ఎన్నడూ శ్రద్ధ చూపలేదని ప్రధాని చెప్పారు. 'బాబాసాహెబ్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని వాంఛించారు. కానీ కాంగ్రెస్ దేశంలో వోటు బ్యాంక్ (రాజకీయాలు) వైరస్‌ను వ్యాప్తి చేసింది. ప్రతి నిరుపేద గౌరవంగా జీవించాలని, తలలు ఎత్తి, కలలు కంటూ వాటిని సాఫల్యం చేయాలని ఆయన కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చివేసింది' అని మోడీ విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షంపై తన విమర్శలకు మోడీ పదును పెడుతూ, కాంగ్రెస్ పవిత్ర రాజ్యాంగాన్ని 'అధికారం కోసం ఒక ఆయుధంగా' మార్చివేసిందని అన్నారు. కాంగ్రెస్ ఏళ్ల తరబడి పాలనలో పార్టీ నేతల ఈత కొలనులకు నీరు చేరిందని, కానీ కుళాయి నీళ్లు గ్రామాలకు చేరలేదని ఆయన విమర్శించారు.'స్వతంత్రం వచ్చిన 70 ఏళ్ల తరువాత కూడా గ్రామాల్లో కేవలం 16 శాతం ఇళ్లకు కుళాయి నీళ్లు అందుతున్నాయి%ఁ% దీని వల్ల ఎవరు ఎక్కువగా ఇబ్బంది పడ్డారు? ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలే' అని ఆయన పేర్కొన్నారు. 'గడచిన ఆరేడు సంవత్సరాల్లో మా ప్రభుత్వం 12 కోట్ల గ్రామీణ గృహాలకు కుళాయి నీటి కనెక్షన్లు ఇచ్చింది. 80 శాతం ఇళ్లు ఇప్పుడు కుళాయి నీళ్లు పొందుతున్నాయి. తక్కిన ఇళ్లకూ ఆ సౌకర్యం కల్పనకు మేము నిబద్ధమై ఉన్నాం' అని ప్రధాని మోడీ తెలిపారు. తన ప్రభుత్వం 11 కోట్ల మరుగుదొడ్లు నిర్మించిందని మోడీ వెల్లడించారు. గతంలో మరుగుదొడ్లు లేనందున ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలు ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొన్నారని ఆయన చెప్పారు. 'బాబాసాహెబ్ జీవించి ఉన్నప్పుడు ఆయనను కాంగ్రెస్ అవమానించింది, ఆయనను ఎన్నికల్లో రెండు మార్లు ఓడించింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను గెంటివేయాలని చూసింది' అని మోడీ ఆరోపించారు. అంబేద్కర్ జీవితంతో సంబంధం ఉన్న ప్రదేశాలను తన ప్రభుత్వ 'పంచ్ తీర్థ్'గా అభివృద్ధి చేసిందని ఆయన తెలిపారు. హిస్సార్‌లో విమానానికి జెండా ఊపి ప్రారంభించి, శంకుస్థాపన చేసిన అనంతరం మోడీ కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం నిరుపేదలకు సామాజిక న్యాయం, సంక్షేమం జరిగేలా చూస్తూనే అనుసంధానత పెంపుపై దృష్టి పెట్టిందని తెలియజేశారు. 'ఇది అంబేద్కర్ కల' అని మోడీ అన్నారు.వందలాది ముస్లిం వితంతువుల లేఖలే వక్ఫ్ సంస్కరణలకు నాందిహిస్సార్ : వందలాది మంది ముస్లిం వితంతువుల నుంచి వచ్చిన లేఖలే కేంద్రం వక్ఫ్ ఆస్తుల యాజమాన్యాన్ని సంస్కరించే బాధ్యత చేపట్టడానికి దారి తీసినట్లు ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వెల్లడించారు. వక్ఫ్ ఆస్తులను సక్రమంగా నిర్వహించినట్లయితే ముస్లిం యువకులు జీవనం సాగించేందుకు 'సైకిల్ టైర్లకు పంక్చర్లు సరిచేసే పనికి పూనుకుని ఉండేవారు కాదు' అని మోడీ అన్నారు. వక్ఫ్ (సవరణ) చట్టం 2025 అమలులోకి వచ్చిన తరువాత వారం లోపలే ప్రధాని మోడీ ఆ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రతిపాదిత చట్టానికి ఈ నెల 5న ఆమోద ముద్ర వేసిన తరువాత ప్రభుత్వం 8న చట్టాన్ని నోటిఫై చేసింది. పార్లమెంట్ చట్టాన్ని 4న ఆమోదించింది. హర్యానాలోని హిస్సార్‌లో ఒక ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, వక్ఫ్ ఆస్తులను దశాబ్దాల తరబడి దుర్వినియోగం చేశారని. దాని వల్ల నిరుపేద ముస్లింల బదులు భూమి మాఫియా లబ్ధి పొందిందని ఆరోపించారు.'వందలాది మంది ముస్లిం వితంతువులు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసిన తరువాతే ఆ అంశంపై చర్చించి, తుదకుచట్టాన్ని మార్చడమైంది' అని ప్రధాని మోడీ చెప్పారు. 'ఇప్పుడు నిరుపేదల దోపిడీ ఎట్టకేలకు ఆగబోతున్నది. ఆ డబ్బును మొదటి నుంచి నిజాయతీగా వినియోగించి ఉన్నట్లయితే నా యువ ముస్లింలు సైకిల్ పంక్చర్లు సరిచేస్తూ జీవనం సాగించవలసి వచ్చేది కాదు' అని ఆయన అన్నారు. వక్ఫ్ ఆస్తిగా చెప్పుకుంటున్న భూమిపై ఫిర్యాదులు ముస్లిమేతరుల నుంచే కాకుండా నిరుపేద ముస్లింల నుంచి కూడా వచ్చినట్లు ప్రధాని మోడీ వ్యాఖ్యల వల్ల తెలుస్తోంది. 'కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం, ఏ ఆదివాసీ ఆధ్వర్యంలోని భూమినీ లేదా ఆస్తినీ వక్ఫ్ బోర్డు దుర్వినియోగం చేయజాలదు. నిరుపేద, పస్మంద ముస్లింలు ప్రయోజనం పొందుతారు' అని మోడీ చెప్పారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ హిస్సార్‌లో మహారాజా అగ్రసేన్ విమానాశ్రయానికి శంకుస్థాపన చేసి, అయోధ్యకు తొలి విమాన సర్వీసును ప్రారంభించిన తరువాత సభలో ఆ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులను 'వోటు బ్యాంకు మోజు ఉన్న రాజకీయ నాయకులు'గా కూడా మోడీ విమర్శించారు. కాంగ్రెస్ ఒక ముస్లింను ఎన్నడూ తమ పార్టీ

## చంచల్ గూడ జైలులో రీల్స్ చేసిన ఖైదీ

%చంచల్‌గూడ జైలులో భద్రతా లోపం మరోసారి బహిర్గతమైంది. ఓ కేసులో రిమాండ్‌లో ఖైదీని కలిసేందుకు వచ్చిన అతని స్నేహితులు మూలాఖత్‌లో రీల్సే చేశారు. ఆ రీల్ కాస్త వైరల్ అవడంతో ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. పాతబస్తీకి చెందిన అహ్మద్ జాబ్రీ ఈనెల 11న దారిదోపిడీ కేసులో అరెస్టయ్యి చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. జాబ్రీని కలవడానికి అతని మిత్రబృందం జైలుకు వెళ్ళింది. అక్కడ మూలాఖత్ సమయంలో జాబ్రీతో కలిసి రీల్స్ చేసి, ఇన్స్టాగ్రాంలో అప్లోడ్ చేశారు. ఈ రీల్ సోషల్ మీడి యాలో విపరీతంగా వైరల్ అయింది.దీంతో, పోలీసు ఉన్నతాధికారులకు విషయం తెలిసి




దిద్దుబాటు చర్యలకు దిగారు. రీల్స్ తీసిన నిందితుణ్ణి గుర్తించి చాంద్రాయణగుట్ట పోలీసులకు సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు అప్పగించారు. అయితే జైల్లో పోలీసుల నిఘా లేకపోవడం వల్లే ఇలా జరిగిం దని, జైల్లో కూడా నేరస్తులు ఎంజాయ్ చేస్తున్నారంటూ నెటిజన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, వీడియో రీల్స్‌పై చంచల్‌గూడ జైలు సూపరిం టెండెంట్ శివకుమార్‌గౌడ్ స్పందిస్తూ ములాఖత్‌కు వచ్చిన వారు లోదుస్తులలో మొబైల్ ఫోన్ పెట్టుకొచ్చారని, ఈ ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## దామాషా ప్రకారం రిజర్వేషన్లు

నాడు వర్గీకరణ ఆకాంక్ష సంపూర్ణంగా నెరవేరడం సంతోషకరమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి దార్శనికత, కమిట్‌మెంట్ వల్లే వర్గీకరణ ఆకాంక్ష ఇంత త్వరగా సాకారమైందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన ఎనిమిదన్నర నెలల కాలంలోనే వర్గీకరణ అమల్లోకి తీసుకొచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోందన్నారు. వర్గీకరణ కోసం పోరాడుతూ అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించారు. వారి త్యాగాలను ఎల్లకాలం గుర్తుంచుకుంటామని, వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని అన్నారు. అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూపు 1లో చేర్చి 1 శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని, వీరికి జనాభా ప్రకా రం 0.5 శాతం రిజర్వేషన్ రావాల్సి ఉన్నప్పటికీ, వారు అత్యంత వెనుకబడి ఉన్నందున ఒక శాతం రిజర్వేషన్లు కల్పించి, వారి అభ్యున్నతికి అండగా నిలవడం జరిగిందన్నారు.రిజర్వేషన్ల ద్వారా మధ్యస్తంగా ప్రయోజనం పొందిన 18 కులాలను గ్రూపు2లో చేర్చి 9శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని, మెరుగైన ప్రయోజనం పొంది న 26 కులాలను గ్రూప్ 3లో చేర్చి 5 శాతం రిజర్వేషన్ కటాయించడం జరిగిందన్నారు. ఈ రిజర్వేషన్ల ప్రకారమే రాబోయే రోజుల్లో ఉద్యోగాల భర్తీ జరుగుతుందన్నారు. త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్లు రానున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని ఉద్యోగాలను సాధించుకునేందుకు యువత సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పొన్నం ప్రభాకర్, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠాత్మకంగా భారత్ సమ్మిట్

కలిసి డిప్యూటీ సిఎం భట్టి సోమవారం ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో 'భారత్ స మ్మిట్ 2025' మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ వేదికగా ఏప్రిల్ 25, 26న భారత్ సమ్మిట్ 2025 జరుగుతోందని తెలిపారు. వివిధ దేశాల నుండి 500 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కేంద్ర ప్రభు త్వం ఈ వేడుకకు సంబంధించిన అన్ని అ నుమతులు త్వరగా మంజూరు చేయాలని ఆయన కోరారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ పేరు ప్రఖ్యాతులు నలుదిశ లా విస్తరించేందుకు అద్భుత అవకాశంగా తీసుకుని తమ ప్రభుత్వం ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తోందని తెలిపారు. దేశ విదేశీ ప్ర తినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి అన్ని అనుమతులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉంచవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్‌కు ఖర్గే, రాహుల్ గాంధీ హాజరవుతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలపై అధ్యయనం చేసేందుకు ఈ సమ్మిట్ ఉపయోగపడుతుందని తెలిపారు.

**నాడు పీవీని ఇబ్బందిపెట్టినట్లే నేడు మమ్మల్నీ ఇబ్బందిపెట్టే కుట్ర: భట్టి విక్రమార్క**

బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణతో తమ ఉనికి ఉండదనే భయంతోనే బీఆర్ఎస్, బీజేపీ ఏకమై కాంగ్రెస్‌పై దాడి చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. సామాజిక విప్లవానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందన్నారు. ఆయన మీడియాతో విడిగా మాట్లాడిన సమయంలో నాడు పీవీ నర్సింహారావు భూసంస్కరణలు తీసుకురావాలని ప్రయత్నిస్తే వాటిని నేరుగా వ్యతిరేకిస్తే ప్రజలు తిరగబడతారని భయపడి కుట్రపూరితంగా జై ఆంధ్ర ఉద్యమాన్ని తీసుకువచ్చి ప్రభుత్వాన్ని ఎలా ఇబ్బంది పెట్టారో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీలు దాడి చేస్తున్నాయని ఆరోపించారు. ఈ రాష్ట్రంలోని బహుజనులంతా ఏకమై ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి అండగా ఉంటారన్నారు. తెలంగాణ అడవులపై మోదీ కామెంట్ గురించి మీడియా ప్రశ్నించగా తెలంగాణపై మోదీ ఎందుకు అలా మాట్లాడారో తెలియదని అన్నారు. తెలంగాణలో ఎక్కడా అడవులను నరకలేదు, జంతువులను చంపలేదని పేర్కొన్నారు. అడవులను పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు?

హైదరాబాద్ : రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నికలు పెడితే తుఫాన్ వేగంతో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని ఇంటికి త్వ రగా పంపాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. కెసిఆర్ మళ్లీ సిఎం కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చే శారు. తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రానున్నాయని ఉద్ఘాటించారు. తెలంగాణ భవన్‌లో సోమవా రం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులతో కలిసి కెటిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వ ర్, శ్రీనివాస్ గౌడ్, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మ ధుసూదనాచారి, బిఆర్ఎస్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్,ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ,రేవంత్ రెడ్డిపై ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. ఆటో వాళ్ల దగ్గర నుంచి అంతరిక్షం వరకు ఎన్నికలు వస్తే.. బిఆర్ఎస్‌కు ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి చెబితే నమ్మరు కాబట్టే..ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పిలిచి కాంగ్రెస్ ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్ ప్రకటించిందని తెలిపారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. దళితబంధు కింద ఇస్తామన్న రూ. 12 లక్షలపై ఖర్గే, రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టిలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పిజి చేస్తే లక్ష, పిహెచ్‌డిలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్న హామీ ఏమైందని అడిగారు. ఎస్‌సి, ఎస్‌టిల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అంబేద్కర్ స్ఫూర్తితో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు.

దళితబంధుతో బిఆర్ఎస్‌కు నష్టం జరిగిన మాట వాస్తవమని, ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం అని.. కానీ దళితబంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఖలేజా ఉన్న నాయకుడు కాబట్టే.. కెసిఆర్ దళితబంధు లాంటి పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షలు కాదు కదా.. 12 రూపాయలు కూడా ఇవ్వదని అన్నారు. అంబేద్కర్ దళితజాతికి మాత్రమే నాయకుడు కాదు అని, గాంధీ, నెహ్రూకు ధీటైన నాయకుడు అంబేద్కర్ అని చెప్పారు. కాంగ్రెస్, బిజెపి కేంద్రంలో ఎవరు అధికారం ఉన్నా.. గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్ షా కామెంట్స్ దారుణమని మండిపడ్డారు. మతం మతం అంటూ బిజెపి దేశంలో విద్వేశాలు రెచ్చగొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుకు కరెంటు, రుణమాఫీ లాంటివి ఇస్తే.. మోదీకి, బిజెపికి నచ్చదని, కానీ దోపిడీ దారులకు వేల కోట్లు మాఫీ చేయటానికి బిజెపి వెనుకాడదని ఆరోపించారు. డీ లిమిటేషన్‌తో దక్షిణాది గొంతు కోస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆధునిక భారతావనికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పునాదులు వేశారని కెటిఆర్ వ్యాఖ్యానించారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని పేర్కొన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కెసిఆర్ అని చెప్పారు. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కెసిఆర్ అని పేర్కొన్నారు. అంబేద్కర్‌ను అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదువుకోవడానికి బరోడా మహారాజ్ ఆశీర్వదించి పంపారని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించి లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశామని కెటిఆర్ తెలిపారు.

## సముద్రంలో స్మగ్లర్లు పడేసిన రూ. 1800 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

%గుజరాత్ ఉగ్ర నిరోధక బృందం (ఎటిఎస్), కోస్ట్ గార్డ్ రూ. 1800 కోట్లు విలువ చేసే 300 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు, స్మగ్లర్లు అంతర్జాతీయ సరిహద్దు రేఖ మీదుగా పారిపోయే ముందు వాటిని అరేబియా సముద్రంలో పడేశారని అధికారులు సోమవారం వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ మెథామ్‌ఫెటమైన్‌గా అనుమానిస్తున్నట్లు, వాటిని మరింత దర్యాప్తు నిమిత్తం ఎటిఎస్‌కు అప్పగించినట్లు భారతీయ కోస్ట్ గార్డ్ (ఐసిజి) ఒక ప్రకటనలో తెలియజేసింది. ఎటిఎస్, కోస్ట్ గార్డ్ ఈ నెల 12 అర్ధరాత్రి గుజరాత్ వద్ద అరేబియా సముద్రంలో అంతర్జాతీయ సాగరప్రాంత సరిహద్దు రేఖ (ఐఎంబిఎల్) సమీపంలో సంయుక్త ఆపరేషన్ సాగించినట్లు ఆ ప్రకటన తెలిపింది. కోస్ట్ గార్డ్ నౌక తమ దిశగా వస్తుండడం గమనించిన ఒక పడవలోని స్మగ్లర్లు డ్రగ్స్‌ను సముద్రంలో పడేసి, ఐఎంబిఎల్ దాటి పారిపోయారని ప్రకటన తెలిపింది.'12 అర్ధరాత్రి ఒక ఆపరేషన్‌లో సముద్రంలో నిఘా ఆధారిత మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాన్ని గుజరాత్ ఎటిఎస్‌తో కలసి చేపట్టింది. రూ. 1800 కోట్లు విలువ చేసే 300 కిలోలకు పైగా మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడమైంది. స్వాధీనం చేసుకున్న ఆ సరకు మెథామ్‌ఫెటామైన్‌గా అనుమానిస్తున్నారు' అని ప్రకటన వివరించింది. గుజరాత్ ఎటిఎస్ నుంచి అందిన ఒక సమాచారం ఆధారంగా కోస్ట్ గార్డ్ రీజియన్ (పశ్చిమం) నుంచి ఒక ఐసిజి నౌకను ఐఎంబిఎల్ సమీపాన సముద్రంలో ఆ ప్రాంతానికి మళ్లించినట్లు, అక్కడ ఒక అనుమానిత పడవ ఉనికిని కనుగొన్నట్లు ప్రకటన తెలిపింది. 'ఐసిజి నౌక చిమ్మచీకట్లో కూడా ఒక అనుమానిత పడవను గుర్తించింది. ఆ నౌక తమ వైపు వస్తుండడం గమనించి అనుమానిత పడవ తన మాదకద్రవ్యాల సరకును సముద్రంలో పడేసి ఐఎంబిఎల్ దిశగా పరారైంది. అప్రమత్తమైన ఐసిజి నౌక అనుమానిత పడవను వెంటాడనారంభించి, ఆ సరకును వెంటనే స్వాధీనం చేసుకోవడానికి తన సముద్ర పడవను నియోగించింది

## వికారాబాద్: మున్సిపల్ పరిధిలో గిరిగెట్ పల్లి లొ ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు.





.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లావికారాబాద్ లోని గిరిగెట్ పల్లి సోమవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా గిరి గెట్ పల్లి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు... ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ రామ చంద్రారెడ్డి మాజీ సర్పంచ్ కొత్తగాడి నరసింహులు మాజీ ఎంపీటీసీ పులుగు యాదయ్య బజార్ భరత్ బజార్ శ్రీనివాస్ కిందొడ్డి అంజయ్య విజయ్ కుమార్ ప్రేమ్ కుమార్ అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వికారాబాద్ లొ అంబేద్కర్ కు జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

## సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు....



. సత్యమేవజయతే వికారాబాద్ జిల్లా....

బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం, సీఐటీయూ, ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీ చౌరస్తా నుండి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ మహనీయుల కు పూల మాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి అగ్బార్ లు మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేకుండా పోరాడాలని, అన్ని వర్గాల ప్రజలకు కార్మికులు సమాన హక్కులు కావాలని, భారత రాజ్యాంగని కాపుడుకోవాలి అందులో ఉన్న ప్రతి అంశాన్ని అమలు చేసేందుకు పనిచేయాలి.విద్యా వైద్యా%శ% ఉద్యోగం ఉపాధి అందరికీ వచ్చిన నాడు నిజమైన స్వతంత్ర కోసం వచ్చారా అన్ని వర్గాల ప్రజలు కార్మికులు కర్షకులు నిరుద్యోగులు ముందుకు రావాలని అన్నారు.అందుకు పనిచేయాలి అన్నారు...

### విశ్వజ్ఞాన మహెూన్నత కీర్తిశిఖరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్: చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా......

సోమవారం నాడు చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా నవాబ్ మండలం ఎమ్మెల్యే గారి స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలో మొదటగా అంబేద్కర్ గారి చిత్రపటానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ముందుచూపు వల్లే తెలంగాణ ఏర్పడింది: మాజీ మంత్రి కేటీఆర్

### కెసిఆర్ ముందుచూపు వల్లే తెలంగాణ ఏర్పడింది: మాజీ మంత్రి కేటీఆర్

### ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పాటు అయ్యింది

### పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్

### మాజీ మంత్రి కేటీఆర్ ఇంట్రెస్టింగ్ కామెంట్?



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా....మాజీ మంత్రి కేటీఆర్ పంజాగుట్ట లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్ పంజాగుట్ట సర్కిల్ కి అంబేద్కర్ పేరు పెట్టేలా కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పడిందన్నా రు. ఆ మహనీయుడి భారీ విగ్రహాన్ని ఆయన జయంతి రోజునే ఆవిష్కరించుకోవ టం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

సచివాలయానికి అంబే ద్కర్ పేరుపెట్టిన ఘనత కేసీఆర్కె దక్కిందన్న మాజీ మంత్రి తారకరామారావు.. పార్లమెంట్‌కి సైతం అంబేద్కర్ పేరు పెట్టేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి నాయకత్వం లో భారత దేశంలోనే అతిపెద్దదైన అంబేద్కర్ విగ్రహాన్ని మన ఖైరతాబాద్ నియోజక వర్గంలోనే ఏర్పాటు చేయడం చాలా గర్వకారణంగా ఉంది. 125 ఫీట్ల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున రాష్ట్ర సచివాలయంలో కూర్చున్న వారికి రాబోయే దశాబ్దాలు, శతాబ్దాల పాటు దిశానిర్దేశం చేసే విధంగా అక్కడ అద్భుతమైన విగ్రహాన్ని నెలకొల్పాము.

అంబేద్కర్ ప్రవచించిన విధంగా 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే దానిని ఒంటపట్టించుకొని లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ అడుగడుగునా తెలంగాణ రాష్ట్ర ఆవిశ్య కత వివరిస్తూ, బోధిస్తూ.. ఎక్కడైనా తెలంగాణ ప్రయోజనాలకు అన్యాయం జరిగినా పోరాడుతూ.. అంబేద్కర్ చూపిన బాటలో నడవాలి. ఆయన రాసిన ఆర్టికల్-3 వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, అన్నారు.

## గ్రామ గ్రామాన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించిన దళిత సంఘాల నాయకులు



సత్యమేవ జయతే/హత్నూర: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్134 జయంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం దౌల్తాబాద్, వడ్డేపల్లి, పల్పనూర్, గుండ్లమాచునూర్, కొన్యాల, సిరిపుర, తదితర గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజకీయ దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల హక్కుల కోసం సామజిక న్యాయం కోసం భారత రాజ్యాంగ నిర్మాత గా బాబా సాహెబ్ అంబేద్కర్ భారత దేశ పరిపాలన, న్యాయ,శాసన వ్యవస్థలకు అతి గొప్ప రాజ్యంగాన్ని రచించి భారత దేశ ప్రజలకు ఆశజ్యోతిగా నిలిచారని కొనియాడారు. ప్రపంచంలోనే ఉన్నత విద్య వంతుడిగా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందటం భారతీయులందరికీ గర్వకారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువతి యువకులు కృషి చేయాలన్నారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని చదివి హక్కులను తెలుసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్పూర్తిదాయకం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి..





అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్పూర్తిదాయకం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...

భారత రాజ్యంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో గల అంబేద్కర్ విగ్రహనికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ

ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన గొప్ప గొప్ప యూనివర్సిటీల్లో విద్యను అభ్యసించి విద్యావేత్తగా ఇతర విదేశాల్లో తాను విశాలవంతమైన జీవితం గడుపుతూ, ఎంతో సంపద సంపాదించే అవకాశం ఉన్న ఏ ఒక్క రోజు కూడా అంబేద్కర్ తన జీవితం, సంపద గురించి ఆలోచించలేదు.

తాను చదివిన చదువు, తన మేధస్సు, తన ఆలోచనలను అన్నియు కూడా భారతదేశ ఖ్యాతిని పెంచుతూ, భారతీయుల అభ్యున్నతికి ఉపయోగపడాలని అనుకున్నాడు తప్ప, ఏ ఒక్క రోజు కూడా తన ఎదుగుదలను ఆలోచించలేదు.

అంబేద్కర్ గారు ఆ రోజు ఆ విధంగా ఆలోచించాడు కాబట్టే ఈ రోజు భారతదేశం అనేది ప్రపంచదేశాల్లో అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒక్కటిగా గుర్తింపు లభించింది.

అనంతరం వారితో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే గారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

## మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి






### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పించి న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రసంగించిన న్యాయవాదులు

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం మెదక్ జిల్లాన్యాయసేవఅధికార సంస్థ చైర్మన్ పి.లక్ష్మీశారద,జిల్లా కార్యదర్శి సి.హెచ్ జితేందర్, ఆదేశాలమేరకు,మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఆర్.సిరి సౌజన్య, ఆదేశాల మేరకు మెదక్ జిల్లా శివంపేట్ మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామంలో ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత న్యాయ కోవిదుడు న్యాయశాఖ మంత్రిగా ప్రజా హక్కుల పరిరక్షకుడు స్త్రీల హక్కుల పరిరక్షకుడు ప్రజాస్వామ్యవాది ఆర్థికవేత్త తత్వవేత సామాజిక ఉద్యమం పూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి పూల అలంకరణ నిర్వహించి నివాళులర్పించడం జరిగింది, అనంతరం న్యాయ విజ్ఞాన ఏర్పాటు చేయడం జరిగింది.ఈకార్యక్రమంలోమండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదులు జి.శ్రీనివాస్ గౌడ్, సి.హెచ్.స్వరూపరాణి,ప్రభుత్వ న్యాయవాది (ఏ.జి.పి.) సుధాకర్, న్యాయవాదులు సాయిరాం,జాటోత్ రవినాయక్,అంబేద్కర్ విగ్రహానికి పూల అలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరంన్యాయ విజ్ఞాన సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి న్యాయ కోవిదుడు న్యాయశాఖ మంత్రి స్త్రీల హక్కుల పరిరక్షకుడు ప్రజా హక్కుల పరిరక్షకుడు ప్రజాస్వామ్యవాది ఆర్థికవేత్త తత్వవేత్త సామాజిక విప్లవ జ్యోతి ప్రపంచ దేశాలు మనలను పొందిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాము అన్నారు, ప్రతి ఒక్కరూ డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ ఆశ సాధన కోసం పనిచేస్తూ యువతీ యువకులు అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని గొప్ప గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. మహనీయుని జయంతి సందర్భంగా యువతీ యువకులకున్యాయపరమైనటువంటిచట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా అందించే న్యాయ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు అందుకోవాలని అన్నారు ముఖ్యంగా వెట్టి చాకిరి, కుల వివక్ష, అంటరానితనం,భూ తగాదాలు, భార్యాభర్తల వివాదాలను పరిష్కారం చేసుకునే విధానం, బాల్యవివాహాలు, తండ్రి ఆస్తిలోఆడపిల్లకుసమాన వాటాచట్టం,బాలకార్మికవ్యవస్థ, ఫోక్సొచట్టం,ఎఫ్,ఐ,ఆర్. షీటీం, వినియోగదారుల ఫోరం (కన్స్యూమర్) చట్టం,మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీచట్టాలపైనఅవగాహన కల్పిస్తూ,మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ప్రాధాన్యతను యువతీ యువకులకు తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో తలెత్తే చట్టపరమైన సమస్యలను లీగల్ సర్వీస్ ద్వారా పరిష్కరించుకొని సత్వర న్యాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది జి. శ్రీనివాస్ గౌడ్, తో పాటు బి.స్వరూప రాణి, నాగరాజు,ఏ.జి.పి. సుధాకర్, న్యాయవాది సాయిరాం, జాటోత్ రవి నాయక్, మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది,టి.అంజయ్య,టి. అరుణ, చిన్న గొట్టుముక్కల గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది.

# కాసాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.





సత్యమేవ జయతే/హత్నూర:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హత్నూర మండలంలోని కాసాల గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బైక్ ర్యాలీతో ఆయనకు నివాళులు అర్పించారు. సభ అధ్యక్షతన బక్కోల ప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంధగళ్ళ ప్రసాద్,బుచ్చేంద్ర,విగ్రహ దాత గౌరెడ్డి గారి లింగారెడ్డి కుమారుడు రవీందర్ రెడ్డి, అన్నదాత ఏవిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అందోల్ యాదగిరి,చైర్మన్ శరత్ చంద్రా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు ప్రతి భారత పౌరుడికి ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలను స్థాపించి ఆయన రచించిన రాజ్యాంగాన్ని పాటిస్తూ ఆయన కోరుకున్న ఆశయ సాధనకు ప్రతి యువత కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చిన్నారులు ఆటపాటలతో వేదికను అబ్బురపరచారు. విగ్రహ దాత, అన్నదాత, సహకరించిన నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైసాని వెంకటేశం గుప్తా, సురేందర్ గౌడ్, సంజీవరావు, ఘఫూర్, సత్యనారాయణ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గయ్య, దేవులపల్లి నవీన్ కుమార్, వీరయ్య తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి.





సత్యమేవ జయతేజ న్యూస్/ నర్సాపూర్బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, దేశ తొలి న్యాయ శాఖ మంత్రి భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని నర్సాపూర్ నియోజకవర్గంలోని పోతన్ పల్లి, మాసాయిపేట్, చిన్న గొట్టి ముక్కల, చేన్నాపూర్, గోమారం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారు.

ఈ సందర్భంగా చిన్న గొట్టి ముక్కల నుండి గోమారం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" నినాదాలతో పాదయాత్ర ఉత్సాహంగా సాగింది.

రాజిరెడ్డి గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్నివర్గాల హక్కులను సమంగా కాపాడే శక్తివంతమైన పథకమని, దీన్ని బలహీనపరచే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని హితవు పలికారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవహారం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా కొనసాగుతోందని, అణగారిన వర్గాలపై అన్యాయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

యువత రాజ్యాంగ పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విద్యార్థి స్థాయిలో ప్రచార కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో చైతన్య వేదికలు, అవగాహన శిబిరాల ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లో ప్రేరేపించనున్నట్టు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ, డా. అంబేద్కర్, శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి, వారి సేవలను స్మరించుకున్నారు.

రాజిరెడ్డి గారు "భారత్ జోడో యాత్ర" దేశ ఐక్యతకు స్ఫూర్తిగా నిలిచిందని, అదే మార్గంలో గ్రామ స్థాయిలో పాదయాత్రలు చేపట్టి ప్రజల్లో చైతన్యాన్ని కలిగించనున్నట్టు చెప్పారు.

పోగొట్టుకున్న హక్కుల కోసం మహిళలు, దళితులు, ఆదివాసీలతోపాటు అన్ని బలహీన వర్గాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గన్ను కన్నా పెన్ను బలమైనది: వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతిలి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జై భీమ్ అనే పదం కేవలం ఎస్సీలకు సంబంధించిన పదం అనుకునే వాళ్ళు ఇప్పటికి చాలామంది ఉన్నారు, జై భీమ్ అనేది ఎస్సీలకు సంబంధించిన పదం కాదు జైఅంటే విజయాని కి సూచిక భీమ్ అనే పదం బలానికి సూచిక. మహాభారతంలో కూడా భీముని బలానికి ప్రతీకగా భీమ్ అనే పదాన్ని వాడడం జరుగుతుంది. మహాభారతంలో భీముడుభుజబలం తో యుద్ధం చేస్తే మన సమాజంలో అంబేద్కర్ గారు బుద్ధిబలం తో యుద్ధం చేశారు.

భీముడు గన్ను తో (ఆయుధంతో) యుద్ధం చేస్తే, అంబేద్కర్ గారు పెన్ను తో యుద్ధం చేశారు. భీముడు కురుక్షేత్రం లో యుద్ధం చేస్తే అంబేద్కర్ గారు ధర్మ యుద్ధం చేశారు.

భుజబలం మరియు బుద్ధి బలం యొక్క కలయికనే జై భీమ్ గా పరిగణిస్తాం.

భుజబలం మరియు బుద్ధిబలం రెండు పొందాలనే ఉద్దేశంతో జై భీమ్ అనే నినాదాన్ని ఉపయోగించడం జరుగుతుంది అంబేద్కర్ గారు బోధించు, సమీకరించు, పోరాడు అనే విషయాన్ని మనకు తెలియజేశారు. రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కులు ఎంత ముఖ్యమో విధులు కూడా అంతే ముఖ్యమని బోధించాలి. మూఢనమ్మకాలను తొలగించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది.

అంబేద్కర్ గారు అనగారిన వర్గాల కోసం ఎంతగా పోరాడారో లింగ వివక్ష నిర్మూలన కూడా అంతే కృషి చేశారు.

అంబేద్కర్ గారి ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలి.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు...



## బాబా సాహెబ్ జయంతి వేడుకలకు హాజరైన పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు

సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ పట్టణంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో పిఆర్టియు శ్రేణులు ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి నీ జరుపు కున్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,నారాయణఖేడ్ , మనుర్, కంగ్టి, సిర్గాపూర్ కల్హేర్ , నిజాంపేట్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్టియు టిఎస్ మండల బాధ్యులు, పిఆర్టియు శ్రేణులు, ర్యాలీగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు.

## అంబేద్కర్ నివాళులు అర్పించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి......





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.
భారత రాజ్యంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంబేద్కర్ యువ జన సంఘలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ సి ఉపకులాల వర్గీకరణ గేజీట్ విడుదల చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... సామాజిక న్యాయం కోసం అందరికీ సమాన అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో, డా. బీఆర్ అంబేద్కర్ గారి జయంతి నాడు ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్ను విడుదల చేసింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారికి మంత్రివర్గ ఉపసంఘం జీవో తొలి కాపీని అందజేసింది.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహ గారు, పొన్నం ప్రభాకర్ గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి గారు, ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ గారు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, పోరిక బలరాం నాయక్ గారు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు...

## ఏక్ మామిడి లో దట్టి ని సమర్పించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... నవాబ్ పేట్ మండలం ఎక్ మామిడి గ్రామ సమీపంలో లిసాహెబ్ హుస్సేన్ దర్గా ఉర్సు సందర్భంగా దర్గాని సందర్శించుకొని, దట్టీని సమర్పించి ముస్లీం సోదరుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య"
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, మైనార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

### బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం ఎంపీ రఘునందన్ రావు



సత్యమేవ జయతే/హత్నూర:
సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని రెడ్డి ఖానాపూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తల కుటుంబ సభ్యులను ఎంపీ రఘునందన్ రావు సోమవారం పరామర్శించారు. ఇటీవల రెడ్డి ఖానాపూర్ గ్రామంలో రెండు వర్గాల ఘర్షణలో బిజెపి కార్యకర్తలపై కేసు నమోదు కాగా వారిని సంగారెడ్డి జిల్లాలోని కంది జైలుకు రిమాండ్ కు తరలించారు. విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు కార్యకర్తల కుటుంబ సభ్యులను కలిసి వారిని అధైర్య పడవద్దు బిజెపి కార్యకర్తలకు రఘునందన్ రావు అండగా ఉంటాడని వారికి భరోసానిచ్చి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు మురళిధర్ యాదవ్, మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్,సతీష్,కోలాని రవి, సురేందర్ గౌడ్ తదితరులు నాయకులు ఉన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు నివాళులర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణ కేంద్రంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, ఎస్సిడి డబ్ల్యూఓ మల్లేశం, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ...

రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, భారతరత్న డాక్టర్ భీం రావు అంబెద్కర్ గారి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంతో పాటుగా దేశ ప్రజలందరికీ నా శుభాకాంక్షలు.

సామాజిక మార్పుకు కారణమైన బాబు జగ్జీవన్ రామ్ ,జ్యోతిబా పూలే, అంబేద్కర్ గార్లు జన్మించింది ఎప్రిల్ నెలలోనే.

అంబేద్కర్ గారు 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో తల్లిదండ్రులు...

రాంజీ మలోజీ సాక్వాల్, భీమాబాయ్ లకు జన్మించారు, వారి పూర్తి పేరు భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్.

అంబేద్కర్ సమాజాన్ని కదిలించాడు. సమాజంతో పాటు రాజ్యమే కదిలింది. అంబేద్కర్ రాజ్యాంగమై నిలిచాడు.

స్వాతంత్ర్య భారతదేశానికి తొలి
న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.

దాంతోపాటు, దేశానికి రాజ్యాంగ రచన బాధ్యతలను ఆయనకు మన తొలి ప్రధాని నెహ్రూ అప్పగించారు.

భారత రాజ్యాంగ పరిషత్ నియమించిన రాజ్యాంగ సంఘానికి అంబేద్కర్ ను అధ్యక్షునిగా నియమించింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.

దేశానికి స్వాతంత్ర్యం బిక్ష గాంధీ గారిది అయితే, పరిపాలన సజావుగా జరగడానికి, దేశ పౌరులు శాంతి పూర్వకంగా బతకడానికి అవసరమైన రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి అంబేద్కర్ గారు.

సుపరిపాలన జరిగి పేదలకు, అన్ని కులాలు, మతాలకు న్యాయం జరగాలనే సంకల్పంతో రాజ్యాంగాన్ని రచించారు.

మతాలకు అతీతంగా అందరూ పవిత్రంగా భావించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం.

అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు ఒక నక్షత్రం, ఎందుకంటే నక్షత్రం స్వయం ప్రకాశితం. తాను వెలుగుతూ..తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలకు వెలుగులు పంచుతుంది. నక్షత్రం మాదిరిగానే అంబేద్కర్ గారు తాను జీవితంలో అత్యున్నత
స్థానానికి వెలిగి... తన చుట్టూ ఉన్న సమాజానికి వెలుగులు పంచిన మహనీయుడు

ఈరోజు దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ గారే కల్పించిన రిజర్వేషన్లు మాత్రమే.

ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే నేను ఈ రోజు రాష్ట్రంలో అత్యున్నత పదవి అయిన శాసనసభ సభాపతి అయ్యాను.

విద్యార్థుల పుస్తకం, ఉద్యోగుల కలం, పేదల అన్నం అంబేద్కర్.

స్వతంత్ర భారతదేశం ప్రజాస్వామ్య పరిపాలనకు మూల స్థంబమైన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి డా. బి ఆర్ అంబేద్కర్ గారు.

భారతదేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదు . భిన్న కులాలు, విభిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాలు భిన్న సంస్కృతులు ఉండడం వల్ల మన రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. ప్రపంచంలోని దాదాపు 60 ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలను పరిశీలన చేసి అతి విలువైన మన రాజ్యాంగాని రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో రూపొందించారు.

ఈరోజు దేశంలో పరిపాలన సజావుగా జరుగుతున్నది అంటే దానికి కారణం అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగమే.

అణగారిన వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో నడవడానికి డా. బీ ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు కారణం.

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ నేతృత్వంలోనే దళితులకు పెద్ద ఎత్తున న్యాయం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఒక దళిత బిడ్డ. ఖర్గే గారికి అవకాశం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే. దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చింది కూడా కాంగ్రెస్ నే.

ఇంకో దళిత బిడ్డ భట్టి విక్రమార్కని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని చేసింది ప్రజా
ప్రభుత్వం.

తెలంగాణ గడ్డపై ప్రజాప్రభుత్వం ఉన్నంత కాలం దళిత, గిరిజన, బహుజన వర్గాలకు ఏ లోటూ ఉండ దు.

జీవనది ఎల్లప్పుడూ ఎలా ప్రవహిస్తుందో అలాగే అంబేద్కర్ గారి విజ్ఞానం శతాబ్దాల పాటు ఈ దేశ యువతకు స్ఫూర్తిని ఇస్తుంది.

రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు రెండు అటు పాలకులను ,ఇటు ప్రజలను, క్రమశిక్షణమైన పద్ధతుల్లో దేశ ప్రగతికి తోడ్పడుతున్నాయి. అంబెద్కర్ గారు రచించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడుకి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు కల్పించింది.

పూరి గుడిసెలో, గిరిజన గూడేలలో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నారు అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ గారు అందించిన రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రం.

రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు, స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సంక్షేమ కార్యక్రమాల అమలు అందరికీ అందాలి. అప్పుడే అంబేద్కర్ గారు కన్న కలలు నెరవేరుతాయి.

అంబేద్కర్ గారి ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారి పరిపాలన సాగుతుంది.

దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ. సోమవారం ఎస్ సి వర్గీకరణ జీవో విడుదల అయింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా తెలంగాణలో ఎస్ సి వర్గీకరణ అమలు ప్రారంభించారు. ఈ సందర్భంగా దళిత సోదరులందరికి నా శుభాకాంక్షలు.

ఎస్ సి ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ లో 40 వేల 232 కోట్ల రూపాయలను కేటాయించింది.

దళిత, గిరిజన, బీసీ బిడ్డలకు సంబంధించిన సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మాటిక్, 40 శాతం మెస్ చార్జీలను పెంచింది.

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నారు. దీనితో పేద దళిత, గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు న్యాయం జరుగుతుంది.

ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అభివృద్ధి, ప్రజల సంక్షేమం గురించి పనిచేయాలని నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో రాజ్యాంగ పరిరక్షణకు ఎలా వ్యవహరించాలో భవిష్యత్తు తరాలకు తెలవాలి
మహనీయులు ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్తు సమాజానికి తెలవాలి.

సామాజిక బాధ్యత, సమాజ స్ఫూర్తితో ముందుకు పోవాలి.

రాజ్యాంగమే ఈ దేశానికి, ప్రజలకు శ్రీరామ రక్ష, అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉంది..

అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మన ప్రతి అడుగు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉండాలని కోరుకుంటున్నాను. అన్నారు

## జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు







సత్యమేవజయతేబినారాయణఖేడ్ఏఐసీసీ ఆదేశాల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ కై పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు నిజాంపేట్ మండల పరిధిలోని గ్రామంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నారాయణఖేడ్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ధనలక్ష్మి ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారివ134 వ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటంటే భారత రాజ్యాంగ పరిరక్షణకై మరియు స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ లాంటి వారిపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఆ మహాత్ముల యొక్క ప్రతిష్టలను దెబ్బతీయాలని చూస్తున్న బిజెపి సర్కార్ కు బుద్ధి చెప్పాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం

పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అయిన అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై మరియు వారు రచించిన రాజ్యాంగంపై చేసిన ఆరోపణల దృష్ట్యా మనందరం అర్థం చేసుకోవాలి బిజెపి సర్కార్ రాజ్యాంగం పై చేసిన ఆరోపణలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన ఏడాదిన్నర సంవత్సరంలోని ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ అభివృద్ధి పదంలో తీసుకెళు _న్నామని ఎమ్మెల్యే అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కేవలం టిఆర్ఎస్ నాయకుల ఆస్తులను పెంచుకోవడం తప్ప అభివృద్ధి పైన కానీ ప్రజల పైన గాని ఏమాత్రం శ్రద్ధ చూపలేదని మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టి వారిపై ఎన్నో కేసులు పెట్టి వారి కుటుంబాలను చీకటి నింపింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు .కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఏ పార్టీ నాయకుల పైన గాని ఎవరిపైన గాని తప్పుడు కేసులు పెట్టలేదు వారిని బయభ్రాంతులకు గురి చేయలేదని అది మా సంస్కృతి అని అందుకే మా ప్రభుత్వానికి ప్రజా ప్రభుత్వమని పేరు వచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు శంకర్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాధా కిషన్ సెట్,లింగా రెడ్డి మాజీ ఎంపీటీసీ, మల్లేశం మాజీ ఎంపీపీ,శంకర్,పండుగ కిష్టయ్య,వెంకటేశం,వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, రహీమ్,పండరి, రఘుపతి రెడ్డి, శ్రీకాంత్ మరియు నిజాంపేట్ గ్రామ%ం% మండల పెద్దలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కౌడిపల్లి హాస్టల్ సిబ్బందిపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం






సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి నర్సాపూర్ నియోజకవర్గ కౌడిపల్లి మండలం కేంద్రంలోని సమీకృత బాలికల హాస్టల్ భవనాన్ని ఎమ్మెల్యే వాటిక సునీత లక్ష్మారెడ్డి తనిఖీ చేశారు. ఆదివారం అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థకు గురికాగా వారిని పరామర్శించారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించి భోజనం పరిశీలించారు. హాస్టల్లో కనీస సౌకర్యాలు సరిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆమె సూచించారు.

## దుర్గంచెరువులో మోమిన్ పేట్ ఎస్ సి సెల్ అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ వేడుకలు..





. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. మోమిన్ పెట్ మండలం దుర్గం చెరువు గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది ఇందులో భాగంగానే మోమిన్ పేట్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ.బంటు వెంకటేశం . సత్యనారాయణ గౌడ్ . జనార్ధన్. అంబేద్కర్ అధ్యక్షుడు. శంకర్. వైస్ ప్రెసిడెంట్ మహేందర్. గ్రామ నాయకులు అంబేద్కర్ యూత్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది..

## కొండాపురం లో ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు

## అంబేద్కర్ గారి ఆశయాలు ఆలోచనలు కొనసాగించినప్పుడే - మహనీయుని త్యాగానికి అర్థం

## యువ నాయకులు గాజుల కృష్ణరెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా (సత్యమేవ జయతే దినపత్రిక) ఏప్రిల్ 14: సోమవారం కేటి దొడ్డి మండలంలోని కొండాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను గ్రామంలోని కుల మతాలకతీతంగా పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటంతో అంబేద్కర్ గారి పాటలతో అనంతరం అంబేద్కర్ గారి జయంతి పురస్కరించుకొని చేపట్టిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు , నారం మహానంది రెడ్డి, నక్క పెద్ద శేఖర్ రెడ్డి, ఎర్ర భీమ్ రెడ్డి, కర్ర భీమ్ రెడ్డి, బుల్లి నాగిరెడ్డి, గోవింద్ రెడ్డి, పవన్ కుమార్, ఏం పద్మరెడ్డి , డాక్టర్ రాజేష్, నక్క చిన్న శేఖర్ రెడ్డి, సాకలి నరేష్ , లైన్మెన్ హన్మిరెడ్డి , తాటికుంట అంపిరెడ్డి,నక్క రవి,డోలో ప్రహ్లాధ్ గాజుల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామంలో కుల మతాలకతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుకుంటూ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.సమ సమాజ స్థాపనకై పోరాడిన గొప్ప మహనీయుడు బిఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. భారతదేశముకు స్వాతంత్ర సిద్ధించిన సమయంలో భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశ అభివృద్ధికి గొప్ప రూపకల్పన చేసిన మహానేత అంబేద్కర్ అని అన్నారు.ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ కుల కంపులను విడిచిపెట్టి సోదర భావంతో మెలగాలని కోరారు. నేటి సమాజంలో యువత తమ తల్లిదండ్రుల ఆశయాలను ఆలోచన విధానాలను గుర్తిస్తూ కష్టపడి చదువుకొని అంబేద్క

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశమైన మాజీ ఎమ్మెల్యే




సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ పట్టణంలోని షేట్కార్ ఫంక్షన్ హాల్లో నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమై ఈనెల 27 తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ గురించి వారికి దిశా నిర్దేశం చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,మాజీ సర్పంచ్లు సంగప్పా,వెంకటేశం,రాజు, సల్మాన్, కృష్ణ, ప్రసాద్,జైపాల్ రెడ్డి, సాయిలు, రవీందర్,మాజీ ఎంపిటిసిలు భూపాల్ ,రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సింలు ముదిరాజ్,టీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు లక్ష్మణరావు ,శ్రీనివాస్, మచ్చేందర్ ముదిరాజ్, పోచయ్య,జైపాల్,రాములు,సురేష్,శంకర్ నాయక్, సాయ గౌడ్, ఇస్మాయిల్, అబ్బా పటేల్, రాజీరెడ్డి, శ్రీధర్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# దేవరంపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



సత్యమేవ జయతే- మోమిన్ పెట్వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు అమ్మలు అక్కలు చిన్నారి బాల బాలికలు అందరి సమక్షంలో యువజన సంఘం అధ్యక్షుడు మీసాల ప్రేమ్ కుమార్ సభ్యుల యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఈ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ వివిధ అనుబంధ వివిధ యువజన సంఘం సభ్యులు అందరు పాల్గొని విజయవంతం చేశారు. మరియు యూత్ సభ్యుడు కావాలి రవీందర్ అన్నదాన కార్యక్రమం చేశారు తదుపరి బైక్ ర్యాలీ నిర్వహించారు చక్రం పల్లి చీమలు దారి బాల్రెడ్డి గూడా గ్రామాలలో ఈ బైక్ ర్యాలీ కార్యక్రమం జరిగింది కార్యక్రమం నీలో అందరికీ యోజన కమిటీ కార్యదర్శిఎ. బాలరాజు, అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు యువకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# చింత గింజలను ఇలా వాడితే డయాబెటిస్ ఉండదు.. ఇంకా ఎన్నో లాభాలు..!

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
చింతపండును మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని పప్పు లేదా చారు, రసం వంటి వాటిల్లో, పులుసు కూరల్లోనూ వేస్తుంటారు. చింత చచ్చినా పులుపు చావదు అనే సామెతను కూడా మీరు వినే ఉంటారు. చింతపండు ఇచ్చే పులుపు రుచి కూరలకు చాలా అద్భుతంగా ఉంటుంది. ఇది లేకుండా అసలు కూరలను చేయరు. అయితే చింతపండే కాదు, చింత గింజల్లోనూ అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆయుర్వేదం ప్రకారం చింత గింజలు మనకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. పలు అనారోగ్య సమస్యలను తగ్గించేందుకు చింత గింజలు ఎంతో ఉపయోగపడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో చింత గింజలను చాలా మంది ఇళ్లలో నిల్వ చేసి పలు అవసరాలకు ఉపయోగిస్తుంటారు. ఏయే వ్యాధులను తగ్గించుకోవాలంటే ఈ గింజలను ఎలా వాడాలో ఇప్పుడు తెలుసుకుందాం.

- దంతాల ఆరోగ్యానికి..

చింత గింజల్లో ఉండే ఒక రకమైన ప్రోటీన్ కారణంగా ఈ గింజలు యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయని ఐఐటీ రూర్కీకి చెందిన పరిశోధకులు తమ పరిశోధనల ద్వారా వెల్లడించారు. ఈ వివరాలను వైరాలజీ జర్నల్లోనూ ప్రచురించారు. చింత గింజలను ఉపయోగించి తయారు చేసే ఔషధాలు చికున్ గున్యాను తగ్గిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. చింత గింజల్లో ఉండే యాంటీ వైరల్ గుణాలు జ్వరాన్ని తగ్గిస్తాయని వారు తెలియజేస్తున్నారు. చింత గింజలను పెనంపై కాస్త వేయించి వాటి ఎండబెట్టి పొట్టు తీయాలి. అనంతరం ఆ గింజల్లో ఉండే పప్పును సేకరించి దాన్ని పొడి చేసి పెట్టుకోవాలి. ఈ పొడిలో కాస్త నీళ్లు కలిపి పేస్ట్లా చేసి దాంతో దంతాలను తోముకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే దంతాలపై ఉండే పాచి, గార పోతాయి. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది.

- గుండె ఆరోగ్యానికి..

చింత గింజల పొడిని పావు టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి రాత్రి నిద్రకు ముందు సేవించాలి. ఇలా చేస్తుంటే అజీర్తి తగ్గుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నుంచి సైతం



ఉపశమనం లభిస్తుంది. ఈ గింజల్లో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. చింత గింజల పొడిని నీటిలో కలిపి రోజూ తాగుతుంటే శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్డీఎల్) పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

- చర్మ సమస్యలకు..

చింత గింజల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు కూడా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. చర్మ సమస్యలు ఉన్నవారు కాస్త చింత గింజల పొడిలో నీళ్లు కలిపి పేస్ట్లా చేసి దాన్ని రాస్తుండాలి. దీంతో దురదలు, గజ్జి, తామర నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే గాయాలు, పుండ్లు మానుతాయి. చింత గింజల పొడిని మీరు తినే ఆహారాలపై కాస్త చల్లి తింటుండాలి. దీంతో డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఇలా చింత గింజలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ గింజలు అలర్జీలను కలిగించవచ్చు. అలాగే కొందరు ఈ గింజల పొడిని వాడితే విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక వైద్యుల సలహా మేరకు ఈ గింజల పొడిని వాడుకోవడం మంచిది.

(నోట్ : ఇంటర్నెట్లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## దర్గాను దర్శించిన మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్శంకరంపేట్(ఏ)మండలంలోని కట్టెల వెంకటాపూర్ గ్రామంలో దర్గాను దర్శించుకొని పులి సాయిలు కూతురు మరియు కొడుకులకు పుట్టు వల్లేలు కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి దత్తు, నాయకులు బూత్కూరి సుభాష్, బోండ్ల సంగయ్య, ఉత్తులూరు మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కట్టెల వెంకటాపూర్ మాజీ సర్పంచ్ భాను, పార్టీ అధ్యక్షులు పులి సాయిలు, పులి మహేందర్, దర్గా స్వామి రవీందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే




సత్యమేవజయతేబినారాయణఖేడ్సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామంలో శ్రీ నరేంద్ర మహారాజు పాదుక పూజా కార్యక్రమంలో భాగంగా భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగ ఒక్కసారిగా పెద్ద ఈదురు గాలులు రావడంతో అక్కడ ఏర్పాటు చేసిన టెంటు యొక్క పైపులు పైకి ఎగిరి భక్తులపై పడడంతో వారికి గాయాలయ్యి నారాయణఖేడ్ ప్రభుత్వా ఏరియా ఆసుపత్రి లో చేరగా ఇట్టి విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి ప్రమాదానికి గురైన వారి దగ్గరకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ గారికి ఎమ్మెల్యే సూచించారు ఆసుపత్రిలో ఎమ్మెల్యేతో పాటు శివాజీ పాటిల్, జైవంత్ పాటిల్, బాబు రావు,విఠల్ రెడ్డి, ప్రకాష్ రావు, మరియు వాసర్ గ్రామ పెద్దలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నూతన హాస్పిటల్ ఓపెన్ నింగ్ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయఖేడ్శంకరంపేట్ మండలంలో నూతన హాసిని హాస్పిటల్ ఓపెనింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు ప్రజలకు అందు బాటులో వుంటూ ఎలావేళ సేవలు చేయాలనీ తెలిపినారు వారితో పాటు మండల్ అధ్యక్షులు రాయిని మధు సుధన్ నారాయణ గౌడ్ పట్టణ అధ్యక్షులు గంగారెడ్డి మురళి పంతులు సుభాష్ గౌడ్మురళి పంతులు పట్టణ అధ్యక్షులు గంగారెడ్డి సుభాష్ గౌడ్ రాజన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ లు సాయిరెడ్డి రాజు రోమాలు సాయిలు గోవిందా రావు పటేల్ సర్పంచ్ లు అంజిరెడ్డి రగుపతి రెడ్డి సంగయ్య కుంట్ల శ్రీనివాస్ శ్రీశైలం సంగారెడ్డి పేట్ శేషిందర్ రెడ్డి మండల్ యూత్ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కట్ట శంకర్ %అంబఱ% వెంకట్ గౌడ్ శుభాష్ శేట్ దండు పోచయ్య నర్వ సంగయ్య పట్టణ అంబేద్కర్ అధ్యక్షులు శివ సాయిలు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## నెలలో నాలుగోసారి.. యూపీఐ సేవలకు మళ్లీ అంతరాయం

సత్యమేవ జయతే - న్యూఢిల్లీ
న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా యూపీఐ లావాదేవీలకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నెల రోజుల్లో నాలుగోసారి ఈ పరిస్థితి ఎదురవడంతో నగదు లావాదేవీలే నయమని, టెక్నాలజీని నమ్ముకుని ఆటోలు, హోటళ్ల వద్ద అవమానాలపాలవుతున్నామని సామాన్యులు సామాజిక మాధ్యమాల్లో వాపోయారు. డౌన్డిటెక్టర్ వెబ్సైట్ ప్రకారం, శనివారం ఉదయం 11.26 గంటల నుంచి యూపీఐ చెల్లింపులకు అంతరాయం ఏర్పడింది. ఉదయం 11.40 గంటలకు ఈ సమస్య మరింత తీవ్రమైంది. తమ డిజిటల్ చెల్లింపులు విఫలమైనట్లు డౌన్ డిటెక్టర్కు 222 ఫిర్యాదులు వచ్చాయి. యూపీఐ మౌలిక సదుపాయాలను పర్యవేక్షిస్తున్న నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) దీనిపై స్పందిస్తూ, ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ప్రకటించింది.

- వాట్సాప్ సేవల్లో అంతరాయం%ఔ% యూజర్ల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు

ప్రముఖ మెసెంజర్ యాప్ వాట్సాప్ సేవల్లో శనివారం తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారత్లోని యూజర్లు యాప్ను ఉపయోగించటంలో అవాంతరాలు ఎదుర్కొన్నారు. వాట్సాప్ సందేశాలు వెళ్లడం లేదని, స్టేటస్లు అప్లోడ్ కావటం లేదని యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. డౌన్ డిటెక్టర్ వెబ్సైట్ ప్రకారం 18 శాతం మంది మెసేజ్లు పంపటంలో ఇబ్బంది ఎదుర్కొన్నారని తెలిసింది.

# వర్షాకాలం రాకముందే ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను చుట్టేసిరండి..!







వర్షాకాలంలో ప్రయాణాలు చేయడం ఇష్టంలేని వారు అంతకుముందే ఈ అరుదైన ఆఫ్‌బీట్ డెస్టినేషన్లకు వెళ్లడానికి ట్రై చేయండి. ఇవి పశ్చిమ కనుమల్లో ఉండే అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు.

అమెజాన్‌లో తక్కువ ధరకే స్మార్ట్ స్క్రీన్, గొప్ప పెర్ఫార్మన్స్ చూపే టాప్ క్వాలిటీ టాబ్లెట్స్‌ను సొంతం చేసుకోండి

కొంత మంది పర్యాటకులు కొద్దిపాటి వర్షపాతం కనిపించినా తమ ప్రయాణ ఏర్పాట్లను పూర్తిగా రద్దు చేసుకుంటారు. అది వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా నిజమనే చెప్పాలి. వర్షాకాల ప్రయాణం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిసినా కొందరు బయటకు వెళ్లలేరు. అయితే, అలాంటి ప్రయాణికులు వర్షాకాలం ప్రారంభమవ్వడానికి ముందే పశ్చిమ కనుమల్లోని ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను సందర్శించి రండి. ఎందుకంటే వర్షాకాలంలో ఆ ప్రదేశాలు ఎక్కువకాలం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉండటంతో అంతకన్నా ముందే ఓ ట్రిప్ ప్లాన్ చేయడం మంచిది. మరోవైపు ప్రస్తుత సమయంలో ప్రకృతి కూడా కొత్త అందాలతో నిండి ఉంటుంది కాబట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

**అగుంబే, కర్ణాటక..**

కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఉండే అగుంబే అనే పర్యాటక ప్రదేశాన్ని దక్షిణ భారతదేశంలోని చిరపుంజీ అని పిలుస్తారు. ప్రస్తుతానికి రుతుపవనాలు చాలా దూరంగా ఉండటంతో వర్షం గురించి ఆలోచించే ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఫ్యామిలీతో విహరించి అక్కడి అరణ్య ప్రాంతాన్ని, చుట్టుపక్కల గ్రామాలను సందర్శించవచ్చు. ఈ ప్రదేశం గొప్ప ప్రకృతి అందాలు, సాంస్కృతిక అనుభవాలను కలిగి ఉంది. దీంతో వేసవిలో అక్కడ విహరించడానికి అద్భుతంగా ఉంటుంది.

**వట్టకనల్, తమిళనాడు..**

తమిళనాడులోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల్లో కొడైకెనాల్ ఒకటి. దానికి సమీపంలోనే ఉంటుంది ఈ వట్టకనల్ అనే మరో అందమైన ప్రదేశం. అక్కడి పరిసరాలన్నీ చాలా ఆహ్లాదకరంగా, అద్భుతంగా, అందంగా ఉండటంతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంలా అనిపిస్తుంది. చుట్టూ కొండలు, లోయలు, పచ్చిక బయళ్లు పర్యాటకుల మనసును హత్తుకునేలా ఉంటాయి. అక్కడ అద్భుతమైన హోమ్‌స్టేల సౌకర్యం కూడా అందుబాటులో ఉండటంతో ఎలాంటి బెరుకు లేకుండా హాలిడేని ప్లాన్ చేయొచ్చు.

**పొన్ముడి, కేరళ..**

కేరళలోని తిరువనంతపురం సమీపంలో ఉండే అందమైన హిల్‌స్టేషన్ పోన్ముడి. అక్కడ పొగమంచుతో కనిపించే అందమైన కొండలు, ఆశ్చర్యం కలిగించే ప్రకృతి దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అలాగే అన్యదేశ సీతాకోకచిలుకలతో సహా పెద్ద మొత్తంలో అరుదైన వృక్ష, జంతుజాలం కూడా అలరిస్తాయి. ఏడాది పొడవునా అక్కడి ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా ఉండటంతో వేసవి టూరిస్ట్ స్పాట్‌గానూ పనికొస్తుంది. అలాగే కల్లార్ నది అందాలు, మీన్‌ముట్టి జలపాతం సవ్వడులు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతాయి.

**పొల్లాచ్చి, తమిళనాడు..**

తమిళనాడులోని కోయంబత్తూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండే పొల్లాచ్చి సైతం మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్. ఇది అన్నామలై పర్వత కొండల్లో ఉండే సుందరమైన ప్రదేశం. ముఖ్యంగా అక్కడ తేయాకు తోటలతో పాటు చెరుకు, ఇతర పంటలకు ప్రసిద్ధి చెందింది. సహజంగానే ఇది వ్యవసాయ ఆధారిత ప్రదేశం కావడంతో చూడచక్కని ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. కొడైకెనాల్‌ను సందర్శించే వారు తప్పక ఈ పొల్లాచ్చిని కూడా సందర్శిస్తారు. దీంతో మీరూ ఈ రెండు ప్రదేశాలను ఒకే టూర్‌లో కవర్ చేసే వీలుంటుంది.

**చోర్లా ఘాట్స్, గోవా..**

కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మూడు రాష్ట్రాలు కలగలిసే అరుదైన ప్రదేశం ఈ చోర్లా ఘాట్స్. ఇది గోవా రాజధాని పనాజీకి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రకృతి ఒడిలో అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉంటుంది. సాధారణంగా గోవాకు వెళ్లేవారంతా బీచ్‌లు, అక్కడి చారిత్రక కట్టడాలనే చూసొస్తారు. ఈ చోర్లాఘాట్స్‌ను పెద్దగా పట్టించుకోరు. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండే ఈ అందమైన ప్రదేశానికి కార్ లేదా బైక్‌పై వెళ్లాలి. విశాలమైన పొలాలు, అందమైన సరస్సులు, పురాతన వంతెనల గుండా సాగే ఆ ప్రయాణం గోవా ట్రిప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళుతుంది.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న

# చందంపేట గుహలు..



గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!

గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు, అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి .ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు%ా% పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం.దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. న్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి.గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి.కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి.

## హంపీకి వెళ్లినప్పుడు ఈ ఎలుగుబంట్ల

# అభయారణ్యాన్ని మర్చిపోవద్దు..!

హంపీకి సమీపంలో ఉండే దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం గురించి తెలుసా..? బహుశా మనలో చాలా మందికి ఈ అరుదైన వన్యప్రాణి సంరక్షణ కేంద్రం గురించి తెలియకపోవచ్చు. దాని విశేషాలేంటో ఇక్కడ చదవండి.%హంపీ అంటే వెంటనే గుర్తొచ్చేది శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి పురాతన ఆలయాలు, రాతి కట్టడాలే. దీంతో అది ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే చాలా మంది పర్యాటకులు ఈ హంపీని సందర్శించడానికి ఆసక్తి చూపుతుంటారు. అయితే, అక్కడికి వెళ్లేవారిలో కొంత మంది మాత్రమే సమీపంలోని దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. ఆ అభయారణ్యం గురించి చాలా మందికి తెలియకపోవడంతో కేవలం హంపీలోని చారిత్రక కట్టడాలను చూసి తిరిగొచ్చేస్తారు. ఒకవేళ మీరూ ఎప్పుడైనా హంపీకి వెళ్లాలనుకుంటే మీ ప్రయాణ జాబితాలో ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని చూసి రావడం మర్చిపోవద్దు.











**కొంత మందికే అది తెలుసు..**

కర్నాటకలోని బళ్లారి జిల్లాలో ఉన్న దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం ఆసియాలోనే మొట్టమొదటి ఎలుగుబంట్ల అభయారణ్యం. అక్కడున్న రాతి కొండల్లో ఎలుగుబంట్లతో పాటు మరిన్ని వన్యప్రాణులు సైతం ఆవాసం పొందుతుంటాయి. దీంతో ఈ ప్రాంతాన్ని వన్యప్రాణి సంరక్షణా కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రసిద్ధి చెందిన హంపీ నగరానికి 15 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో అక్కడికి వచ్చేవారిలో కొంత మంది ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. మరికొంత మందికి అలాంటి ఒక ప్రత్యేకమైన వన్యప్రాణి అభయారణ్యం అక్కడ ఉందనే విషయం తెలియక కేవలం హంపీని మాత్రమే సందర్శించి తిరిగి వెళిపోతుంటారు.

**?అభయారణ్యం ఎలా ఉంటుందంటే..**

%ఈ అభయారణ్యం మొత్తం బండరాళ్లు, రాతి గుహలు, ఉద్గారాల్లో ఉంటుంది. దీంతో అక్కడ పెద్దగా వృక్షసంపద కనిపించదు. అయితే ఇక్కడ ఎలుగుబంట్లు, చిరుతపులులు, హైనాలు, నక్కలు, పాంగోలిన్లు వంటి వివిధ రకాల వన్యప్రాణులతో పాటు కొన్ని జాతుల పక్షులూ ఆవాసం పొందుతున్నాయి. మరోవైపు ఈ అభయారణ్యం ఏడాది పొడవునా తెరిచి ఉన్నా అక్టోబర్ నుండి మే వరకు మాత్రమే సందర్శించడానికి అనుకూలంగా ఉంటుంది.

ఆ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటంతో పాటు ఆయా వన్యప్రాణులను సైతం తేలిగ్గా చూసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే సందర్శకులు ఆ అభయారణ్యానికి వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి.

**నియమ నిబంధనలు ఇవే..**

సందర్శకులు అభయారణ్యం లోపల ఎలాంటి తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్లరాదు.

అభయారణ్యం లోపల పెద్ద శబ్దాలు చేయడం, హారన్లు మోగించడం, పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ ఏర్పాటు చేయడం వంటివి నిషేధం.

సందర్శకులు జంతువులకు ఆహారం అందివ్వడం, వాటిని రెచ్చగొట్టడం లేదా రాళ్లు విసరడం వంటివి చేయరాదు.

అభయారణ్యం లోపల పర్యాటకులు ధూమపానం, మద్యం పానం చేయడం కూడా పూర్తిగా నిషేధం.

సందర్శకులు వారి నిర్దేశిత ప్రాంతాల్లోనే ఉండాలి. అభయారణ్యం లోపల ఎళ్లవేళలా గైడ్‌ల సూచనలు తప్పక పాటించాలి.

అభయారణ్యం లోపల ఫోటోగ్రఫీ అనుమతిస్తున్నా.. ఫ్లాష్ ఉపయోగించడం మంచిది కాదు. ఫ్లాష్ లేకుండా, జంతువులకు ఇబ్బంది కలిగించకుండా ఎన్ని ఫోటోలైనా తీసుకోవచ్చు.

**అక్కడికి ఎలా చేరుకోవాలి?**

రోడ్డు మార్గంలో ఈ అభయారణ్యానికి చేరుకోవాలంటే మొదట హంపీకి వెళ్లాలి. అక్కడి నుండి 15 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. మరోవైపు హంపీ, హొస్పేట్, బళ్లారి, హుబ్లీ వంటి నగరాల నుండి ట్యాక్సీ లేదా ప్రైవేట్ వాహనాల్లో వెళ్లొచ్చు. ఒకవేళ మీరు రైలులో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీప రైల్వే స్టేషన్. అక్కడి నుండి 20 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. విమానంలో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీపంలో ఉండే జిందాల్ విజయనగర్ విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుండి ట్యాక్సీలో వెళ్లొచ్చు. ఒకవేళ హైదరాబాద్ నుండి మీరు సొంత వాహనంలో వెళ్లాలనుకుంటే మహబూబ్‌నగర్, రాయిచూర్, సింధనూర్ మీదుగా హంపీకి వెళ్లొచ్చు. అది సుమారు 400 కి.మీ దూరం ఉంటుంది.

# కుల రక్కసి కరాళ నృత్యం అంతం చేద్దాం!



కర్నూలు జిల్లాలో కులరక్కసి కరాళ నృత్యం చేస్తోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో వళ్ళు గగుర్పొడిచే నిజాలు బయటపడ్డాయి. సుమారు ఎనభైతొమ్మిది గ్రామాల్లో పదిహేను రకాల కులవివక్షలు కనిపించాయి. అరవైనాలుగు గ్రామాల్లో దళితులకు దేవాలయ ప్రవేశంలేదు. ముప్పయి గ్రామాల్లో దళితులు రచ్చబండపై కూర్చోవడానికి వీల్లేదు. ఇప్పటికీ అక్కడ ఏడు గ్రామాల్లో టీ కొట్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతూ ఉంది. ఆరు గ్రామాల్లో దళితుల్ని హొటళ్ళలోకి అసలే అనుమతించరు. ఇరవైఏడు గ్రామాల్లో చాకలివారు దళితుల బట్టలు ఉతకరు. తొమ్మిది గ్రామాల్లో క్షురకులు దళితులకు క్షవరం చేయరు. ఈ పనుల కోసం వారు సమీపంలోని పట్టణాలకు వెళుతున్నారు.

"జుట్టు కత్తిరించడం మంగలి యొక్క పవిత్రమైన ధర్మం కాదు. ఇది ఒక వ్యాపారం. చెప్పులు కుట్టడం మాదిగవాడి పవిత్ర ధర్మం కాదు. అది కూడా వ్యాపారమే! ప్రదర్శించే పూజలు, హొమాలు, ఉత్సవాలలో కూడా అది జరుగుతోంది. ఇది బ్రాహ్మణుడి పవిత్రమైన ధర్మమేమీ కాదు. అలా అనుకోవడం మన అజ్ఞానం. మన అజ్ఞానం మీదే బ్రాహ్మణుడికి తిని కూర్చునే పెద్ద వ్యాపారం జరుగుతూ ఉంది!" అని అన్నారు మహాత్మా జ్యోతిరావు ఫూలే. ఆధునికులుగా మనకు తోచకపోతే పోయింది. కనీసం కొందరు మహానుభావులు చెప్పిన దాంట్లోంచి సారాంశమైన గ్రహించాలి కదా? ఇదే విషయం మీద డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ఏం చెప్పారో గమనించండి... "బ్రాహ్మణులు, కోమట్లు, షేక్‌లు, సయ్యద్‌లు పెద్ద కులాలకు చెందినవారు. కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి, సాలె, మాల, మాదిగలు చిన్న కులాల వారు. వీరి సంఖ్య 90శాతం దాకా ఉంది. కుల భేదాల వల్ల వీరి మేధస్సు బందీ అయిపోయింది. వీరిని పైకి తెస్తే తప్ప, దేశ పునర్నిర్మాణం జరగదు. కాళ్ళూ, చేతులూ కదిలించకపోతే శరీరానికి పక్షవాతం వచ్చినట్లు... దేశానికీ పక్షవాతం వచ్చింది. దేశంలోని ఈ 90శాతం ప్రజలకు రెండువేల సంవత్సరాలుగా పక్షవాతం వచ్చింది. సమాజంలో వీరిని ఎక్కడికక్కడ పాతరేసి స్థిరపరిచారు. కదలిక లేకుండా చేశారు. బానిసత్వానికి మూల కారణం ఇదే. ఇప్పటికైనా మారకపోతే మరోసారి బానిసలమయ్యే ప్రమాదముంది." ఇలాంటి హెచ్చరికల్ని మనం ఇప్పటికైనా పట్టించుకోవాలా? వద్దా? ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యాధునికులమని గొప్పలు పోవడం కాదు, అందుకు తగిన విధంగా ఆలోచనా సరళిని మార్చుకోవాల్సి ఉంది.

మంత్రాలయ మఠంలో- చదువుకున్న దళితులైనా సరే, కేవలం ఉద్చడానికే అర్హులు! ఆ పని తప్ప మరో పని చేయనివ్వరు. బిల్లులు రాయడానికి గానీ, రిసెప్షనిస్ట్‌లుగా పని చేయడానికి గానీ వారికి అవకాశమివ్వరు. అక్కడవారు చదువుకున్న చదువు వృథా కావల్సిందే! కొన్ని ఊళ్ళలో దళితులు మోటారు వాహనాలపై తిరగకూడదు. పెళ్ళి ఊరేగింపులు సైతం వాహనాలపై చేసుకోగూడదు. కాలి నడకన వెళ్ళాల్సిందే. మంచి నీటి బావుల్లోకి సైతం దిగనివ్వరు. బావిలోంచి నీరే తోడుకోనివ్వనప్పుడు, ఇక నీళ్ళలోకి దిగి పనులు చేయనిస్తారా? దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేయడమన్నది ఊహకు అందని విషయం. మంత్రాలయ మండలంలోని బసాపురంలో పెత్తందార్ల కార్లు వెళుతూ ఉంటే ఎంతటి విద్యావంతులైన, దళితులయినా సరే... టక్కున లేచి నిలబడి వంగి నమస్కారం పెట్టాల్సిందే. కర్నూలు మండలం దేవమడ గ్రామంలోనూ ఇంకా కొన్ని చుట్టుపక్కల గ్రామాల్లోనూ గ్రామ వాలెంటీర్‌లు దళితుల ఇండ్లకు వెళ్ళరు. వాళ్ళనే తమ ఇళ్ళకు పిలిపించుకుంటారు. ఉళ్ళోని ప్రతి ఇల్లూ తిరగడమన్నది గ్రామ వాలంటీర్ల ఉద్యోగ ధర్మం. దాన్ని పక్కన పెట్టి వ్యవహరించడం ఎంత తప్పూ? అయితే వారిని అడిగేవారు లేరు. మన తెలుగు రాష్ట్రాల్లోనే ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంతటి వివక్ష కొనసాగుతూ ఉందంటే... మనుషులుగా మనమంతా తలవంచుకోవాలి. అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వోద్యోగులు, పరిపాలకులు సిగ్గుపడాలి!

కర్నాటకలో కొప్పల్ జిల్లా మయాపూర్ గ్రామంలో అగ్రవర్ణం వారు దళిత కుటుంబానికి ఇరవై అయిదు వేల రూపాయల జరిమాన విధించారు. ఎందుకంటే ఒక దళితుడు గుడి బయట నిలబడి, కళ్ళు మూసుకుని దేవుడికి దండం పెట్టుకుంటున్నాడు. ఆ సమయంలో వెంట ఉన్న అతని రెండేండ్ల కొడుకు గబుక్కున గుళ్ళోకి వెళ్ళిపోయాడు. తను దళితుడినని, తను గుళ్ళోకి వెళ్ళకూడదని ఆ పసివాడికి తెలియదు. ఆ రోజు ఆ పసివాడి పుట్టిన రోజు. అందుకే వాణ్ణి తీసుకుని తండ్రి గుడికి వెళ్ళాడు. వాణ్ణి చల్లగా చూడమని కోరుకుంటూ ఆ దళితుడు దండం పెట్టుకుంటూ ఉండగా... ఆ "ఘోర ప్రమాదం" జరిగిపోయింది. ఒక దళితుడు గుళ్ళోకి జొరబడ్డాడని, గుడి మైల పడిందనీ, దాన్ని ప్రక్షాళన చేయాలని... అందుకు 25వేలు ఖర్చు అవుతుందనీ పూజారులు బెదిరించారు. తనకు అంతశక్తి లేదని, తను ఒక నిరుపేదనని దళితుడు ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. అగ్రవర్ణ అహంకారం తగ్గలేదు. పెద్ద గలాటా జరిగింది. ప్రభుత్వాధికారుల చొరవతో విషయం సద్దుమణిగింది. ఇంగిత జ్ఞానం లేక, మానవత్వం లేక మనుషులు ప్రవర్తిస్తున్నప్పుడు - గోరుతో పోయేది గొడ్డళ్ళదాకా వస్తుంది. ఇది 2021 సెప్టెంబర్ సంఘటన. ఇలాంటి సంఘటనే తమిళనాడులో జరిగింది. ఒక గుళ్ళోకి దళిత మహిళను రానియ్యలేదు. ఆ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్‌కు తెలిసింది. వెంటనే ఆ గుడికి సంబంధించిన ఇరవైమంది పూజారుల మీద ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టించి వారిని జైలుకు పంపాడు. ఇతర రాష్ట్రాలలో కూడా అలా చేయగలిగే అవకాశం ఆయా మంత్రులకు, ముఖ్యమంత్రులకు ఉంటుంది. రాజ్యాంగం గురించి అందరూ గొప్పగా మాట్లాడుతారు కానీ, ఎవరైనా అలా చేస్తున్నారా?

మహిళల అభ్యున్నతికై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్త్రీలకు బస్సు ప్రయాణం ఉచితం చేశాడు. ఒకరోజు కన్యాకుమారి జిల్లా వాణీయం కుడి గ్రామానికి చెందిన సెల్వం అనే డెబ్బయేండ్ల మహిళ తన చేపల బుట్టతో బస్సు ఎక్కింది. చేపలు వాసన వస్తున్నాయంటూ కండక్టర్ బలవంతంగా ఆమెను బస్సు నుండి దింపేశాడు. అవి నిలువ చేపలు కావని, ఆ రోజు పట్టినవేనని, చేపలన్నాక కొంచెం వాసనొస్తాయనీ, అయినా తను ఎక్కువ దూరమేమీ రావడం లేదని ఆ వృద్ధురాలు ఎంత మొత్తుకున్నా కండక్టర్ వినలేదు. 'పాపం పోనీయండి' - అని తోటి ప్రయాణీకులు చెప్పినా, అతను వినిపించుకోలేదు. బలవంతంగా దింపేశాడు. ఆమె కుళచ్చళ్ బస్టాండ్‌లో అందరికీ తనకు జరిగిన అన్యాయం చెప్పుకుంది. ఆనోటా ఆనోటా అది సోషల్ మీడియాకెక్కింది. రవాణాశాఖ అధికారులకు, తర్వాత ముఖ్యమంత్రికీ తెలిసింది. ఆ వృద్ధురాలి హక్కును కాదన్నందుకు ఆ బస్సు కండక్టర్, డ్రైవర్‌లను సస్పెండ్ చేశాడు స్టాలిన్. అణగారిన వర్గాలకు ఎక్కడికక్కడ న్యాయం జరగాలంటే చిత్తశుద్ధి ఉన్న నాయకులు కావాలి. ఉట్టి 'భాషణ్'లిచ్చే నాయకులు వృథా కదా మిత్రోఁఉ?

మనుస్మృతి ప్రకారం మహిళలందరూ శూద్రులే. మహిళలకు పుట్టిన వారంతా శూద్రులే అవుతారు కానీ, మళ్ళీ అందులో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఎలా పుట్టగలరూ? పుట్టిన వాళ్ళందరూ శూద్రులే అయినప్పుడు అగ్ర-నిమ్న వర్గాలెందుకూ? ఇదంతా బుద్ధి తక్కువ వ్యవహారంగా అనిపించడం లేదూ? అది అలా ఉండనిచ్చి మరొక విషయం చూద్దాం. హిందూ దేవుళ్ళలో బ్రాహ్మణులు లేరు. అధిక భాగం క్షత్రియులే. అలా అయినప్పుడు బ్రాహ్మణ వర్గానికి మొదటి స్థానం ఎవడిచ్చాడు? ఇదంతా కాదు. మహిళలు శూద్రులయినప్పుడు, ఉన్న జనాభా అంతా శూద్రులే - అందరూ సమానులే. విజ్ఞాన శాస్త్రం అదే చెప్పింది - మానవజాతి అంతా ఒక్కటే కాబట్టి, అందరూ సమానులే - అని అంది. మనుధర్మ శాస్త్ర ప్రకారం కూడా మనుషులంతా సమానులే- అని మనం అర్థం చేసుకోవాలి. మనమంతా బాల్యంలో బాలకులం. యవ్వనంలో యువకులం. వృద్ధాప్యంలో పండుటాకులం... అంతే! మనువును తిరస్కరిస్తేనే ఎవరికైనా కాస్త బుద్ధిజ్ఞానం పెరుగుతుంది. రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఒక పెద్దాయన పక్కనున్న యువకుణ్ణి ఊహించని ప్రశ్న అడిగాడు. మీ కేస్ట్ ఏమిటీ అని! యువకుడు అందగాడే కాదు తెలివైనవాడు కూడా. విషయం గ్రహించి వెంటనే 'సాఫ్ట్‌వేర్' అండీ అన్నాడు.

"భలే జోకులేస్తావు బాబూ నేను అడిగింది వేరు. నువ్వు చెప్పేది వేరు. పోనీ, మీ నాన్నగారి కులమేమిటీ" అని మళ్ళీ అడిగాడు పెద్దాయన.

"ఆయనా? ఆయన ఎలక్ట్రికల్ అండీ" అన్నాడు యువకుడు.

'పోనీలే - నీకు చెప్పాలని లేనట్లుంది! ఈ మధ్య ఏమిటో కుర్రవాళ్ళు చిత్రమైన జవాబులు చెపుతున్నారు. కులం చెప్పుకుంటే నామోషీయేమో" - అని ముఖం మాడ్చుకుని, ముఖం కూడా తిప్పుకున్నాడు.

"మీరు పెద్దవారు. మీకు తిక్కతిక్కగా సమాధానాలు చెప్పాలని నాకు లేదు. విషయేమిటంటేనండీ... భగవద్గీతలోని నాలుగో అధ్యాయంలో పదమూడవ శ్లోకం ఒకసారి నెమరు వేసుకోండి. మీకే అర్థమవుతుంది!" అన్నాడు.

"అవునూ ఏముందు అందులో?" ఈ కుర్రాడికి గీతలోని విషయాలు కూడా తెలుసా? అని ఆశ్చర్యపోతూ అడిగాడు.

"గుర్తులేకపోతే ఫరవాలేదు. ఇంటికెళ్ళాక చూసుకోండి!" నవ్వుతూ బదులిచ్చాడు యువకుడు.

"సరే బాబూ చెబుదూ అందులో ఏముందో" అన్నాడు పెద్దాయన.

"ఏముందంటే... కులమనేది పుట్టుకతో కాదు, చేసే వృత్తితో వస్తుంది- అని ఉంది. దాని ప్రకారమే చెప్పానండీ అంతే - మిమ్మల్ని ఆటపట్టించాలని కాదు - మీకేమో కోపం వచ్చేసింది" అని నవ్వుకొనసాగించాడు. పెద్దాయనకు ఎక్కడో కలుక్కుమంది. 'జ్ఞానం' వయసు పెరిగితే రాదు - బుద్ధి పెరిగితేనే వస్తుందని అప్పుడే తెలుసుకున్నాడు. పాత తరహాలో ఇక మాట్లాడ గూడదని కూడా అనుకున్నాడు.

మనుస్మృతి ప్రకారం-(త్రిన్న:9/93) పురుషులు 24-30ఏళ్ళ వయసులో 8-12ఏళ్ళ వయసులో ఉన్న బాలికల్ని పెండ్లి చేసుకోవాలి. ఇదే కాదు 3-4 ఏళ్ళ బాలికలకు 7-8ఏళ్ళ బాలురకు కూడా పెళ్ళిళ్ళు చేసిన ఆచారం ఈ దేశంలో కొనసాగింది. మరి సమకాలీనంలో దాన్ని కొనసాగించడం లేదు కదా? అందుకే సంప్రదాయం ముసుగులో పనికిరాని ఆచారాల్ని వదిలేయాలి. అన్నీ ఆలోచించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేశాడన్న విషయం గుర్తుంచుకోవాలి!

> నేను విప్లవ కారుణ్ణి. అన్ని దేశాలూ నావే. నిజమైన విప్లవ కారుడు ఓ అద్భుతమైన ప్రేమికుడై ఉంటాడని నేను చెప్తే మీకు కాస్త ఆశ్చర్యంగానే ఉండొచ్చు. కానీ, ప్రేమించే గుణాన్ని కోల్పోయిన వాడు ఎన్నటికీ గొప్ప విప్లవకారుడు కాలేడు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికీ అన్యాయం జరిగినా మనం గాఢంగా ప్రతి స్పందించడం చాలా అవసరం. ప్రతి వారికీ ఉండి తీరాల్సిన అద్భుతమైన లక్షణం అదే!

## పుత్తడిబొమ్మ



పరిమళిస్తూ పువ్వులు పూస్తున్నాయ  
పవన తరంగాలు పలుకరిస్తున్నాయ  
పిల్లకాలువ పరుగులు పులకరిస్తున్నాయ  
కోకిలమ్మ పాటలు వీనులవిందు  
చేస్తున్నాయ  
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ  
కానరాదే?  
మమతల కోవెలలోని తలపులు  
తెరవలేదే?

గోదారమ్మ హెయలు  
పరుగులెడుతున్నాయ  
చెట్లు కదిలి వానచినుకులు  
తడిపేస్తున్నాయ  
అందెల సవ్వడులు ఘల్లుమంటున్నాయ  
అందమైన కురులు  
సిగ్గులొలుకుతున్నాయ  
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ  
కానరాదే?  
కొలనులో విరిసిన తామరులు  
పలుకలేదే?

ఇంద్రధనుస్సులోని రంగులు  
కుంచెకంటాయ  
పురివిప్పి మయూరములు  
ఆటలాడుతున్నాయ  
గువ్వా గోరింకలు గూటికి చేరుతున్నాయ  
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ  
కానరాదే?  
కమ్మని కలలుగన్న నా కంటికి  
నిదురలేదే?

లేగదూడలు పాలకు చిందులేస్తున్నాయ  
కడలి కెరటాలు తీరాన్ని తాకుతున్నాయ  
తారకలు నింగిలో  
మిలమిలమెరుస్తున్నాయ  
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ  
కానరాదే?  
తరుముతున్న తరంగాలు నిలకడగ  
నిలువలేదే?

ఉత్తరాలన్నీ పుస్తకాలుగా మారుతున్నాయ  
చెదలు పట్టిన కాగితాలు  
చిరిగిపోతున్నాయ  
ఎదురుచూపులతో కళ్ళు  
అలసిపోతున్నాయ  
కానీ మనసు దోచిన పుత్తడి బొమ్మ  
కానరాదే?  
కథ కంచికి చేరుతుంటే చివరి చరణం  
పాడలేదే!

## బాలసాహిత్యంలో కాల్పనిక కథల పాత్ర

తెలుగులో కథ లేదా కత ఒక సాహితీ ప్రక్రియ. తెలుగు అకాడమీ నిఘంటువు ప్రకారం కథ అనగా కొంత సత్యాంశతో కూడిన కల్పిత గద్యగ్రంథం. కథ అంటే నీతి. కథ ఒక రీతి. కథ అంటే నిజాయితీ. పిల్లలను చేరదీసి కథలు చెప్తే ఆ కథలే పిల్లలను వేలుపట్టి నడిపిస్తాయి. నీతి చంద్రికలై దారి చూపుతాయి. రోబోటిక్ యుగంలో ఉన్నా అంతరిక్షం లో విహరించిన బేతాళ కథలు చెప్పాల్సిందే. చందమామ వంటి పుస్తకాలు చదవాల్సిందే ఎందుకంటే ఆ కాల్పనిక శక్తే మానవజాతిని ఇంతవరకు నడిపించింది. పసిమనసుల్లో ఎన్నో ఆలోచనలు రేకెత్తింపచేసింది. ఎందుకు? ఏమిటి? ఎలా అన్న ప్రశ్నలు ఉదయింపచేసి పరిష్కారాలను ప్రసరింప చేసింది. అందుకే కథలు చెప్పకు అని పిల్లలను చిన్నబుచ్చకూడదు. వాళ్ళు చెప్పింది సావధానంగా వినాలి. మెచ్చుకోవాలి అప్పుడే వారి కళ్ళల్లోని వెలుగును మనం చూడగలుగుతాం. కథలు మేలుకొలుపులు. వినేకొద్దీ ఇంకా వినాలనిపిస్తాయి. చదివేకొద్దీ ఇంకా చదవాలనిపిస్తాయి. చెప్పేకొద్దీ ఇంకా చెప్పాలనిపిస్తాయి. తాతయ్య కథ చెప్తూ ఉంటే చందమామకి కునుకు రావాలి కాని మనవలకి రాదు. జీవితాంతం చెప్పినా తరగని కథలు పిల్లలకి దారిచూపే వెలుగురేఖలు. "జ్ఞానం కంటే ఊహాశక్తి చాలా గొప్పది" అన్నాడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్. ఈ మాట అక్షరాల నిజం. పిల్లల్లో ఊహాశక్తిని పెంపొందించడానికి కథ చెప్పడం ఓ చక్కని మార్గం. ఆయన మరొక మాట కూడా చెప్పారు" మీ పిల్లలు తెలివైనవాళ్లుగా ఎదగాలను కుంటే వాళ్లకు మంచి కాల్పనిక కథలను చదివి వినిపించండి అని. కాల్పనిక కథలకు ఉండే గొప్పతనం అటువంటిది. అనగా అనగా అనగానే పిల్లలు ఊహా ప్రపంచంలోకి వెళ్ళిపోతారు కథలోని పాత్రల్లో తమని తాము ఊహించుకుంటారు. దృశ్యాన్ని చూస్తే అనుభూతి లభిస్తుంది కానీ ఆలోచించే అవసరం ఎక్కువ ఉండదు. అయితే కథ చెప్పడం, చదవడం, వినడం వల్ల పిల్లల్లో కాల్పనిక జగత్తు విస్తృతవౌతుంది. సృజనాత్మక సామర్థ్యం పెరుగుతుంది. కథ వింటూ ఎన్నో ప్రశ్నలు అడుగుతూ ఉంటారు. దానివల్ల ఆలోచనా పరిధి పెరుగుతుంది. ప్రశ్నించే తత్వంతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది. అన్నిటికీ మించి వివిధ పదాలను పరిచయంచేస్తూ భాషా సంపత్తిని పెంచడానికి కథలు దోహదపడతాయి.పిల్లల్లో కల్పనాశక్తి అధికంగా ఉంటుంది. వాళ్ళు చిత్రవిచిత్రంగా ఊహించగలరు. ఆ ఊహలకు ప్రాణం పోయగలిగితే ఆ కల్పనాశక్తి బయటకు లాగగలిగితే వాళ్ళు కవులుగా, కళాకారులుగా, భావకులుగా తయారుకాగలరు. మానవత కలిగిన మంచి మనుషులుగా రూపు దిద్దుకుంటారు. సరియైన సూచన కాని ఆధారంకాని లేకుండా వారి కల్పనకు ఊపిరిపోయలేము. కొన్ని ఆధారాలు ఇచ్చి కథలు అల్లమనాలి. ఈ కథలు మనం అనుకున్న విధంగా ఉండాలని భావించకూడదువారికి ఇష్టమైన రీతిలో ఊహించనివ్వాలి. వాటిని భాషా నైపుణ్యపు అభ్యసనాలుగా మార్చగూడదు.మాస్టారూ మేం పిల్లలం పువ్వుల్లాంటిపిల్లలం, పిట్టల్లాంటి పిల్లలం, మమ్మల్ని పువ్వులానే చూడండి గుభాళిస్తూ వికసిస్తాం. పిట్టల్లానే ప్రేమించండి రెక్కలువిప్పి దూసుకెళతాం మమ్మల్ని భయపెట్టకండి ఆలోచించనివ్వండి ఆకాశపుటంచులు చూస్తాం. మాకు స్వేచ్ఛనివ్వండి పురివిప్పి రంగులజల్లు కురిపిస్తాం. మమ్మల్ని ఆడుకోనివ్వండి ఆటల్లోనే పాఠాలు నేర్చుకుంటాం. పాడుకోనివ్వండి పాటల్లోనే ప్రపంచాన్ని తెలుసుకుంటాం అంటోంది పిల్లల అంతరంగం. అందుకే



ఉపాధ్యాయులైనా తల్లిదండ్రులైనా వారికి తగిన స్వేచ్ఛనిచ్చి భయంలేకుండా మాట్లాడనివ్వాలి. కథలవల్ల పఠనాసక్తి పెరుగుతుంది. వ్యక్తిత్వ నిర్మాణం జరగాలంటే కాల్పనిక కథలు తప్పనిసరిగా చదివించాలి. అందుకే బాలసాహిత్యంలో కాల్పనిక కథలకే పట్టం కట్టడం జరిగింది. అందులోనూ పేదరాసిపెద్దమ్మ కథలన్నా, పంచతంత్ర కథలన్నా, భేతాళ కథలన్నా పిల్లలు చెవికోసుకుంటారు. రాకుమారులు మాంత్రికుల కథల్లో చాలాసార్లు పేదరాసి పెద్దమ్మ కనిపిస్తుంది. మంచి వాళ్లందరికీ తలలో నాలుకలా ఉండే ఆమెకి తెలియని విషయమే ఉండదు. తన దగ్గరికి వచ్చేవారికి తగిన సలహాలనిస్తూ సమస్యలనుంచి గట్టెక్కిస్తుంది. ఇలాంటి కథలు చదవడం, వినడం వల్ల పరోపకారబుద్ధి సమస్యా పరిష్కారం పిల్లల్లో అలవడతాయి. పిల్లల్ని ఊహాలోకాల్లో విహరింపచేసే కథల్లో ముఖ్యమైనవి జానపద కథలు. ఇవి చదవడం వల్ల రాజుల సాహసాలు, విశాల హృదయం, ముందుచూపు, మంత్రుల బుద్ధికుశలత, విదూషకుల హాస్యచతురత వంటివి జానపద కథల్లో చదివి పిల్లలు ఉత్తేజితులౌతారు. రోజువారీ దినచర్యలో విసుగెత్తిపోయినపుడు ఊహాశక్తి మందగిస్తుంది సరిగ్గా అలాంటప్పుడే రెక్కలు కట్టుకుని ఎక్కడికైనా ఎగిరిపోవాలనిపిస్తుంది. ఆ సమయంలో కాల్పనిక కథ చదివినట్లయితే అకస్మాత్తుగా ఏ పిల్ల పిశాచమో ప్రత్యక్షమై అడవిలోకి తీసుకెళ్లి మర్రిచెట్టు తొర్రలోని రత్న రాశులని చూపించవచ్చు. కోరిన చోటికి చిటికెలో చేర్చే పావుకోళ్లు సొంతం కావచ్చు. రెక్కల గుర్రాలు, పుష్పకవిమానాలు, పరకాయప్రవేశాలు ఇంకా అనేకానేక అలౌకిక అనుభూతుల్ని కలుగజేసే సమ్మోహనాశక్తి కాల్పనిక కథలకుంది. "చీమలచేత, పక్షులచేత మాట్లాడించడంలోనే గొప్పతనముంది" అంటారు గోల్డ్‌స్మిత్ అనే రచయిత. పిల్లలు సాధారణంగా జానపద కథలు ఇష్టపడతారు. జానపదకథలన్నీ అద్భుతరసాన్ని కలిగి ఉంటాయి. ఈ కథలు పిల్లల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకుని పోతాయి. వాళ్ళల్లో ఊహాశక్తిని పెంపొందింపచేస్తాయి అందువల్ల పిల్లలు ఎక్కువగా ఇష్టపడతారు. మామూలుగా కనిపించనటువంటి ఆకాశంలో ఎగిరే చాప, మంత్రదండం, నీళ్లను మంత్రించి జల్లితే మనిషి జంతువుగా మారడం లాంటివి పిల్లలకి ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. భేతాళ కథలని కూడా పిల్లలు ఎంతగానో ఇష్టపడతారు. ఈ కథల్లోని భేతాళుని ప్రశ్నలకు రకరకాల సమాధానాలు ఊహిస్తారు పిల్లలు. పిల్లల ఊహలకందని విధంగా జవాబు చెప్తాడు విక్రమార్కుడు. అదే పిల్లలకి ఆసక్తిని కలిగిస్తుంది. ఈ కథల్లో తార్కికభావన ధర్మసందేశం మొదలగునవి ఉంటాయి. ఈ రకమైన కాల్పనిక కథలు పిల్లల మనసులమీద చెరగని ముద్రవేస్తాయి. అదే విధంగా వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా ఎంతగానో దోహదపడతాయి. చదువులో రాణించినా రాణించకపోయినా ఈ బాలసాహిత్యం చదివినవారు మాత్రం గొప్ప వ్యక్తులుగా తయారు అవుతారు. పిల్లల మనోవికాసానికి, ఆనందానుభూతికి, కలలను సాకారం చేసుకోవడానికి కాల్పనిక కథలు ఎంతగానో దోహదపడ తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.అందుకే కాల్పనిక కథలకు బాలసాహిత్యంలో ప్రత్యేకమైన స్థానముంది.

## ఎడిటోరియల్

# సామాన్యుడి వెతలు తీరేదెప్పుడు?

స్వల్పదూర ప్రయాణాలకు తప్పనిసరిగా సాధారణ టికెట్స్, దూర ప్రాంత ప్రయాణాలకు సాధారణ లేదా ముందస్తు రిజర్వేషన్ ద్వారా టికెట్లను పొందాలి. సాధారణ ప్రయాణికిని బాధలు వర్ణనాతీతం. లోతుగా విశ్లేషించడానికి ప్రయాణంలో టికెట్ బుకింగ్ నుండి గమ్యం చేరే వరకు సామాన్యుడు అనుభవిస్తున్న వెతలు. టికెట్ అనేది స్టేషన్ కౌంటర్ లేదా ఆన్‌లైన్‌లో తీసుకోవచ్చు. ఇక్కడి నుండే బాధలు మొదలవుతాయి. కౌంటర్ దగ్గర చేంతాడంత లైన్ ఉంటుంది. సరిపోనన్ని కౌంటర్లు ఉండవు. అక్కడ బలమున్నోడికే ముందుగా టికెట్స్ దొరుకుతాయి. జనాలను కంట్రోల్ చేసేందుకు రైల్వేపోలీసులు ఉండ రు. మరి స్త్రీల పరిస్థితి చెప్పనలవి కాదు. స్టేషన్లలో అద్భుతమైన సౌకర్యాలను చదవడానికి బాగుంటాయి. ఉన్నోడు గొంతు తడుపుకోడానికి బాటిల్ నీరు కొనుక్కుంటాడు. సామాన్యునికి తాగునీరు నల్లాలుంటాయి. మంచిదే! కానీ వచ్చే నీరు మంచిదో? కాదో? మనకంటే తాగినవారికి బాగా తెలుస్తుంది! మూత్రానికి వెళ్ళాలన్నా 'పే అండ్ యూజ్' అనే బోర్డులు కనిపిస్తాయి.దీనర్థం తెలియని సాధారణ ప్రయాణికునికి అక్కడికి వెళ్ళేవరకూ వరకూ తెలియదు. కొన్ని స్టేషన్లలో రైలుబండి వచ్చేముందు మాత్రమే అనౌన్స్ చేస్తారు. బోగీ సంఖ్యని ప్రదర్శించే బోర్డు ఉండదు.బోగీ ఎక్కడ ఆగుతుందో తెలియదు. జనరల్ బోగీకోసం సామాన్యుడు పరుగులు పెట్టాల్సిందే. తప్పదు! ఎందుకంటే సామాన్యుడు పేదవాడు కదా! ఇటువంటి పరిస్థితుల్లో కొన్నిసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలా బండి తప్పిపోయిన వారెందరో? ఈ పరుగులో ఒక్కోసారి చచ్చినోళ్ళు కూడా ఉంటారు. మరణం అనే పదం కేవలం ఉన్నవాడికి పేటెంట్, పేదోడి చావుకి చచ్చాడనే అంటారు. సాధారణ ప్రయాణీకుడు జనరల్ బోగీలోనే వెళ్ళే స్థోమత ఉంటుంది. ప్రతీ స్టేషన్‌లో పరిమితికిమించి సాధారణ టికెట్స్ ఇస్తారు. ఒక్కో బండిలో గరిష్టంగా జనరల్ పెట్టెలు నాలుగు ఉంటాయి. మరి ఈ నాలుగు బోగీలు అందరికీ సరిపోతాయా? ఇక బోగీలోని అవస్థలను చూద్దాం.భారతదేశంలో జనాభా పెరిగింది కదా అనే విషయం స్పష్టంగా కనిపించేటట్టు జనాలు కిక్కిరిసి ఉంటారు. ఎంత మంది వచ్చినా ఇంకా ఖాళీ ఉండడానికి పురాణాలలో ఉండే పుష్పకవిమానం కాదు కదా! లోపల సౌకర్యాలు గురించి ప్రస్తావించాలంటే ఈ పేపరు చాలదు. ధారావాహిక రూపంలో వ్యాసం రాయాలి. లోపల కూర్చో డం మాట దేవునికి ఎరుక! కనీసం నిల్చోడానికి ఖాళీ ఉండదు. కాలు కదప వీలుకాదు. చంటిపిల్లలు, వృద్ధులు, మహిళల వెతలు చెప్పలేం. రాత్రివేళైతే ప్రయాణీకుల పరిస్థితి ఘోరంగా ఉంటుంది. కనీసం మరుగుదొడ్డికి వెళ్లాలంటే వీలవదు. అక్కడ కూడాజనాలే! బాత్రూంలో నీరు కొంత సమయం వరకే వస్తుంది. తరువాత షరామామూలే! ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే. మరి ఎలా ప్రయాణించాలని? సామాన్యుని ఆవేదనను పట్టించుకునే వారెవరు? ఇక ముందస్తు (రిజర్వేషన్) టికెట్స్ గురించి చూద్దాం. ఆన్‌లైట్కన్ లేదా స్టేషన్ కౌంటర్ దగ్గర బుక్ చేసుకునే వీలుంటుంది.ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకునే సామర్థ్యం ఎంత మంది సామాన్యులకు ఉంటుంది? పోనీ ఇంటర్నెట్ సెంటర్ వాడిని ఆశ్రయిస్తే మన పేరిట ముందుగా 'ఐడి'ని సృష్టించాలి. దీనికోసం ప్రయాణికునికి ఫోన్, ధర చెల్లించడానికి ఎటిఎం కార్డ్ఉండాలి. ఇవి ఎంతమందికి ఉంటాయి. కొన్ని సార్లు పేమెంట్ ఫెయిల్ అవుతుంది. వెంటనే ఖాతాలోకి అమౌంట్ రాదు. మరి వెంటనే టికెట్ బుక్ చేయాలంటే ఎలానో ఆ రైల్వే అధికారులకే తెలియాలి. నెట్ సెంటర్ వాడి ఖాతాతో బుక్ చేసి భవిష్యత్‌లో టికెట్ రద్దుచేస్తే వాడి అకౌంట్‌కే డబ్బులు పోతాయి. వాడినుండి వసూలు చేయాలంటే చాలా కాలం పట్టే అవకాశం లేకపోలేదు. ఎంతమంది ప్రయాణీకులు అరవై రోజుల ముందే ప్రయాణానికి ప్రణాళిక చేయగలరు. అవసరాలు ముందే తెలియవు కదా! ఎందుకోగానీ ఈ మధ్యన ఇలా టికెట్స్ ఓపెన్ అవ్వంగానే బుక్ అయిపోతున్నాయి. కారణం ఏంటో మరి? కొంతమంది బ్రోకర్లు దొంగ 'ఐడి'లతో టికెట్స్ బుక్ చేయడం ఒక ప్రధాన కారణం కావచ్చు.రైల్వే టిసిలకు సమయాభావంవలన ప్రయాణీకులు దగ్గర టికెట్ ఉందా? లేదా? పరిశీలిస్తారు గానీ ఐడెంటిటీ ప్రూఫ్ మొత్తంచూసే సమయం వారికి ఉండదు.రెండు నెలలముందే రైల్వేశాఖ దగ్గర పెద్ద మొత్తంలో టికెట్ అమౌంట్ నిలువ చేయడంవలన వారికి వడ్డీ బాగానే వస్తుంది.

# బిల్లుల అంశంపై 'సుప్రీం' కీలక తీర్పు



%తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను ఎలాంటి కారణం లేకుండా మూడేళ్లపాటు తమిళనాడు గవర్నర్ తన వద్దనే అట్టే పెట్టుకోవడంపై ఇటీవల సుప్రీం కోర్టు తీవ్రంగా మందలించిన సంగతి తెలిసిందే. గవర్నర్‌కు తన రాజ్యాంగ పరిధి, బాధ్యతలు ఎంతవరకో గుర్తు చేసింది. ఈసారి గవర్నర్లు రాష్ట్రపతి పరిశీలన కోసం పంపే బిల్లులపై సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ముఖ్యంగా గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గడువు నిర్దేశిస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం ఇదే తొలిసారి. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి 2020 నుంచి పెండింగ్‌లో ఉంచారు.ఈ బిల్లుల్లో యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ల నియామకం, ఖైదీల ముందస్తు విడుదల, పబ్లిక్ సర్వెంట్స్‌పై ప్రాసిక్యూషన్ వంటి కీలకమైన బిల్లులున్నాయి. వీటిని మూడేళ్లుగా తొక్కిపెట్టి 2023లో రాష్ట్రపతి పరిశీలనకు పంపడం వివాదాస్పదమైంది.ఇలా తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని ఇటీవలనే సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహామేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంచాలనుకుంటే దానికి గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని స్పష్టం చేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఒకవేళ మంత్రి మండలి సలహా లేకుండా గవర్నర్ బిల్లు ఆమోదాన్ని ఆపాలనుకుంటే మూడు నెలల్లోగా అలాంటి బిల్లును శాసనసభకు తిరిగి పంపించాలని సూచించింది. తమిళనాడు గవర్నర్ రవి చట్టవిరుద్ధంగా వ్యవహరించడం వల్ల సుప్రీం కోర్టు తన అసాధారణ అధికారాలు (ఆర్టికల్ 142) ఉపయోగించి, ఈ బిల్లులను శాసనసభ మళ్లీ పంపిన తేదీ నాటికి గవర్నర్ అంగీకరించినట్టు డీమ్డ్ అసెంట్‌గా ప్రకటించింది.గవర్నర్ ఈ గడువును పాటించని పక్షంలో ఆయన చర్యపై కోర్టులు న్యాయసమీక్ష జరపవచ్చని వెల్లడించింది. మంత్రిమండలి సలహా సూచనల మేరకు తప్పనిసరిగా పనిచేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణాధికారాలేవీ లేవని, రాజ్యాంగంలోని 200వ అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలియజేసింది. రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి ఉంచే అధికారం గవర్నర్‌కు లేదంది. ఇదే విధంగా ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి పరిశీలనకోసం గవర్నర్లు పంపే బిల్లులను మూడు నెలలకు మించి ఉంచకూడదని జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఒకవేళ జాప్యం జరిగితే దానికి కారణాలను రాష్ట్రాలకు రాష్ట్రపతి భవన్ వివరించాల్సి ఉంటుందని తెలియజేసింది. ఒకవేళ నిర్ణీత సమయంలోనూ రాష్ట్రపతి నుంచి సరైన స్పందన లేకుంటే మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని రాష్ట్రాలకు సుప్రీం కోర్టు సూచించింది.

మాండమస్ రిట్ అంటే ఒక కోర్టు నుండి ప్రభుత్వ అధికారి లేదా సంస్థకు జారీ చేసే ఆజ్ఞాపన. దానిద్వారా ఆ అధికారి లేదా సంస్థ తన చట్టబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించాలని కోర్టు ద్వారా ఆదేశించడం. గవర్నర్లు రాష్ట్రపతి బిల్లులను అనవసరంగా ఆలస్యం చేయడం వల్ల రాష్ట్రాల శాసనసభల హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. ఎన్నికైన శాసనసభలు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబిస్తాయి. గవర్నర్ లేదా రాష్ట్రపతి అనవసర జోక్యం దీన్ని దెబ్బతీస్తుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఆర్టికల్ 201లో నిర్దేశిత గడువు లేని లోటును సరిచేస్తూ సర్కారియా కమిషన్ (1983), పుంఛి కమిషన్ (2007) సిఫార్సులను ఆధారంగా చేసుకుని సుప్రీం కోర్టు మూడు నెలల గడువు విధించడం గమనార్హం. ఒకవేళ బిల్లు గాని రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీం కోర్టును సంప్రదించడానికి రాష్ట్రపతికి అవకాశం ఉందని సూచించింది.

రాష్ట్రపతి వద్ద రాష్ట్రాల బిల్లులు పెండింగ్‌లో ఉండిపోవడం, తీవ్ర జాప్యం జరగడంతో సంబంధిత రాష్ట్రాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. రాష్ట్రాలు కూడా తాము శాసనసభల్లో బిల్లులను ప్రవేశపెట్టేముందు రాజ్యాంగపరమైన ప్రయోజనాలకు సంబంధించిన ఆయా అంశాలపై రాష్ట్రపతి ఆమోదం ఎంత అవసరమో కేంద్ర ప్రభుత్వంతో చర్చించడం అవసరమని సుప్రీం కోర్టు ధర్మాసనం సిఫార్సు చేసింది. అదే విధంగా రాష్ట్రాలు పంపిన బిల్లుల విషయంలో వేగంగా రాష్ట్రపతి నుంచి ఆమోదం పొందేలా కేంద్రం కూడా పరిశీలించాలని సూచించింది. ఇలాంటి ఆచరణాత్మక సమన్వయం వల్ల కేంద్రంరాష్ట్రాల మధ్య ప్రారంభంలో ఘర్షణ తలెత్తకుండా భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వకుండా సానుకూల పరిస్థితి ఏర్పడుతుందని సూచించింది. ఫలితంగా ప్రజాసంక్షేమం సిద్ధిస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది.రాష్ట్రపతి వద్ద తమ బిల్లులు ఆమోదంపొందకుండా విపరీతంగా ఆలస్యమవుతున్నాయని వాదిస్తూ కేరళ తదితర రాష్ట్రాలు సుప్రీం కోర్టును ఆశ్రయించడం పరిపాటిగా వస్తోంది. తాము పంపిన నాలుగు బిల్లులు రాష్ట్రపతి వద్దనే ఉండిపోయాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఇటీవల రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులపై తీసుకునే నిర్ణయాల్లో ఎక్కువ పారదర్శకత, జవాబుదారీతనం తెస్తుందన్న దృఢవిశ్వాసం కలుగుతోంది. ఈ తీర్పుతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే 10 చట్టాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈమేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది.

# పచ్చని లోకంకోసం పరితపించిన వనజీవి



%పచ్చదనం కోసం%ా% పచ్చని లోకం కోసం పరితపించి.. మొక్కలే ప్రాణవాయువుగా జీవించిన వనజీవి, పద్మశ్రీ డాక్టర్ దరపల్లి రామయ్య అనంత అయువులో కలిసిపోయారు. మొక్కలులేకుంటే మానవుడి మనుగడే ఉండదని గత ఏడు దశబ్దాలుగా పోరాడి తెలుగు నేలపై మూడు కోట్లకు పైగా మొక్కలను నాటిన ప్రకృతి ప్రేమికుడు పుడమి తల్లి వడిలోకి చేరుకున్నారు. మొక్కలు నాటడమే తన జీవితాశయంగా మార్చుకున్న 'నిలువెత్తు లాంటి పచ్చని చెట్టు' ప్రాణం విడవడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన నాటిన ముక్కోటి వృక్షాలు విలపిస్తున్నాయి. మొక్కలన్నీ కన్నీటి బొట్లను కార్చుతున్నాయి. నాటినవిత్తనాలను విచారం వ్యక్తం చేస్తున్నాయి. 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదాన్ని తన శరీరంలో అంతర్ భాగంగా చేసుకున్న హరిత ప్రేమికుడు పద్మశ్రీ దరిపల్లి రామయ్య (86) శనివారం తెల్లవారుజామున ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిగూడెంలోని తన నివాస గృహంలో గుండెపోటుతో కన్నుమూసిన విషయం తెలిసి ప్రకృతి విలవిల్లాడింది.

నాటిన ప్రతి మొక్క, పెంచిన ప్రతిచెట్టు, కదిలే కొమ్మ, వీచే గాలి, పూచే పూలు, ఆకలి తీర్చే ఫలాలు ఆయన లేరని తెలిసి దుఃఖిస్తున్నాయి.మొక్కలే ప్రాణంగా, పర్యావరణమే ఊపిరిగా చివరి వరకు జీవించిన వనజీవి రామయ్య బాల్యదశలో తల్లిచూపిన మార్గంలో, గురువులు నేర్పిన చదువుతో ఆయన పర్యావరణంపై ప్రేమను పెంచుకున్నారు. పొద్దున లేస్తే మొక్కలతోనే సహజీవనం చేసే ఆయనకు మొక్కలే హితులు, సన్నిహితులు. ప్రకృతితో మమేకంకావడం ఆయన స్వభావం. పచ్చని పుడమి ఆయన నిరంతర స్వప్నం. ఆకుపచ్చని లోకం ఆయన ఇష్టపడే ప్రపంచం. లక్షలాది వృక్షాలకు మిత్రుడు, కోటి మొక్కలకు కల్పతరువు. అతని చేతులే చెట్లై, ఆయన అడుగులే ఆకులై, రెండు చేతులనిండా విత్తనాలను వెదజల్లారు. అతను చిప్కో ఉద్యమకారుడు సుందర్ లాల్ బహుగుణ సహచరుడు కాకపోయినా 'అభినవ అశోకుడి'గా మిగిలిపోయారు.అతను పెద్దగా చదువుకోకపోయినా చెట్లు లేకపోతే కలిగే నష్టాలను బాల్యంలోనే తెలుసుకొని నాటి నుంచి పట్టువదలని విక్రమార్కుడిలా విత్తనాలను నాటడం, మొక్కలను పెంచడం తన జీవితాశయంగా మార్చుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలే శ్రీరామరక్షగా బలంగా నమ్మిన ఆయన వృక్ష యజ్ఞాన్ని ప్రారంభించారు. ముందు ఒంటరిగా ఈ యజ్ఞంలో పాల్గొన్నప్పటికీ ఆ తరువాత ఆయన జీవిత సహచరి, కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములయ్యారు. ఖమ్మం పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామంలో దరిపల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు 1946, జులై 1వ తేదీన జన్మించిన దరపల్లి రామయ్యకు తన చిన్నతనంలో తల్లి బీరకాయ విత్తనాలను నాటుతుంటే చూసిన రామయ్య ఒక విత్తనం నాటితే దానికి అనేక బీరకాయలు కాసే అద్భుతాన్ని గమనించి బాల్యంలోనే మొక్కల పెంపకంపై మక్కువ పెంచుకున్నారు.ముత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో 1960లో 5వ తరగతి వరకు చదువుతున్న సమయంలోనే జి మల్లేశం అనే టీచర్ మొక్కల పెంపకం వాటివల్ల కలిగే లాభాలపై చెప్పిన సైన్స్ పాఠమే అతణ్ణి వనజీవి రామయ్యగా ఎదిగేంతగా తీర్చిదిద్దింది. ఆనాడు ఉపాధ్యాయుడు చెప్పిన పాఠం తన మనసులో బలంగా నాటుకోవడంతో తన చేత దాదాపు మూడు కోట్లకుపైగా మొక్కలను నాటేటట్లు చేసింది. దీనికి తోడు కెన్యా దేశంలో వంగారిమాతై అనే మహిళ పదేళ్ల కాలంలో మూడు మిలియన్ల మొక్కలను నాటినట్లు అప్పట్లో పత్రికల్లో వచ్చిన వార్తలను చదవిని రామయ్య దానిని స్ఫూర్తిగా తీసుకొని తాను మరణించే నాటికి మూడు కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెటుకుని ఆనాటి నుంచి మొక్కల యజ్ఞాన్ని ప్రారంభించారు. ఇందిరా గాంధీ హయాంలో విశాఖపట్టణంలో హెలికాప్టర్ల ద్వారా విత్తనాలను చల్లిన విషయాన్ని గుర్తు చేసుకొని ఆ రోజునుంచే విత్తనాలను చల్లడం ప్రారంభించారు. రోడ్ల వెంట నీడను ఇచ్చేందుకు నిద్ర గన్నేరు విత్తనాలను చల్లడం ప్రారంభించారు.స్వగ్రామంలో తన ఇంటినుంచి దాదాపు 8కి.మీ. వరకు రోడ్డకు ఇరువైపులా నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా బాటసారులకు నీడను ఇస్తున్నాయి. తనకు వారసత్వంగా తండ్రి ద్వారావచ్చిన ఏడెకరాల స్థలాన్ని అటవీ ప్రయోగశాలగా, నర్సరీగా తీర్చిదిద్దారు. 150 రకాల మొక్కలను నాటగా అవి ఏపుగా పెరిగి చిట్టడవిలాగా తయారయ్యాయి. ఇటీవల రోడ్డు విస్తరణ పేరుతో రోడ్డు వెంట ఉన్న చెట్లను నరికిన సమయంలోనే రామయ్య ప్రాణం సగం చచ్చిపోయిందని చెప్పుకోవచ్చు. రెడ్డిపల్లి గ్రామంలో 30వేల మొక్కలతో నర్సరీని పెంచి వివిధ గ్రామాలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ఉచితంగా మొక్కలను అందించారు. తెల్లవారుజామునే రోడ్లవెంట తిరుగుతూ విత్తనాలను చల్లుతూ ఖాళీ జాగా కన్పిస్తే చాలు మొక్కలను నాటుతుంటే ఆనాడు అందరూ అతనిని చూసి మొక్కల పిచ్చోడని అవమానించారు.ఎన్ని అవమానాలు ఎదురైనా ఎంతమంది హేళనచేసినా పట్టించుకోకుండా నమ్మిన సిద్ధాంతం కోసం, కలలు కన్న ఆకుపచ్చని లోకం కోసం గడిచిన 70 ఏళ్ళనుంచి పరితపిస్తున్నారు. 80 ఏళ్ళ వృద్ధాప్యంలో కూడా హరిత స్వప్నంకోసం తపించిపోయారు. వయస్సు సహకరించుకున్నా చిన్నమోపెడ్ ద్వారా గ్రామాల్లో తిరుగుతూ మొక్కలను నాటారు. గడిచిన ఏడు దశబ్దాల కాలంలో ఆయన 200 గ్రామాల్లో రెండు వేల ప్రాంతాల్లో మొక్కలను నాటారు. వెయ్యి పాఠశాలల్లో, 600 ప్రభుత్వ కార్యాలయాల్లో, 500 దేవాలయాల్లో మొక్కలను నాటారు. అడవుల్లో కోట్లాది విత్తనాలను సేసకరించి రాష్ట్రవ్యాప్తంగా వెదజల్లారు. ఆయన నాటిన చెట్లనుంచి కాయలను ఏరి వాటి నుంచి వచ్చే గింజలను సేకరించి వాటిని బీడుభూములే, ఖాళీ స్థలాల్లో, అడవుల్లో, కొండ కోనల్లో, గుట్టల్లో విత్తనాలుగా చల్లేవారు. చూపు ఆనకపోయినా, చెవులు వినిపించకపోయినా వెనుకడుగువేయకుండా మొన్నటివరకు కూడా ఆయన 'మొక్క'వోని దీక్షతో మొక్కలనునాటారు.నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా మారిన కొన్ని లక్షల చెట్లకు ఆయనే కల్పతరువుగా మారారు. గడిచిన 70 ఏళ్ళుగా మొక్కలను నాటుతూ ఇంటి పేరునే వనజీవిగా మార్చుకుని హరిత విప్లవం సృష్టించారు. ఆయన ఇంటినే మొక్కల ప్రయోగశాలగా మార్చారు. ఎన్నో ఔషధ గుణాలున్న మొక్కలను పెంచారు.పర్యావరణ పరిరక్షణపై ఆయన కొత్తగూడెం రేడియో కేంద్రంలో అనేకమార్లు తన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆయన కొన్ని వందల మొక్కలకు సంబంధించిన విశిష్టతలను, జాతీయ నామాలను ఒంటబట్టించుకున్నారు.జిల్లా కేంద్రంలో ప్రతి ఏటా జరిగే స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి శకటాల వెనుక తానే పర్యావరణ శకటంగా మారి నడిచేవారు. పర్యావరణ కమిటీ సభ్యుడిగా తన స్వంత ఖర్చులతో తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి మొక్కల పెంపకపై ప్రజలను చైతన్యపరిచేవారు.నలుగురు గుమికూడిన చోటకు వెళ్ళి వారిని చెట్ల పెంపకంపై ప్రచారం చేసేవారు. దానికి ఆయన భారీ వ్యయం అయ్యే వస్తువులను వాడుకోలేదు. కేవలం పనికిరాని వస్తువులనే తన ప్రచార అస్త్రాలుగా మార్చుకున్నారు. వాటి ద్వారానే మొక్కల పెంపకం, వాటి సంరక్షణపై ఆయన విస్తృత ప్రచారం చేశారు. వ్రతం ఆకారంలో రేకుతో తయారు చేసిన దానిపై వృక్షో రక్షతి.. రక్షితః, వృక్షం శరణం గచ్ఛామి, రామకోటి.. వృక్ష కోటి లాంటి నినాదాలు స్వయంగా రాయడమే కాకుండా చెట్ల రక్షణపై 800కు పైగా సూక్తులను తయారు చేసి వాటి ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. గ్రానైట్ రాళ్ళపై మొక్కల బొమ్మలను, సూక్తులను చెక్కి జనసమర్ధన ప్రదేశాల్లో ఏర్పాటు చేసేవారు.రోడ్లపై లభించే పనికిరాని అట్టముక్కలపై, ఇనుపరేకులపై తానే స్వయంగా రంగులతో మొక్కల పెంపకం సంబంధించిన సూక్తులను లిఖింపజేసి ప్రజలను ఆలోచింపజేసేవారు. అంతేగాక మొక్కల ఆవశ్యకతపై స్వయంగా పద్యాలు, పాటలు రచించి వాటికి చక్కని బాణీలు కూర్చి తానే పాడేవారు. సుమారు 70 ఏళ్ళుగా మొక్కలే ప్రాణంగా జీవించిన రామయ్య మొక్కలే ప్రగతికి మెట్లుగా భావించేవారు. తల్లికి బిడ్డకు ఉన్న అవినాభావ సంబంధమే మానవుడికి ప్రకృతికి ఉన్న సంబంధంగా అభివర్ణించారు. దేవుడిపై ఉన్న భక్తి, భయం మొక్కలపై కూడా ఉండాలని అభిలషించేవారు. "చెట్టు నాటడం ఒక ప్రాణాన్ని రక్షించడమే" అనే భావనను జీవిత మార్గదర్శకంగా చేసుకొని చివరి వరకు పరితపించారు.మొక్కలను విరివిరిగా పెంచేందుకు భారత ప్రభుత్వం ముద్రించే కరెన్సీ నోట్లపై, నాణాలపై మొక్కల బొమ్మను ముద్రించాలని పదేపదే కోరేవారు. ఆయన చివరి అంకం నాటికి ఆయన జీవిత ఆశయమైన మూడు కోట్ల మొక్కలను నాటిన తృప్తి ఉన్నప్పటికీ తాను అనుకున్న తన ఇంటిని మొక్కల మ్యూజియంగా మార్చలేకపోయారు. ఆయన పదే పదే చెప్పే కరెన్సీనోట్లపై మొక్కల బొమ్మను ముద్రించి ఆయన ఆత్మశాంతి కలిగించాలని ప్రకృతి ప్రేమికులు కోరుకుంటున్నారు. నిస్వార్థమైన వారి ఆశయం ఆక్సిజన్ లా%ా% వారి ఆచరణ పచ్చని చెట్టులా%ా% భవిష్యత్తు తరాల పర్యావరణ పరిరక్షణ ఆలోచనలకు బాటలు వేయాలని కోరుకుంటూ..

వనజీవి రామయ్యకు అశ్రునివాళి.

# పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించిన శ్రీవిద్య






'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నా

'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నారు చందమామ కథలను కార్టూన్ నెట్‌వర్క్‌లు మింగేశాయి. బాలమిత్ర పుస్తకాలకు హోమ్‌వర్క్‌లు శత్రువుగా మారాయి. దీంతో పిల్లల కథలు కనుమరుగు అయిపోయాయి. మొత్తంగా బాల సాహిత్యం అటకెక్కింది. ఆ కమ్మని జ్ఞాపకాలకు ' పేరుతో మళ్లీ ప్రాణం పోస్తున్నారు శ్రీవిద్య. ఈమె రూపొందించిన తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాలు పిల్లలను నవ్విస్తాయి. ఏడ్పిస్తాయి. ఆలోచింపజేస్తాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న పుస్తకాలకు ఎపిక్ బుక్స్ పూర్తిగా భిన్నమనీ, ఫోన్ అలవాటు నుంచి పిల్లల దృష్టిని మళ్లించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని శ్రీవిద్య గర్వంగా చెబుతున్నారు.

## విదేశాల నుంచి తిరిగొచ్చి..

ముళ్లపూడి శ్రీవిద్య స్వస్థలం భద్రాచలం. చాలా సంవత్సరాల క్రితమే వీరి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. పెండ్లి తర్వాత భర్త వాసుతో అమెరికా వెళ్లారు. ఎనిమిదేండ్లు అక్కడే ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం గచ్చిబౌలిలో ఉంటున్నారు. తన పిల్లలకు మంచిమంచి కథలు చెబుదామని పుస్తకాల కోసం ఎన్నోచోట్ల వెతికారు శ్రీవిద్య. కానీ, ఎక్కడా నాణ్యమైన బాల సాహిత్యం దొరకలేదు. దీంతో, చాలా నిరాశగా అనిపించింది. పిల్లల కోసం తానే మంచి కథల పుస్తకాలను అందుబాటులోకి తెస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అక్కడితో ఆగిపోకుండా.. 'హనుమంతునితో సాహసయాత్ర–ఒక దీపావళి కథ' పేరుతో తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాన్ని తెచ్చారు. పుస్తకాన్ని ఆర్డర్ చేసిన చిన్నారినే ముఖ్యపాత్రగా తీసుకుని కథ నడిపిస్తారు. దీంతో హనుమంతునితో సాహసయాత్ర చేసినట్టు, రాముడికి యుద్ధంలో సహాయపడినట్టు, రావణుడి మీద గెలిచినట్టు.. కలల లోకంలో విహరించిన అనుభూతిని కలిగిస్తారు. దీంతో పిల్లలు ఆనందపడిపోతారు. మళ్లీ మళ్లీ చదువుతారు. నేస్తాలతోనూ చదివిస్తారు. అలా పుస్తకాలతో స్నేహం ఏర్పడుతుంది. అదే అనుబంధంగా మారుతుంది.

## ఆకర్షించే రంగుల్లో

పిల్లల కోసం కథలు రాయడం ఒక ఎత్తయితే, ఆ కథలకు బొమ్మలు గీయడం మరో ఎత్తు. అందులోనూ ఆ బొమ్మలు చిన్నారులను ఆకర్షించేలా రకరకాల రంగుల్లో ఉండాలి. పెద్దగా కనిపించాలి. భాష విషయానికొస్తే.. ప్రాస అదనపు ఆకర్షణ అవుతుంది. 'మా ఇద్దరు పాపలకు కథలు చెప్పేటప్పుడు ఎలా చెబితే బాగా అర్థమవుతుంది? భాష ఎలా ఉండాలి? అనే కోణంలో చాలా అధ్యయనం చేశాను' అంటారు శ్రీవిద్య. చాలా కథలకు శ్రీవిద్య భర్త వాసు కథా కథనాలను అందించారు. బొమ్మలు వేసే బాధ్యత మాత్రం ఆమే తీసుకున్నారు. పిల్లల ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని.. అందుకు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా బొమ్మలు గీయడానికి చాలా శ్రమపడాల్సి వచ్చిందంటారు శ్రీవిద్య. తాను బీటెక్ చదివి ఉండటం, అందులోనూ సాఫ్ట్‌వేర్ రంగం గురించి తెలిసి ఉండటం వల్ల.. ఆ సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్‌లో బొమ్మలు గీసేందుకు దోహదపడిందని వివరిస్తారామె.

## విదేశాల నుంచీ ఆర్డర్లు..

పిల్లలతోపాటు వారి తల్లిదండ్రుల నుంచీ ఎపిక్ బుక్స్ తొలి ప్రచురణ పట్ల సానుకూల స్పందన వచ్చింది. దీంతో మరో ఐదు పుస్తకాలను అందుబాటులోకి తెచ్చారు శ్రీవిద్య. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలతోపాటు దీపావళి, సంక్రాంతి పండుగల విశేషాలతో పుస్తకాలను ముస్తాబు చేశారు. ఈ రచనలను ప్రవాసులు మరింత ఇష్టపడుతున్నారు. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాల నుంచి ఆర్డర్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఆర్డర్ అందిన వారం రోజుల్లోనే చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అల్లు అర్జున్, సోనూసూద్, స్వప్నాదత్ కోరికోరి ఎపిక్ బుక్స్ తెప్పించుకున్నారని ఆనందంగా చెప్పారు శ్రీవిద్య. త్వరలోనే హిందీ, బెంగాలీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ వీటిని అందుబాటులోకి తేవాలన్నది ఆమె ఆలోచన.

# పెద్ద అందగత్తెలకు..







ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి... అన్నది నేటి యూత్ మాట.

పెద్ద అందగత్తెలకు..

ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి అన్నది నేటి యూత్ మాట. నగల్లోనూ అదే దారి. ఓవర్‌సైజ్డ్ లాకెట్ ఇప్పుడు ఆభరణాల అడ్డాలో కొత్తకొమ్మ. నగ ఏదైనా లాకెట్ మరీ పెద్దగా ఉండటమే వీటి ప్రత్యేకత.

అతివ అలంకారంలో అగ్రతాంబూలం ఆభరణాలదే. అందుకే అందులో ఎన్నో రకాలు, ఎన్నెన్నో డిజైన్లు. కాసులపేరు నుంచి కాలిమెట్టెల దాకా, వడ్డాణం నుంచి వేలి ఉంగరం దాకా ఎప్పటికప్పుడు కొత్తకొత్తగా ముస్తాబవుతుంటాయి. కాబట్టి డిజైనర్లు ఏ కొత్త ప్రయోగాన్నయినా ముందుగా నగలపైనే చేస్తారు. అందులోనూ మరీ ముఖ్యంగా కలకంఠి కంఠాన్ని అలంకరించే కంఠాభరణాలలో లెక్కకు మిక్కిలి వైవిధ్యాలు సృష్టిస్తుంటారు. సన్నటి గొలుసు నుంచి రాణీ హారాల దాకా ఎన్నెన్నో చిత్రాలు చెక్కుతుంటారు. ఇక, ఇప్పుడు ఇందులోనే భారీ లాకెట్లను ప్రయోగానికి ఎన్నుకున్నారు. గగనతలాన రాకెట్లలాగే ఇది కూడా మార్కెట్‌లో రివ్వున ఎగసింది. అతివ మదిలో మెరిసింది. ఇంకేం, సాదా బంగారు నగల నుంచి రాళ్ల గొలుసుల దాకా అన్నిటా ఓవర్ సైజ్డ్ లాకెట్లు కళ్లనిండుగా కనిపిస్తున్నాయి. చూడగానే కొంత ప్రత్యేకంగా, మరింత చిత్రంగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా టెంపుల్ జువెలరీలో ఇవి ఎక్కువగా తయారవుతున్నాయి. ఏ వేడుకలోనో వీటిని చూసిన దగ్గరివారు, కాస్త ఓవర్ అయిందేమో% అని అన్నా, ఉయ్ వాంట్ దట్ అతి%గా% అనేస్తున్నారు అతివలు.

# ఒకే ఒక..ఆశ





'ఎత్తు పల్లాల మధ్య సాగిపోయే జీవిత ప్రయాణంలో పైకి రావడం గొప్ప కాదు. కానీ.. బతుకు శాపగ్రస్తమై, సమాజం నుంచి వివక్ష ఎదురైన పరిస్థితుల్లోనూ పట్టుదలతో ఉన్నత స్థితికి చేరుకోవడం గొప్ప. ట్రాన్స్‌జెండర్ ఆషాడం ఆశ జీవితమే ఇందుకు ఉదాహరణ. ఒకప్పుడు యాచన చేస్తూ బతికిన తను సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని తీర్మానించుకున్నారు. ఆ సంకల్పానికి తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఆ మార్పు యాత్ర ఆశ మాటల్లోనే..

%కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ మా సొంతూరు. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కు ట్రాన్స్ జెండర్స్‌కూ వర్తిస్తుంది. కానీ, చాలామందికి మేమంటే చులకన. ఇలాంటి పరిస్థితే నాకూ ఎదురైంది. అమ్మానాన్నలకు మేం నలుగురం. నేను ట్రాన్స్‌జెండర్ అని తెలిశాక బంధువులు చిన్నచూపు చూడటం మొదలుపెట్టారు. అమ్మ, నాన్న, అక్క, సోదరులు మాత్రం నాతో మామూలుగానే ఉండేవారు. నావల్ల ఎవరికీ ఇబ్బంది కావొద్దనే ఇంటికి దూరంగా బతుకుతున్నా. ముంబై, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో కొంతకాలం భిక్షాటన చేశాను. ఆ అడుక్కున్న డబ్బులోంచే కొందరికి వాటా ఇవ్వాల్సి వచ్చేది. పోలీసులతోనూ ఇబ్బందులు ఎదురయ్యేవి. డిగ్రీ చదివిన నేను ఇంత దుర్భర జీవితం గడపాలా? అనే ప్రశ్న నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేది. దీంతో ఓ బలమైన నిర్ణయానికొచ్చాను. గౌరవప్రదంగా జీవించాలని నిర్ణయించుకున్నాను.

## గ్రాఫిక్ డిజైనింగ్ నేర్చుకున్నా..

గ్రాఫిక్ డిజైనింగ్‌లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఎవరో చెప్పారు. కానీ, మిగతావాళ్ల మధ్య నేను ఇమడగలనా? అనే భయం వెంటాడేది. అయినా, మొండి పట్టుదలతో కరీంనగర్‌లోని ఆరెంజ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు రవీందర్ సార్‌ను సంప్రదించాను. నా నిర్ణయాన్ని ఆయన ప్రోత్సహించారు. విజయవంతంగా కోర్సు పూర్తి చేశాను. ఇంట్లో నుంచే జాబ్ వర్క్ మొదలుపెట్టాను. ఫొటోగ్రఫీలోనూ ప్రావీణ్యం సాధించాను. ఆరునెలల క్రితం సొంతంగా ఫొటో స్టూడియో ఏర్పాటు చేసుకున్నాను. నా నేపథ్యం కారణంగా పెద్దగా ఆర్డర్స్ వచ్చేవి కావు. దీంతో ఆర్థికంగా ఇబ్బంది అయ్యింది. ప్రస్తుతం, 'ఇన్ఫో' అనే కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్‌లో ట్రెజరర్‌గా పనిచేస్తున్నాను. ఎల్జీబీటీ కమ్యూనిటీకి మా ఆర్గనైజేషన్ తరఫున సహకారం అందిస్తున్నా. గతంలో ఓ ఎన్జీవోలో పని చేశాను. కరోనాలో చాలామంది ట్రాన్స్‌జెండర్స్‌కు దగ్గరుండి మరీ వ్యాక్సిన్స్ ఇప్పించాను. గత ఏడాది జరిగిన ట్రాన్స్‌జెండర్స్ మేళాలో తెలంగాణ ప్రభుత్వం నన్ను 'ఉత్తమ ట్రాన్స్ జెండర్'గా ఎంపిక చేసింది.

## కొత్త మలుపు..

ఓసారి మా 'ఇన్ఫో' సంస్థ కార్యక్రమానికి కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ముఖ్య అతిథిగా వచ్చారు. నేను డిజైన్ చేసిన బ్రోచర్ చూసి ఆశ్చర్యపోయారు. ఫొటో స్టూడియో నిర్వహణలో నా ఆర్థిక ఇబ్బందులను గ్రహించి.. సఖి సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. అక్కడి నుంచి మెప్మా (మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్)కు వెళ్లాను. వాళ్లే నన్ను 'వీ హబ్'కు పరిచయం చేశారు. 'వీ హబ్' అధికారులు నాకు రాయితీ మీద రుణం ఇప్పించేందుకు ఎంతో శ్రమించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద రుణం మంజూరు చేయించడానికి.. రిజిస్ట్రేషన్, ట్రేడ్ లైసెన్స్, బ్యాంక్ అకౌంట్ వంటివన్నీ దగ్గరుండి చూసుకున్నారు.

సర్టిఫికెట్స్‌లో నా జెండర్ 'మేల్' అని ఉంటుంది. ఆధార్, గుర్తింపు కార్డుల్లో మాత్రం వేరుగా ఉండటంతో నా దరఖాస్తు తిరస్కరించారు. మళ్లీ గరిమా అగర్వాల్ మేడం చొరవ తీసుకుని.. బ్యాంక్ వారికి లేఖ రాశారు. ఇటీవలే రూ.5 లక్షల సబ్సిడీ రుణం మంజూరైంది.

ఫొటో స్టూడియోకు కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూర్చుకున్నా. తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి సమాజంలో సముచిత స్థానం కల్పించింది. చాలా సంతోషకరమైన విషయం ఇది. చివరగా ఒక్క మాట.. మన దేశంలో పురుషులతో సమానంగా మహిళలను గౌరవిస్తారు. కానీ.. మమ్మల్ని మాత్రం చిన్నచూపు చూస్తారు. ట్రాన్స్‌జెండర్లు అంటే భిక్షాటన, సెక్స్ వర్కర్స్ అనే భావన ఉంది. చేయూతనిస్తే గౌరవంగా బతికేందుకు మాలో చాలామంది సిద్ధంగా ఉన్నారు. ఈ దిశగా సమాజం చొరవ చూపాలి.

# డప్పు కళామతల్లులు!

ఈ అమ్మలు.. ఆదితాళం అంతరించిపోకుండా నడుంబిగించారు.అనాది వాయిద్య కళకు ప్రాణం పోసేందుకు గజ్జెకట్టి చిర్రె, చిటికెనతో బరిలోకి దూకారు. 'ఝుం తక్ నకనఖ్.. ఝుం తక్ నకనఖ్.., ధన్నాక్ మిన్నాక్.. ధన్నాక్ మిన్నాక్, తరిగిడ తరిగిడ.. తరిగిడితా' అంటూడప్పు వరుసలపై పట్టు సాధించారు. 'జజ్జనకరి జనారె..' శబ్దాలకు లయబద్ధంగా చిందులేస్తున్నారు. అది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక.. ఆ రోజు రాజ్‌భవన్ దేదీప్యమానంగా వెలుగుతున్నది. చుట్టూ వందలమంది.. వేదిక పక్కనే అతిథులు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలు. ఆ పక్కనే గరిడేపల్లి మండలానికి చెందిన మహిళా డప్పు బృందం. వ్యాఖ్యాతల నుంచి పిలుపు వచ్చిన వెంటనే.. వేదికమీదికి దూసుకెళ్లారు. వారు కొట్టే డప్పు దరువు.. గజ్జెకట్టి ఆడే చిందు, ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు చూసి కరతాళ ధ్వనులు మారుమోగుతున్నాయి. కాలిపాదాలు లయబద్ధంగా చప్పుడు చేస్తున్నాయి. ఆ ప్రశంసలకు ఆ కళామతల్లుల కండ్ల వెంట ఆనంద బాష్పాలు. కారణం.. 'మొగుళ్లను, పిల్లలను వదిలేసి ఈ డప్పులేంది? ఈ తిరుగుడేంది? ఆ గెంతుడేంది?', 'నువ్ కులంకాని కులంల జేరి, అట్ల డప్పు కొడుతుంటే మనోళ్లు మస్తు బాధపడుతుర్రు', 'చెక్క బజన్లు పోయినయ్.. కోలాటాలు పోయినయ్.. ఇప్పుడు డప్పుకొచ్చిందా యవ్వారం'.. ఇలాంటి ఎన్నో సూటిపోటి మాటలతో చిల్లులు పడిన గుండెలకు ఆ చప్పట్లు ఊరటనిచ్చాయి. ఆ రోజు సామాజిక మాధ్యమాలు, న్యూస్ చానెళ్ల ద్వారా ఆ కార్యక్రమాన్ని వీక్షించిన గరిడేపల్లి చుట్టుపక్కల గ్రామాల మగవారి నోళ్లు దెబ్బకు మూత పడ్డాయి. 'శెభాశ్ మనూరి పేరు నిలబెట్టారు.. డప్పు కళకు కొత్త ఊపిరులిచ్చారు' అంటూ గేలి చేసిన నోళ్లే పొగుడుతుంటే ఆ కళామతల్లులు సంబురంతో పొంగిపోయారు. అదో జీవితకాల జ్ఞాపకం.

## వాద్యకళ సారథులుగా..

వీళ్లంతా పొలం పనులు చేసుకుంటూ.. రేల పాటలు పాడుకునే సాధారణ మహిళలు. ఒకప్పుడు గరిడేపల్లి మండలంలో డప్పు కళ ఓ వెలుగు వెలిగింది. పుట్టుక నుంచి చావు వరకు ఏది జరిగినా డప్పు దరువు వినిపించాల్సిందే. అలాంటిది తోలు డప్పులు అంతరించినయ్. డప్పులు కొట్టేవారే కరువయ్యారు. నాడు వందల సంఖ్యలో ఉన్న డప్పు కళాకారులు నేడు పదుల సంఖ్యలోకి వచ్చారు. పొలం పనుల సమయంలో అంతరించిపోతున్న ఈ కళ గురించి చర్చించేవాళ్లు.

సేద్యం పనులకు ముఠాలు కట్టినవారే.. డప్పు కళను బతికించుకునేందుకు కూడా బృందాలుగా ఏర్పడే ఆలోచన చేశారు. ఉన్న ఊరి నుంచి పొరు గూరికి పొలం పనులకు వెళ్లినప్పుడు కూడా ఇదే చర్చ. ఆ చర్చల్లో భాగమైన పొరుగూరి స్త్రీలు కూడా డప్పు బృందాలుగా ఏర్పడాలని నిర్ణయించారు. డప్పు నేర్పే గురువుల కోసం వెతుకుతున్న క్రమంలో గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీశ్ తారసపడ్డారు. అంతరించిపోతున్న కళను బతికించు కోవాలని తపిస్తున్న సతీశ్‌కు.. నిండైన ఉత్సాహంతో ఉన్న మహిళల నుంచి పిలుపురావడంతో ఉచితంగానే డప్పు కళ నేర్పేందుకు ఒప్పుకొన్నారు.

ఉదయం కూలి.. రాత్రి విద్య ఈ మహిళలంతా ఉదయం కూలిపనులకు వెళ్లి.. రాత్రిపూట డప్పు నేర్చుకునేవారు. పీటలు, చెక్కలపై మొదలైన ప్రస్థానం.. నేడు రాజ్‌భవన్, రవీంద్రభారతి వేదికలపై ప్రదర్శించే స్థాయికి చేరింది. తమ భర్తల సహకారంతో విద్య నేర్పే గురువుకు వంతులవారీగా భోజనం ఏర్పాట్లు చేసేవారు. చెమ టోడ్చిన కష్టం నుంచి మిగిలిన సొమ్మును గురుదక్షిణగా ఇచ్చేవారు. ఒక ఊరితో మొదలైన ఈ డప్పు కళ ప్రస్థానం.. క్రమంగా చుట్టుపక్కల గ్రామాలకూ పాకింది. కులాలకు అతీతంగా మహిళలు డప్పు కళను నేర్చుకునేందుకు ముందుకొచ్చారు. ఒక్కో గ్రామం నుంచి సుమారు 20 మంది వరకు మహిళలు డప్పు విద్యను నేర్చుకున్నారు. రాత్రి నేర్చుకున్న విద్యను.. వరుసలను ఉదయం పనుల్లో వల్లెవేసేవారు. క్యారేజీలపై దరువులు ప్రాక్టీస్ చేసేవారు.

## 8 గ్రామాల నుంచి..

డప్పు కళను ఇప్పటివరకు పురుషులే అభ్యసించారు. అయితే, అంతరించిపోతున్న కళను బతికించుకునేందుకు, దేశవ్యాప్తంగా ప్రచారం



కల్పించేందుకు డప్పు గురువు సతీశ్ తొలి సారిగా పురుషులకు దీటుగా మహిళా డప్పు బృందాన్ని తయారుచేశారు. వీరిలో కోలాటాలు నేర్చుకునే మహిళలు సైతం, కుల మతాలకు అతీతంగా జతకలవడంతో అనతి కాలంలోనే గరిడేపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల నుంచి సుమారు 200 మంది మహిళా డప్పు వాయిద్యకారులు సిద్ధమయ్యారు. ప్రత్యేక బృందంగానూ ఏర్పడ్డారు.

హైదరాబాద్‌లోని ప్రముఖ డప్పు ఆర్టిస్టు అందె భాస్కర్ వీరికి ప్రోత్సాహం అందిస్తుండటంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ.. రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రోత్సహిస్తున్నారు. ఆ గౌరవానికి, గుర్తింపునకు మురిసిపోయి.. స్వయంగా భర్తలే డబ్బులిచ్చి ప్రోగ్రాములకు పంపుతున్న సంఘటనలూ ఉన్నాయి. సమయానికి తిన్నా.. తినకపోయినా కళను బతికించాలనే ఆశయం నరనరాన కనిపిస్తున్నదా నారీమణులలో! ఆ తపనే డప్పు కళకు పట్టం కట్టేలా చేసింది.

## సాంస్కృతిక సారథి ద్వారా గుర్తిస్తే మేలు

సమాచారానికి, సంబురానికి ప్రతీక డప్పు. దరువు చెవినపడితే.. కాళ్లు తాళం వేస్తాయి. అప్రయత్నంగా ఒళ్లు పరవశిస్తుంది. కొందరికి శిగమొస్తుంది. అంత గొప్పకళ మాకు అబ్బింది. కళను బతికించాలన్న మా పట్టుదలే అందుకు కారణం. మా కంఠంలో ఊపిరున్నంత వరకు డప్పు కళను బతికిస్తాం. మా పిల్లలకు కూడా నేర్పి, బాల దళాలను తయారుచేస్తున్నాం. అయితే, మాకు ప్రభుత్వం తరఫున మరింత ప్రోత్సాహం ఉంటే మంచిగుంటది. సాంస్కృతిక సారథి నుంచి కొలువులిప్పిస్తే ఎంతో మేలు జేసినోళ్లు అవుతరు. మా బిడ్డలకు కూడా ధోకా ఉండదు. సీఎం సారు దృష్టిపెడ్తరని ఆశ.

–అమరవరపు సంతోష, పరెడ్డిగూడెం గ్రామం, సూర్యాపేట జిల్లా

# లక్నోపై చెన్నై విజయం











లక్నో: ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ వరుస ఓటములకు ఫుల్‌స్టాప్ పడింది. ప్లేఆఫ్స్ రేసులో నిలువాలంటే తప్పక గెలువాల్సిన మ్యాచ్‌లో సత్తాచాటింది. సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో చెన్నై 5 వికెట్ల తేడాతో లక్నో సూపర్‌జెయింట్స్‌పై విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 167 పరుగుల లక్ష్యాన్ని చెన్నై 5 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లలో 168 స్కోరు చేసింది. శివమ్ దూబే(37 బంతుల్లో 43 నాటౌట్, 3 ఫోర్లు, 2సిక్సులు), ధోనీ(11బంతుల్లో 26 నాటౌట్, 4ఫోర్లు, సిక్స్) జట్టు విజయంలో కీలకమయ్యారు.బిష్ణోయ్ (2/18) రెండు వికెట్లు తీశాడు. తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన లక్నో.. 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 166 పరుగులకే పరిమితమైంది. రిషభ్ పంత్ (49 బంతుల్లో 63, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) ఈ సీజన్‌తో తొలి అర్ధ సెంచరీతో రాణించగా మిచెల్ మార్ష్ (30) ఫర్వాలేదనిపించాడు. చెన్నై బౌలర్లలో జడేజా (2/24), పతిరాన (2/45) తలా రెండు వికెట్లు తీశారు. వికెట్లు పడకపోయినా నూర్ అహ్మద్.. 4 ఓవర్లలో 13 పరుగులే ఇచ్చి లక్నోను కట్టడి చేశాడు.

చెన్నై పడుతూ లేస్తూ:

స్వల్ప ఛేదనలో లక్నో మాదిరిగానే చెన్నై కూడా తడబడింది. సీఎస్‌కేకు తొలి మ్యాచ్ ఆడిన ఆంధ్ర కుర్రాడు షేక్ రషీద్ (19 బంతుల్లో 27, 6 ఫోర్లు) సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. రచిన్‌తో కలిసి అతడు తొలి వికెట్‌కు 4.5 ఓవర్లలోనే 52 పరుగులు జతచేశాడు. ఈ సీజన్ పవర్ ప్లేలో ఫిఫ్టీ ప్లస్ స్కోరు చేయడం చెన్నైకి ఇది రెండోసారి మాత్రమే. అయితే అవేశ్ ఖాన్ రాకతో చెన్నై వికెట్ల పతనం మొదలైంది.

అతడి 5వ ఓవర్లో రషీద్.. పూరన్‌కు క్యాచ్ ఇవ్వడంతో చెన్నై ఇన్నింగ్స్ తడబడింది. క్రీజులో కుదురుకున్న రచిన్.. మార్క్‌రమ్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. బిష్ణోయ్ రంగప్రవేశంతో సీఎస్‌కే కష్టాలు రెట్టింపయ్యాయి. బిష్ణోయ్ 13వ ఓవర్‌లో జడేజా(7) పెవిలియన్ చేరగా, ఓవర్ తేడాతో దిగ్వేశ్ బౌలింగ్‌లో విజయ్ శంకర్(9) పెవిలియన్ చేరాడు. దీంతో 111 పరుగులకే చెన్నై 5 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో శివమ్ దూబే, కెప్టెన్ ధోనీ..లక్నో బౌలర్లకు ఎదురొడ్డి నిలుస్తూ చెన్నైకి కీలక విజయాన్ని అందించారు.

పంత్ ఆడినా..

స్పిన్నర్లకు సహకరించే ఏకనా పిచ్‌పై లక్నో ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. టాపార్డర్ వైఫల్యంతో ఆ జట్టు ఈ సీజన్‌లో అత్యల్ప స్కోరు నమోదు చేసింది. బంతి దొరికితే స్టాండ్స్‌లోకి పంపిస్తూ పవర్ ప్లేలో వీరవిహారం చేసే బ్యాటింగ్ ద్వయం మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ (9 బంతుల్లో 8) సైతం చెన్నై బౌలర్ల ధాటికి నిలువలేకపోయారు. మొదటి ఓవర్‌లోనే ఖలీల్ (1/38).. మార్క్‌రమ్‌ను ఔట్ చేసి చెన్నైకి తొలి బ్రేక్‌నిచ్చాడు. భీకర ఫామ్‌లో ఉన్న పూరన్‌ను అన్షుల్.. 4వ ఓవర్లో వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. తొలి 6 ఓవర్లలో లక్నో స్కోరు 42/2 మాత్రమే. పూరన్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పంత్.. ఓవర్టన్ బౌలింగ్‌లో సిక్సర్‌తో జట్టు స్కోరును 50 పరుగుల మార్కును దాటించాడు.

క్రీజులో నిలదొక్కుకునేందుకు తంటాలు పడ్డ మార్ష్‌ను.. 10వ ఓవర్లో జడ్డూ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఓ బౌండరీ, రెండు సిక్సర్లతో ధాటిగా ఆడిన బదోని (22).. జడేజా బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడేందుకు యత్నించగా ధోనీ స్టంపౌట్‌తో అతడి ఇన్నింగ్స్ ముగిసింది. స్పిన్నర్ల రాకతో లక్నోకు పరుగుల రాక మందగించింది. ముఖ్యంగా నూర్ అహ్మద్ బౌలింగ్‌లో పంత్ తంటాలు పడ్డాడు. 39 బంతుల్లో 40 పరుగులు చేసిన పంత్.. ఆ తర్వాత పతిరాన బౌలింగ్‌లో గేర్ మార్చి 2 సిక్సర్లు బాది ఈ సీజన్‌లో తొలి అర్ధ శతకాన్ని నమోదుచేశాడు. ఆఖర్లో సమద్ (20) రెండు భారీ సిక్సర్లు కొట్టాడు. పతిరాన వేసిన ఆఖరి ఓవర్లో మూడు వికెట్లు పడటంతో లక్నో తక్కువ స్కోరుకే పరిమితమైంది.

1 .ఐపీఎల్‌లో అత్యధిక(201) ఔట్లలో భాగమైనవారిలో చెన్నై వికెట్‌కీపర్ ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. కార్తీక్(182), డివిలీర్స్(126), ఉతప్ప(124) ఆ తర్వాత ఉన్నారు.

సంక్షిప్త స్కోర్లు

లక్నో: 20 ఓవర్లలో 166/7 (పంత్ 63, మార్ష్ 30, జడేజా 2/24, పతిరాన 2/45)

చెన్నై: 19.3 ఓవర్లలో 168/5(దూబే 43 నాటౌట్, రవీంద్ర 37, బిష్ణోయ్ 2/18, దిగ్వేశ్ 1/23)

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 6 | 4 | 2 | 8 | 1.08 |
| ఢిల్లీ | 5 | 4 | 1 | 8 | 0.89 |
| బెంగళూరు | 6 | 4 | 2 | 8 | 0.67 |
| లక్నో | 7 | 4 | 3 | 8 | 0.08 |
| కోల్‌కతా | 6 | 3 | 3 | 6 | 0.80 |
| కోల్‌కతా | 6 | 3 | 3 | 6 | 0.80 |
| పంజాబ్ | 5 | 3 | 2 | 6 | 0.06 |
| ముంబై | 6 | 2 | 4 | 4 | 0.10 |
| రాజస్థాన్ | 6 | 2 | 4 | 4 | -0.83 |
| హైదరాబాద్ | 6 | 2 | 4 | 4 | -1.24 |
| చెన్నై | 7 | 2 | 5 | 4 | -1.27 |

# అమ్మలకూ పరీక్షే!



ఇది పరీక్షల సమయం. పరీక్షా సమయం. తెచ్చుకునే మార్కులు, సాధించే ర్యాంకులు.. తర్వాత సంగతి. అన్నిటికంటే ముందు పిల్లలు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి. అందుకు సరిపడా మద్దతు, అనువైన వాతావరణం కన్నతల్లే అందించాలి. ఇది పరీక్షల సమయం. పరీక్షా సమయం. తెచ్చుకునే మార్కులు, సాధించే ర్యాంకులు.. తర్వాత సంగతి. అన్నిటికంటే ముందు పిల్లలు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి. అందుకు సరిపడా మద్దతు, అనువైన వాతావరణం కన్నతల్లే అందించాలి.పోషకాలతోనే శరీరానికి బలం వస్తుంది. జలుబు, దగ్గు తదితర రుగ్మతలు ఇబ్బంది పెట్టవు. కాబట్టి, ఆరోగ్యకరమైన ఆహారాన్నే వడ్డించండి. తెల్లవారితే పరీక్ష అనగా.. పిల్లలు రాత్రంతా మేల్కొని చదువుకోవాలని ఆశించడం దురాశే. ఇది మంచి పద్ధతి కాదు. మెదడు అలసి పోతుంది. జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. కనీసం ఏడుగంటల నిద్ర లభించేలా చూడండి. కాఫీ,టీ ఎక్కువగా ఇవ్వకండి. అలా అని పూర్తిగా నిషేధించకండి.

గంటలకొద్దీ చదవకుండా.. మధ్యలో బ్రేక్ తీసుకునేలా ప్రోత్సహించండి. ఆ వ్యవధిలో తినడానికి ఏమైనా పెట్టండి. ప్రతి పరీక్ష తర్వాతా పోస్ట్‌మార్టమ్ అవసరం లేదు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం నింపండి. స్నేహితుల్లా వ్యవహరించండి. ఫలితాల గురించి ఆలోచించి బుర్ర పాడుచేసుకోకుండా.. తమవంతు ప్రయత్నం చేయమని సలహా ఇవ్వండి. వాళ్లతోపాటు మీరూ మేల్కొని ఉండాలనుకోవడం పిచ్చితనమే. మీరు ఆరోగ్యంగా ఉంటేనే.. పిల్లల పనులు సజావుగా సాగుతాయి. ఈ సమయంలో వాళ్లకు క్రమశిక్షణ, పరిశుభ్రత, సమయ పాలన.. వగైరా పాఠాలు బుర్రకెక్కించే ప్రయత్నం వద్దే వద్దు. గతంలో ఎలా ఉన్నారో ఇప్పుడూ అలానే ఉండనివ్వండి. మంచినీళ్లు అందుబాటులో ఉంచండి. తరచూ జావ, మజ్జిగ, పళ్లరసాలు ఇస్తూ ఉండండి. వేసవిలో హైడ్రేషన్ చాలా ముఖ్యం. ఆకలి లేకపోవడం, అతినిద్ర, నిద్రలేమి, నెగెటివ్ వ్యాఖ్యానాలు.. డిప్రెషన్ సంకేతాలు కావచ్చు. గమనిస్తూ ఉండండి.

# సినిమాలతోనే.. ఫ్యాషన్ ట్రెండింగ్!



నీతా లుల్లా.. ఫ్యాషన్ ప్రపంచంలో పరిచయం అవసరం లేని పేరు. సృజనకు పెట్టింది పేరు. మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం తర్వాత కూడా ఓ యువ డిజైనర్‌లా కొత్తదనం కోసం తపిస్తారామె. నీతా లుల్లా.. ఫ్యాషన్ ప్రపంచంలో పరిచయం అవసరం లేని పేరు. సృజనకు పెట్టింది పేరు. మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం తర్వాత కూడా ఓ యువ డిజైనర్‌లా కొత్తదనం కోసం తపిస్తారామె. కాబట్టే, 'జోధా అక్బర్' నుంచి 'చంద్రముఖి-2' వరకు అనేక సినిమా అవకాశాలు కోరి వచ్చాయి. జయలలిత బయోపిక్‌కూ పనిచేశారు. సమంత కథానాయికగా విడుదలకు సిద్ధం అవుతున్న 'శాకుంతలం' చిత్రానికి కూడా తనే కాస్ట్యూమ్ డిజైనర్. నీతా లుల్లా ప్రతి మాటా ఆమె మనసుకు అద్దం పట్టేదే.

ప్రతి ప్రయత్నం కొత్తగా ఉండాలి. గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధించాలి. అప్పుడే పరిశ్రమలో మనకంటూ ఓ ముద్ర ఏర్పడుతుంది. ఇప్పటివరకూ నాలుగువందల చిత్రాలకు కాస్ట్యూమ్స్ అందించడం వెనుక.. సృజన మాత్రమే కాదు, అంతకు మించిన తపన ఉంది.

ప్రతిరోజూ ఓ కొత్త విషయం నేర్చుకోవాలి. కానీ అదంత సులభం కాదు. అందులోనూ కెరీర్‌లో ఓ దశకు చేరుకున్న తర్వాత మన బుర్రను అహం కమ్మేస్తుంది. దీంతో ఆలోచనల ద్వారాలు మూసుకుపోతాయి. 'శాకుంతలం' ఓ పీరియాడికల్ సినిమా. కథానాయిక కోసం రసాయనాల జాడలేని సేంద్రియ వస్త్రాలనే ఎంచుకున్నాం. జర్దోసి, హ్యాండ్ ఎంబ్రాయిడరీకి ప్రాధాన్యం ఇచ్చాం. కావ్యనాయిక శకుంతల ఇలానే

ఉండేదేమో.. అన్నంత సహజంగా సమంతను ముస్తాబు చేశాం.

కొత్త తరానికి నా సలహా ఒకటే. మీరు ప్రేమించే వృత్తినే ఎంచుకోండి. అదే ప్రపంచమని అనుకోండి. ఎత్తుపల్లాలు సహజం. నా విషయంలో.. నేను మాత్రమే చేయగలను అనుకున్న పనులు మాత్రమే తీసుకుంటాను. మిగతా బాధ్యతలను అందులో నైపుణ్యం ఉన్నవారికి అప్పగిస్తాను.

ఇదే నా విజయ రహస్యం కూడా.

సినిమాల విషయానికొస్తే.. 'చంద్రముఖి-2' పనులు వేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ హీరోగా ఓ చిత్రానికి కాస్ట్యూమ్స్ అందిస్తున్నా. ఫ్యాషన్‌ను సినిమాలు చాలా ప్రభావితం చేస్తున్నాయి. ఫలానా హీరోయిన్ ధరించిన డ్రెస్ అంటే చాలు.. క్షణాల్లో ట్రెండింగ్ అవుతుంది.

# కండల కీర్తి





ఆరోగ్యం కోసం, ఫిట్‌నెస్ కోసం జిమ్‌లో చేరిందా అమ్మాయి.సరదాగా కసరత్తులు చేస్తుందేమో అనుకున్నారు.అక్కడితో ఆగకుండా 'మిస్ ఫిజిక్ ఆఫ్ తెలంగాణ' టైటిల్ గెలుచుకుంది. మహిళా బాడీ బిల్డర్‌గా సత్తా చాటుకున్నది. అందరిలా ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని, విజయం సాధించాలనుకుని ఉంటే.. ఆమె మిగిలిన ఆడపిల్లల్లో ఒకరిగా మిగిలిపోయేది. కానీ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనుకుంది. రోల్ మోడల్ కావాలనుకుంది. అందుకే, ఏ అమ్మాయీ తీసుకోని నిర్ణయం తీసుకుంది. బాడీ బిల్డింగ్ మీద ఆసక్తి పెంచుకుంది. ఇదే విషయాన్ని ఇంట్లో చెప్పింది. 'అబ్బాయిల్లా కండలు పెంచుతావా? వద్దు' అంటూ అడ్డు చెప్పారు. కీర్తి తండ్రి పోలీస్ ఆఫీసర్. ఇంట్లో అందరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే. అటువైపు ప్రయత్నాలు చేయమని సూచించారు. కానీ, కీర్తి వినలేదు. అప్పటికే తను ఫిక్స్ అయిపోయింది. కాస్మటాలజీ కోర్సు చేసినా అందులో ఎక్కువరోజులు కొనసాగలేదు. కొంతకాలం ఖాళీగానే ఉంది. ఆ సమయంలో బరువు పెరుగుతున్న ఛాయలు కనిపించడంతో.. వెంటనే జిమ్‌లో చేరాలనుకుంది.

**మిస్ ఫిజిక్ తెలంగాణ**

హైదరాబాద్‌లో ఓ మంచి జిమ్‌ను ఎంచుకునే క్రమంలో.. చాలా ప్రయత్నాలే చేసింది. ఆధునిక ఎక్విప్‌మెంట్, ఎయిర్ కండిషన్డ్ వాతావరణం.. అన్నీ బాగానే ఉన్నా ఒకటే సమస్య. ఎక్కడ చూసినా మగ ట్రైనర్లే కనిపించేవారు. 'ఆడవాళ్లు ఎందుకు లేరు? ఆ బాధ్యత నేను ఎందుకు తీసుకోకూడదు?' అనిపించింది. తక్షణం ఆ ఆలోచనను అమలు చేసింది. అలా అని, తనేం ఏక్‌దమ్ ఫిట్ రకం కాదు. సాధారణంగానే ఉంటుంది. ట్రైనర్ కావాలంటే ముందు తాను ఫిట్‌గా ఉండాలి కదా! అందుకే, కష్టపడి కసరత్తులు చేసింది. ఆహార విధానం మార్చుకుంది. అబ్బాయిలకు తొందరగా కండలు వచ్చేస్తాయి. అమ్మాయిలకు అలా కాదు. ఎంతో కష్టపడాలి. కండలు తిరిగిన దేహం కోసం కీర్తి రెండేండ్లపాటు కఠోరమైన సాధన చేసింది. తన మీద తనకు నమ్మకం పెరిగాక.. పోటీలకు వెళ్లసాగింది. తొలి విజయంగా.. హైదరాబాద్‌లో జరిగిన వుమెన్ బాడీ బిల్డర్ ఛాంపియన్‌షిప్‌లో 'మిస్ ఫిజిక్ ఆఫ్ తెలంగాణ' టైటిల్ గెలుచుకుంది. రాటుదేలుతున్న కీర్తి శరీరాకృతిని చూసి ఇంట్లోవాళ్లు కంగారుపడ్డారు. ఇలా అయితే ఎవరూ పెండ్లి చేసుకోరని వారించారు. 'ఇంట్లో ఇద్దరం అమ్మాయిలమే కదా.. నన్ను మీ కొడుకు అనుకోండి' అని సర్దిచెప్పింది. అప్పటినుంచి ఎవరూ అడ్డు చెప్పలేదు. రోజూ రెండు పూటలా జిమ్ చేసి కండలు పెంచింది. ఆ సమయంలో తనకు ఇష్టమైన రుచులను వదిలేసింది. స్టీమ్డ్ ఫుడ్, బాయిల్డ్ చికెన్, సాల్మన్ ఫిష్, ఎగ్‌వైట్ డైట్‌లో భాగం చేసుకుంది. దాంతోపాటే జిమ్ ట్రైనర్‌గా కొనసాగింది. వివిధ పోటీల్లో పాల్గొన్నది. జాతీయ స్థాయిలో పతకాలు గెలుచుకున్నది. అంతర్జాతీయంగా తెలంగాణ పేరు నిలబెట్టేందుకు తన వంతు కృషి చేస్తానని చెబుతున్నది కండలరాణి కీర్తి.

కండల రాణి అనిపించుకోవడం ఏ అమ్మాయికైనా కష్టమే. అందుకు శ్రమపడాలి. పోటీలు ఉన్నప్పుడు మరిన్ని వర్కవుట్స్ చేయాలి. ఆహారం విషయంలో కఠినంగా ఉండాలి. కొన్నిసార్లు ఇట్టే అలసట వచ్చేస్తుంది. అవన్నీ తట్టుకొని నిలబడటం మామూలు విషయం కాదు. అందులోనూ, బాడీ బిల్డింగ్ రంగంలో అమ్మాయిలు తక్కువ. గతంలో నేను కూడా అందరు అమ్మాయిల్లానే ఉండేదాన్ని. చిన్నచిన్న విషయాలకే భయపడేదాన్ని. ఇప్పుడు అలా కాదు. చాలా స్ట్రాంగ్ అయ్యాను. రెగ్యులర్ వర్కవుట్స్, బాడీ బిల్డింగ్ నాలో ధైర్యాన్ని పెంచాయి.

# జీన్స్‌తో జువెలరీ!



చిరిగిందైనా సరే జీన్సు ఫ్యాషనే. ఇక, ఇప్పుడు కాస్త పాతబడ్డా ఫ్యాషన్ ఐకానే అంటున్నారు నయా డిజైనర్లు. జీన్స్‌ను పునర్వినియోగించి ట్రెండీ నగలను రూపొందిస్తున్నారు.

చిరిగిందైనా సరే జీన్సు ఫ్యాషనే. ఇక, ఇప్పుడు కాస్త పాతబడ్డా

ఫ్యాషన్ ఐకానే అంటున్నారు నయా డిజైనర్లు. జీన్స్‌ను పునర్వినియోగించి ట్రెండీ నగలను రూపొందిస్తున్నారు. అప్‌సైకిల్డ్, రీసైకిల్డ్ డెనిమ్ జువెలరీ పేరిట వస్తున్న ఇవి కాలేజీ పిల్లల్ని కట్టిపడేస్తున్నాయి. జీన్స్‌తో ఏం చేసినా మాకు నచ్చేస్తుందంతే%ాా% అనేలా కనికట్టు చేస్తున్నాయి. నగలంటే బంగారు నగలే అనుకునే రోజులు ఎప్పుడో పోయాయి. గిల్టు సొమ్ములైనా స్వర్ణాన్ని పోలినవే పెట్టుకోవాలనే నిబంధనా లేదు. మనసుకు నచ్చాలి, డ్రెస్సుకు నప్పాలి.. బస్.. ఇంకేం అక్కర్లేదు. 'అలా ఏమన్నా ఉంటే చూపించండి బ్రో.. మాకు మరీ వెతికేందుకు టైం లేదు'.. అనేస్తున్నారు ఇప్పటి అమ్మాయిలు. అచ్చం అవే ఫీచర్లతో తయారవుతున్నాయి అందమైన డెనిమ్ నగలు. జీన్స్‌లోని ఫ్యాషన్ లుక్, ఆభరణాల్లోని నాజూకు సోకు%ాా% రెండూ ఇందులో ఉన్నాయి. మనం వాడిపడేసిన జీన్స్ చెత్త కుప్పల్లో పేరుకుపోకుండా.. కళాత్మకంగా కత్తిరించి అందాల నగలు తయారు చేస్తున్నారు. అంతేకాదు, ఫ్యాక్టరీ కటింగుల్లో మిగిలి పోయిన వస్త్రాలనూ ఉపయోగిస్తున్నారు.

కావాలనుకున్న నగను బట్టి జీన్స్‌ను కత్తిరించి అద్దాలు, పూసలు, రాళ్లు జోడిస్తున్నారు. అలా డెనిమ్ నగల్లో నెక్లెస్‌లు, గొలుసులు, చెవిపోగులు, బ్రేస్‌లెట్లు.. ఇలా బోలెడు రకాలు రూపొందిస్తున్నారు. అంతేకాదు గవ్వలు పేర్చి, కుందన్లు అమర్చి, అచ్చంగా డెనిమ్ వస్త్రంతోనే పువ్వుల్ని తీర్చిదిద్ది.. ఎన్నో మోడళ్లను తీసుకొస్తున్నారు. ఫ్యాషన్ దుస్తుల మీదికి ఇవి బాగుంటాయి. అందం విషయంలో రాజీలేకుండా, మాజీ జీన్స్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ ఆభరణాలను చూసిన ఎవరైనా వాహ్ జీ%ాా% అనాల్సిందే! పార్టీకో, ఫంక్షన్‌కో సింగారించుకుని వెళ్లాల్సిందే.

## ప్రధాని మోదీ మాటలతోనే స్ఫూర్తి..80,000 కిలోమీటర్ల

## ఒంటరి బైక్ ప్రయాణం చేసి రికార్డుకెక్కిన రమాబాయి వినూత్న ప్రయత్నం..!

దేశాలు దాటేయాలని స్వేచ్ఛగా ఏ అడ్డూ లేకుండా ప్రపంచాన్ని చుట్టిరావాలనే ఆలోచన ప్రతి స్త్రీకి ఉంటుంది. ఇది ఓ కల మాత్రమే. మామూలుగా కనే కల. దానిని ఆచరణలో పెట్టలేనివారే చాలామంది. అయితే ఈ మాటను నిజం చేసేసింది మన రమాబాయి లత్ పటే. సాంప్రదాయ చీరకట్టులో బైక్ మీద దాదాపు 12 20 సభ్య దేశాలు, 30 అదనపు దేశాలు తిరిగేసి, మరిన్ని ప్రయాణించడానికి తన సోలో బైక్ రైడ్ మిషన్‌లో సిద్ధంగా ఉంది. అందుకే రమాబాయిని భారత్ కీ భేటీ అని ముద్దుగా పిలుస్తారు పూణే జనాలు. ఇంతకీ తన గురించి చెప్పుకోవసి వస్తే.. పూణేకు చెందిన రమాబాయి లత్‌పటే అనే మహిళ, ఇతర స్త్రీల మాదిరిగానే భూగోళాన్ని చుట్టి రావాలని చాలా ఉత్సుకతతో ఉంది, అయితే ఆమెలోని మరేదో ప్రత్యేకత ఆమెను మహిళలందరి కంటే వేరుగా ఉంచింది. లత్‌పటే మహారాష్ట్ర నవరీ చీరను ధరించి ప్రపంచవ్యాప్తంగా ఒంటరిగా బైక్‌పై ప్రయాణించే అద్భుతమైన సాహసాన్ని చేస్తుంది. ఇంతకీ దీనికంతకూ ప్రేరణగా నిలిచింది ఎవరో తెలుసా.. మన ప్రధాని మోదీనేనట. ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనలు తనను ప్రేరేపించాయని రమాబాయి చెప్పుకొచ్చింది. జీ20 సదస్సులో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యల ప్రభావంతోనే భారత్‌లో మహిళలు అసాధారణ ప్రగతి సాధిస్తున్నారని రమాబాయి చెప్పింది.

రమాబాయి ఒక వ్యాపారవేత్త, పైలట్ గాలిలో తన అనుభవం, మ్యాప్‌ను చదవగల సామర్థ్యం ఇవన్నీ తనకు చెడు వాతావరణాన్ని తప్పుకుని మార్గాన్ని సుగమం చేసుకోవడం నేర్పింది. రమాబాయి ఈ ప్రయత్నాన్ని ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవమైన 8 మార్చి 2023న తన సోలో బైక్ రైడ్ టూర్‌ను ప్రారంభించింది. ఆమె ముంబై నుంచి ఢిల్లీకి వెళ్లి ఆ తర్వాత బైక్‌ను ఆస్ట్రేలియాకు ప్రయాణం కట్టనుంది.





పెర్త్, సిడ్నీ మధ్య దాదాపు 1,600 కిలోమీటర్ల ప్రయాణం కష్టతరమైన భాగం. ఈ 1,600 కి.మీ ప్రాంతంలో సరైన మానవ నివాసాలు లేవు అలాంటి చోట కూడా రమా ప్రయాణించనుంది. అక్కడ సెల్‌ఫోన్ కనెక్టివిటీ లేదు. రమాబాయి ఈ యాత్రలో ఒంటరిగా ప్రయాణిస్తుంది. ఎక్కడన్నా విశ్రాంతి తీసుకోవాలనిపి ంచినపుడు మాత్రం అడవిలో ఆగి తనంతట తానుగా డేరాలో గడపాల్సి వస్తుంది. దాదాపు ఈ ప్రయాణం ఒక సంవత్సరం కాలం ఉంటుంది.ఒక సంవత్సరం పాటు 80,000 కిలోమీటర్లు నడుపుతుంది. రమాబాయి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫ్రాన్స్, న్యూయార్క్, మొరాకో, దుబాయ్ చుట్టి వస్తుంది.ఖర్చుతో కూడుకున్న పనే.తన 365 రోజుల సోలో బైక్ రైడ్ ఖరీదు బహుశా కోటి కంటే ఎక్కువగా ఉండబోతోందట. దీనికి గాను రామాబాయి తన %ాఖఎ% , బంగారు ఆభరణాలను విక్రయించడంతో పాటు, తన డబ్బు మొత్తాన్ని ఖర్చు చేసింది. అయితే ఇక్కడ మొత్తం ఖర్చు తను భరించలేదు కనుక రమాబాయి ఒక వ్యక్తి నుంచి రూ. 1 కోసం క్రౌడ్ ఫండింగ్ అభ్యర్థన చేసింది. దీని గురించి ఆమె రెండు కార్పొరేట్ సంఘాలను, ఎన్నికైన అధికారులను సంప్రదించింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, రాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ రమాబాయి తన అద్భుతమైన సోలో బైక్ రైడ్‌ని మెచ్చుకున్నారు. ఆమె టైటానిక్ ప్రయత్నానికి మద్దతుగా ఒక్కొక్కరు ఆమెకు ఒక రూపాయి ఇచ్చారు. మరి మనం కూడా రమాబాయి చేస్తున్న ప్రయత్నం విజయం సాధించాలని, ఈ ధైర్యవంతురాలు విజయంతో తిరిగి రావాలని కోరుకుందాం.

# ఉద్యమంలా..ఉద్యోగం!

ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది.

ఒక జీవన్మృతుడి అవయవదానం.. అంధుడికి చూపునిస్తుంది. హృద్రోగికి గుండె స్పందన ప్రసాదిస్తుంది. కాలేయ వ్యాధిగ్రస్థుడికి సంజీవని అవుతుంది. మూత్రపిండ రోగికి అండగా నిలుస్తుంది. కొన్ని కుటుంబాలు వీధిన పడకుండా కాపాడుతుంది. తెలంగాణలో ఆ మహాదాన మహోద్యమ సారథి, 'జీవన్‌దాన్' ఇన్‌చార్జి.. ప్రొఫెసర్ జి.స్వర్ణలత. ఆమె నేతృత్వంలో ఆ ప్రాజెక్ట్ దేశానికే పాఠాలు నేర్పుతున్నది. ఎందుకంటే, గత ఏడాది దేశవ్యాప్తంగా ఇరవైనాలుగు శాతం అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు మన దగ్గరే జరిగాయి. 'ఈ మార్పు ఏ ఒక్కరితోనో సాధ్యం కాలేదు, సమష్టి కృషి ఫలితం'

**అంటున్నారు స్వర్ణలత..**

జీవన్‌దాన్ బాధ్యతలు స్వీకరించే సమయానికి నా వయసు ముప్పై. నెఫ్రాలజీ డిపార్ట్ మెంట్‌లో పదేండ్ల నుంచీ పనిచేస్తున్నా. నిమ్స్‌లో నా కంటే సీనియర్లు చాలామందే ఉన్నా.. నన్నే ఎందుకు ఎంపిక చేశారో అర్థం కాలేదు. కానీ ఆనందంగా అనిపించింది. నేను చిన్నప్పటి నుంచీ చాలా చురుకు. నాన్న మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్‌లో పనిచేసేవారు. మమ్మల్ని క్రమశిక్షణతో పెంచారు. ఆయనకు రెండేండ్లకు ఒకసారి బదిలీ అయ్యేది. అలా తరచూ స్కూల్ మారేదాన్ని. ఎక్కడున్నా తెల్లవారుజామునే నిద్రలేచేవాళ్లం. కంటోన్మెంట్ ఏరియాలో వాకింగ్ వెళ్లేవాళ్లం.

ట్రైనీ సైనికులతో కలిసి వ్యాయామం చేసేవాళ్లం. అందులోనూ కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతోపాటు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కువగా జరిగేవి. నాకు గణితం అంటే ఇష్టం. కానీ, ఇంట్లో ఒకరు డాక్టర్ కావాలని నాన్న కోరిక. ఆయన మాట కాదనలేక.. నా ఇష్టాన్ని వదులుకోలేక మధ్యేమార్గంగా ఎంబైపీసీ తీసుకున్నాను. తిరుపతి కేంద్రీయ విద్యాలయలో ఆడుతూ పాడుతూ చదివాను. అయినా, ఎంసెట్‌లో 213వ ర్యాంక్ సాధించాను. మెడిసిన్ తర్వాత నిమ్స్‌లో ఉద్యోగం వచ్చింది. శ్రీనగర్ నుంచి వైజాగ్ వరకు సాగిన నా ప్రయాణం చివరికి హైదరాబాద్‌లో స్థిరపడింది.

**రిస్క్ మేనేజ్‌మెంట్**

అవయవదానం సాధారణ చికిత్సలకు భిన్నమైంది. రిస్క్‌తో కూడిన వ్యవహారం. చిన్నా చితకా సర్జరీల్లా నిమిషాల్లో ముగిసిపోదు. గంటలపాటు నిర్విరామంగా పని చేయాలి. బ్రెయిన్ డెత్ కేసులు అర్ధరాత్రే ఎక్కువగా వస్తుంటాయి. ఆ సమయంలో ఉన్నచోటి నుంచే పని నడిపించాలి. అవయవదాన ప్రతిజ్ఞ చేసిన వాళ్లు బ్రెయిన్ డెత్ వల్ల చనిపోతే.. వారి అవయవాలను అవసరమైన వారికి మార్చడం మాత్రమే అవయవదానమని చాలామంది అనుకుంటారు. ఇది నిజమే. కాకపోతే, ఇందులో ఎంతోమంది భాగస్వామ్యం ఉంటుంది. పోలీసు కేసులు, ఫోరెన్సిక్ వ్యవహారాలు పర్యవేక్షించడం, బంధువులకు కౌన్సెలింగ్ ఇవ్వడం, అవయవాలు అవసరమైన రోగులను గుర్తించడం, వాళ్లను రప్పించడం, ఎవరికి సరిపోతుందో నిర్ధారించడం.. అన్నీ కొద్ది గంటల్లోనే జరిగిపోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇది యుద్ధం లాంటిదే. అందుకేనేమో, మిలటరీ క్రమశిక్షణ మధ్య పెరిగిన నాకు బాధ్యతలు అప్పగించారు.

**ప్రతిక్షణం అమూల్యమే**



అవయవదానం కోసం హాస్పిటల్స్‌ను ఒప్పించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఏదైనా దవాఖానలో బ్రెయిన్‌డెత్ జరిగినప్పుడు ఆ సమాచారం మాకు అందిస్తే.. వెంటనే డాక్టర్లు, హాస్పిటల్ నిర్వాహకులు, పోలీసులు, ఫోరెన్సిక్ అధికారులు, పేషెంట్ బంధువులతో సంప్రదింపులు మొదలుపెడతాం. అవయవదానం కోసం పేర్లు నమోదు చేసుకున్న వాళ్లలో వెయిటింగ్ లిస్ట్ ఆధారంగా పేషెంట్లకు సమాచారం పంపిస్తాం. బ్రెయిన్ డెత్‌ను నిపుణులు మాత్రమే నిర్ధారించాలి. ఈ పనులన్నీ మేం స్వయంగా పర్యవేక్షిస్తాం. కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తాం. అవగాహనారాహిత్యం, అపోహలు.. కారణం ఏమైనా కావచ్చు. చాలామంది ఓ పట్టాన ఆమోదించరు. మేం ఓపిగ్గా ఒప్పిస్తాం. ఆ నిర్ణయం వల్ల ఎంత ఉపకారం జరుగుతుందో వివరిస్తాం. కుటుంబ సభ్యుల ఆమోదంతో సగం పని పూర్తయినట్టే. ఇప్పుడు, కీలక భాగాలను అవయవ మార్పిడి చేసే దవాఖానకు తరలించాల్సి ఉంటుంది. గంటల వ్యవధిలో ఆపరేషన్ పూర్తిచేయాలి. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసుకుని.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రించి సకాలంలో, సజావుగా అవయవాలను తరలిస్తాం. అదే సమయంలో పేషెంట్లను సిద్ధం చేస్తాం. ఎవరికీ అన్యాయం జరగకుండా.. వెయిటింగ్ లిస్టులో ఉన్న మొదటి ముగ్గురినీ పిలిపిస్తాం. ఆ అవయవం ఎవరికి సరిపోతుందన్నది డాక్టర్లు నిర్ధారిస్తారు. చనిపోయిన వ్యక్తి రక్తం, అవయవ స్వీకర్త రక్తం కలుస్తాయోలేదో పరీక్షిస్తారు. ఇద్దరి వయసులూ కొంత దగ్గరగా ఉంటే మరీ మంచిది. అవయవాల పరిమాణం కూడా సమంగానే ఉండాలి. అన్నీ తనిఖీ చేసుకున్న తర్వాత, ఆరు గంటల్లో ఆపరేషన్ పూర్తి చేయాలి. అందుకే నేను దీన్ని ఉద్యోగమని అనుకోను. ఉద్యమంలా భావిస్తాను.

**తెలంగాణ బెస్ట్**

అవయవదాన ఉద్యమంలో తెలంగాణ మొదటి నుంచీ రోల్ మోడల్‌గా నిలుస్తున్నది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఓ పోర్టల్ నిర్వహిస్తున్నాం. పక్షపాతం లేకుండాసేవలు అందించేందుకు తెలంగాణ వైద్య-ఆరోగ్యశాఖ ఓ సాఫ్ట్‌వేర్ రూపొందించింది. ఈ సాంకేతికత బ్లడ్ గ్రూప్, అవయవ పరిమాణం, వయసు.. మొదలైనవి లెక్కగట్టి స్వీకర్తను ఎంపిక చేస్తుంది.

అంతర్జాతీయంగా చూస్తే.. అవయవ దానంలో అమెరికా, యూరప్ ఆదర్శంగా నిలుస్తున్నాయి. అమెరికా చట్టాల ప్రకారం.. జీవన్మృతదేహంపై ప్రభుత్వానికే అధికారం ఉంటుంది. అవయవదానానికి ప్రత్యేక అనుమతి అవసరం లేదు. యూరప్ దేశాల్లో కూడా ఇదే విధానం ఉంది. కాకపోతే, ఆ వ్యక్తి బతికున్నప్పుడు 'నా అవయవాలు ఎవరికీ ఇవ్వవద్దు' అని ప్రమాణపత్రం సమర్పించి ఉంటే మాత్రం మినహాయింపు ఇస్తారు. మన దేశంలో దీనికి విరుద్ధంగా.. బతికి ఉన్నపుడు అవయవదానం చేస్తామని ప్రమాణ పత్రం ఇచ్చిన వాళ్ల అవయవాలను మాత్రమే స్వీకరించాలి. అది కూడా కుటుంబం ఒప్పుకొంటేనే. ఇన్ని అడ్డంకులు దాటడం కత్తి మీద సామే. మన దగ్గర రెండు లక్షల మంది అవయవదాన ప్రమాణ పత్రాలు ఇచ్చారు. అవయవాల కోసం దరఖాస్తు చేసుకున్న రోగులు మూడువేల మంది వరకూ ఉన్నారు. అవయవ మార్పిడిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉండటం గర్వకారణం.